ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

గుంటూరు


శనివారం 12 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★

ఆంధ్రజ్యోతి 2 గుంటూరు



శుభకార్యాలకో, ఇతర పనుల నిమిత్తమో కుటుంబం సహా ఊళ్లకు వెళ్లేవారు ఇక దొంగల భయాన్ని మర్చిపోవచ్చు. అపరిచితుల రాకను పసిగట్టి ఇంటి యజమానితో పాటు పోలీసులనూ అప్రమత్తం చేసే యాప్ ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను అర్బన్, రూరల్ ఎస్పీలు ఆవిష్కరించారు. ప్రజలు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పోలీసుల వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఊరు వెళ్లేముందు సమాచారాన్ని పోలీసులకు అందిస్తే వారు. ఆ ఇంటి దగ్గర కెమెరాను అమర్చుతారు. అపరిచితులు ఆ ఇంటి పరిసరాల్లోకి వస్తే ఇంటి యజమానితో పాటు పోలీసులకు వెంటనే సమాచారం వెళ్తుంది.

చోరీలకు చెక్



కెమెరా, వైఫైను చూపుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు

- కొత్త యాప్ ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను ఆవిష్కరించిన ఎస్పీలు
- తాళం వేసి ఉన్న ఇళ్లపై మూడో కన్ను
- అపరిచితులు వస్తే పోలీసులు, యజమానికి సమాచారం
- కంట్రోల్ రూమ్ నుంచి పోలీసుల వీక్షణ
- అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

3 లో..



రైతులకు విల్లా ప్లాట్ల కేటాయింపు

- 818 మంది రైతులకు 969 విల్లా ప్లాట్లు
- రాజధానిలో తొలిసారిగా..

8

రైతు సేవలో.. రెవెన్యూ



- భూ వివాదాలు పరిష్కరించే దిశగా ప్రణాళికలు
- పదిహేను రోజుల పాటు గ్రామసభల నిర్వహణ
- నిత్యం ఏదో ఒక గ్రామంలో సభకు కలెక్టర్, జేసీ హాజరు

19



అపురూపం నాటికలోని సన్నివేశం

సహకరిస్తే కళలు సజీవం

- ఏఎన్‌యూ వైస్‌చాన్సలర్ రాజేంద్రప్రసాద్

11

జిల్లాలో ముగ్గురు అదనపు ఎస్పీలు బదిలీ

6

త్వరలో ఏఎన్‌యూలో ఫిల్మ్, టెలివిజన్ కోర్సులు

8



జగము లేలే అమ్మకు అర్చనలు

- గుంటూరు సంపత్‌నగర్ శారదా పీఠంలో ప్రత్యేకాలంకారంలో అమ్మవారు, పూజలు నిర్వహిస్తున్న సువాసినులు

ఇసుక ధరలు..

ఇలా

- ఖరారు చేస్తూ ప్రభుత్వ నిర్ణయం
- లోడింగ్, రవాణా చార్జీలు మాత్రమే చెల్లిస్తే సరి

20


నిత్య హారతి

- సంగమంలో నవహారతులకు ఒక వసంతం
- రేపు ప్రథమ వార్షికోత్సవం

10

- కొత్త యాప్ ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను ఆవిష్కరించిన ఎస్పీలు
- తాళం వేసి ఉన్న ఇళ్లపై మూడో కన్ను
- అపరిచితులు వస్తే పోలీసులు, యజమానికి సమాచారం
- కంట్రోల్ రూమ్ నుంచి పోలీసుల వీక్షణ
- అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

చోరీలకు చెక్




గూగుల్ ప్లే స్టోర్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్. యాప్ అవగాహనపై గోడప్రతులు విడుదల చేస్తున్న అర్బన్ ఎస్పీ, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు

గుంటూరు: చోరీలను అరికట్టేందుకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా తాళం వేసి ఉన్న ఇళ్లల్లో పెద్ద ఎత్తున దొంగతనాలు జరుగుతున్న విషయం విదితమే. దొంగలు ఎప్పటికప్పుడు నూతన పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పోలీసులకు దొరకకుండా తెలివిగా తప్పించుకుంటున్నారు. చోరీ జరిగాక దొంగలను పట్టుకునేందుకు నానా తంటాలు పడే కంటే దొంగతనాలే జరుగకుండా చూడాలని ఉన్నతాధికారులు భావించారు. అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టి సారించారు. అనంతపురం ఎస్పీ ఆలోచనలకు అనుగుణంగా రూపొందించిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను డీజీపీ నండూరి సాంబశివరావు రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెచ్చారు. దీనిలో భాగంగా శుక్రవారం ఈ యాప్‌ను అర్బన్, రూరల్ ఎస్పీలు సిహెచ్ విజయరావు, సిహెచ్ వెంకట అప్పలనాయుడు ఆవిష్కరించారు. అర్బన్ పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ నూతన యాప్ పనితీరు, వినియోగించుకోవాల్సిన విధానాన్ని అర్బన్ ఎస్పీ విజయరావు వెల్లడించారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఆధ్వర్యంలో వినుకొండ, తెనాలిలలో స్థానిక డీఎస్పీలు ఈ యాప్‌ను ఆవిష్కరించారు.

ఈ విధానం అమల్లోకి వస్తే దొంగలకు చెక్ పెట్టినట్లే... తాళం వేసిన ఇళ్ళపై మూడో కన్ను ఉంటుంది. కుటుంబంతో ఊరు వెళ్ళిన వారు ఇక నుంచి నిశ్చింతగా ఉండవచ్చు. గతంలో తాళం వేసి ఊరు వెళ్ళిన వారు తిరిగి వచ్చే వరకు ఆందోళన చెందేవారు. తాళం వేసిన ఉన్న ఇళ్లల్లో పెద్ద ఎత్తున దొంగతనాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా గుంటూరు నగరంలో ఈ తరహా చోరీలు అత్యధికంగా జరిగాయి. ఈ నేపథ్యంలో తాజాగా పోలీసులు అమల్లోకి తెచ్చిన తాళం వేసి ఉన్న ఇళ్ల పర్యవేక్షణ (ఎల్‌హెచ్‌ఎంఎస్) విధానంతో చోరీలకు చెక్ పడనుంది. దీంతో దొంగలు రాష్ట్రం వదిలి వెళ్ళక తప్పదని పోలీసు అధికారులు అంటున్నారు. ఈ యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, అది ఏ విధంగా పని చేస్తుందో అర్బన్ ఎస్పీ విజయరావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

డౌన్‌లోడ్ చేసుకోవాలి

గూగుల్ ప్లే స్టోర్‌లో ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ అనే యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్‌లో డౌన్‌లోడ్ (ఇన్‌స్టాల్) చేసుకోవాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ఓపెన్ చేసి యజమాని పేరు, ఫోన్ నెంబర్, జిల్లా, ఇంటి నెంబరు, అడ్రస్ తదితర వివరాలు నమోదు చేయాలి. దీంతో రిజిస్ట్రేషన్‌ను కన్ఫార్మ్ చేసుకునేందుకు ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) మెసేజ్ వస్తుంది. మెసేజ్‌లోని ఓటీపీని ఎంటర్ చేస్తే యూజర్ ఐడీ వస్తుంది. దీనిని మర్చిపోకుండా ఎప్పటికీ గుర్తుండేలా భద్రపర్చుకోవాలి.

ఊరువెళ్తుంటే ఇలా సమాచారం ఇవ్వాలి

ఎవరైనా ఊరు వెళ్తుంటే యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న వారు స్థానిక పోలీసులకు ఫోన్ ద్వారా గానీ లేదంటే యాప్ ద్వారా కానీ సమాచారం పంపవచ్చు. మొబైల్ యాప్ నుంచి రిక్వెస్ట్ పోలీస్ వాచ్ ద్వారా యూజర్ ఐడీని ఎంటర్ చేసి అందులో స్టార్ట్ డేట్ అండ్ టైమ్, ఎండ్ డేట్ అండ్ టైమ్‌ను నమోదు చేసుకుని పోలీసు సహాయం కోరవచ్చు. దీంతో పోలీసులు వారింటికి వచ్చి అత్యాధునిక పరిజ్ఞానం కలిగిన కెమెరాను ఓ రహస్య ప్రాంతంలో అమరుస్తారు. ఈ కెమెరా రాత్రి సమయంలోనూ దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరిస్తుంది. నిరంతరాయంగా మూడు రోజుల పాటు రికార్డింగ్ స్టోరేజీ ఉంటుంది.

అపరిచిత వ్యక్తి ప్రవేశిస్తే పోలీసులు, యజమానికి సమాచారం

తాళం వేసి ఉన్న ఇంటికి పోలీసులు ఎల్‌హెచ్‌ఎంఎస్ విధానం ద్వారా నిఘా కెమెరా అమర్చిన తరువాత ఎవరైనా దొంగలు కానీ అపరిచిత వ్యక్తులు కానీ లోనికి ప్రవేశిస్తే వెంటనే ఇంటి యజమాని సెల్‌ఫోన్‌కు సమాచారం వెళ్తుంది. అదే సమయంలో పోలీసు కంట్రోల్ రూమ్‌కి కూడా సమాచారం వస్తుంది. ఫలానా ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించినట్లు అలారం మోగుతుంది. వెంటనే కంట్రోల్ రూమ్ సిబ్బంది రక్షక్ లేదా స్థానిక పోలీసులను, బీటు సిబ్బందిని అప్రమత్తం చేస్తారు. క్షణాల్లో వారతా ఆ ఇంటిని చేరుకుంటారు. మరో వైపు ఇంటి యజమాని కూడా అప్రమత్తమై పక్కింటి వారికి లేదా బంధువులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేసుకునే అవకాశం ఉంటుంది. మరో వైపు కంట్రోల్ రూమ్ నుంచే సిబ్బంది ఆ ఇంట్లోకి ఎవరు ప్రవేశించారు, అక్కడ పరిస్థితి ఏమిటనేది తమ వద్ద ఉన్న ఎల్‌ఈడీ టీవీల్లో పరిశీలిస్తూ ఉంటారు.

ఒక్కో జిల్లాకు 50 కెమెరాలు

తొలి విడతగా ఒక్కో జిల్లాకు 50 కెమెరాలను, సంబంధిత పరికరాలను కేటాయించారు. అర్బన్ పరిధిలో 50 కెమెరాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. ఈ క్షణం నుంచే ప్రజలు యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని అర్బన్ ఎస్పీ విజయరావు సూచించారు. ప్రస్తుతం 50 కెమెరాలు ఉన్నందున ముందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ముందుగా సదుపాయం కల్పిస్తామన్నారు. అవసరాన్ని బట్టి మరి కొన్ని కెమెరాలను కూడా తెప్పిస్తామన్నారు.

తొలి విడత ప్రయోగాత్మకంగా వినుకొండ, తెనాలిలో: రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

రూరల్ జిల్లా పరిధిలో ప్రజలు ముందుగా యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు కోరారు. ప్రయోగాత్మకంగా ఈ యాప్‌ను ముందుగా తెనాలి, వినుకొండల్లో అమల్లోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అక్కడ ఈ యాప్ పని తీరు ఆధారంగా మిగతా చోట్ల ప్రవేశపెడతామన్నారు. ఆ రెండు ప్రాంతాల్లో వారం రోజుల్లో ఈ విధానం అమల్లోకి వస్తుందన్నారు. అయితే రూరల్ పరిధిలో ఏ పోలీస్‌స్టేషన్‌కు ఆ పోలీస్‌స్టేషన్‌లోనే కంట్రోల్ రూమ్ ఉంటుందని, అక్కడ నుంచే సిబ్బంది దీనిని పర్యవేక్షిస్తుంటారన్నారు.

అర్బన్‌లో సంప్రదించాల్సిన నంబర్లు

రూరల్ జిల్లా పరిధిలో యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత యాప్ ద్వారా కానీ లేదంటే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు కానీ తెలియజేసి పోలీసుల సహాయం కోరవచ్చు.

అర్బన్‌లో అయితే యాప్‌తో పాటు సీసీఎస్ అదనపు ఎస్పీని 9491067828, సీసీఎస్1 డీఎస్పీని 9491067806, సీసీఎస్ 2 డీఎస్పీని 9491067827, ఈస్ట్ డీఎస్పీని 9491067804, వెస్ట్ డీఎస్పీని 9440796204, నార్త్ డీఎస్పీని 9440796205, సౌత్ డీఎస్పీని 9491067805 నంబర్లలో సంప్రదించవచ్చు. లేదంటే ఏ స్టేషన్ పరిధిలోని వారు ఆ స్టేషన్‌లో సంప్రదించవచ్చు. పాత గుంటూరు పరిధిలో వారు సీఐని 9440796211లో, లాలాపేట స్టేషన్ పరిధిలోని వారు 9491067811లో, కొత్తపేట స్టేషన్ పరిధిలోని వారు 9440796261లో సంప్రదించాలి. అలాగే అరండల్‌పేట స్టేషన్ పరిధిలోని వారు 9440796212లో, నగరంపాలెం స్టేషన్ పరిధిలోని వారు 9491067822లో, పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వారు 9491067812లో, పెదకాకాని పరిధిలో వారు 9440796265లో, మంగళగిరి టౌన్ పరిధిలో వారు 9491067814లో, మంగళగిరి రూరల్ పరిధిలోని వారు 9440796216లో, నల్లపాడు స్టేషన్ పరిధిలోని వారు 9440796215లో, మేడికొండూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని వారు 9491067815లో, చేబ్రోలు పరిధిలోని వారు 9491067816లో సంప్రదించాలని అర్బన్ ఎస్పీ విజయరావు సూచించారు. అర్బన్‌లో పోలీసు కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ యాప్‌పై అవగాహన కల్పించేందుకు రూపొందించిన గోడప్రతులను ఆయా అధికారులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ అదనపు ఎస్పీలు సుబ్బరాయుడు, సాయికృష్ణ, తిరుపాల్, డిఎస్పీలు సరిత, కండే శ్రీనివాసులు, శ్రీనివాస్, పాపారావు, కమలాకర్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళపై హత్యాయత్నం

కర్రలతో దాడి, తీవ్రగాయాలు ● పాత కక్షలే కారణం



దాడిలో గాయపడిన వెంకటేశ్వరమ్మ

పొన్నూరు: పాతకక్షల నేపథ్యంలో మహిళను హత్య చేసేందుకు పథకం వేసి కొందరు వ్యక్తులు కర్రలతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. అర్బన్ పోలీసుల కథనం ప్రకారం... స్థానిక 24 వార్డు శివ సాయినగర్‌కు చెందిన చొక్కవరపు వెంకటేశ్వరమ్మ ఇంటిలో ఉండగా కొందరు వ్యక్తులు బయటకు రమ్మని పిలిచారు. మండల పరిధిలోని కసుకర్రుకు చెందిన కూరపాటి వంశీ, జోసఫ్, పట్టణానికి చెందిన యామర్తి వీలేంద్ర విన్ని, వెంకట రెడ్డి తమ అనుచరులు కొంతమందితో కలసి వెంకటేశ్వరమ్మపై కర్రలతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. వీపు, తల, మోకాలిపై బలమైన గాయాలయ్యాయి. అంతటితో ఆగక చేతులతో కొట్టి ఆమె చనిపోయిందని భావించారు. ఆమెను ఈడ్చునికొని వెళ్లి పక్కనే ఉన్న సాయిబాబా గుడి వద్ద పడేసి వెళ్లిపోయారు. అపస్మారక స్థితిలో పడి మూలుగుతున్న వెంకటేశ్వరమ్మను కుటుంబసభ్యులు గుర్తించి 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు జనరల్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. అర్బన్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ వాకా భవానీప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్తను హతమార్చిన అల్లుడికి జీవిత ఖైదు

నరసరావుపేట లీగల్: భార్యను కాపురానికి పంపలేదనే కోపంతో అత్తను చంపినట్టు నేరం రుజువవ్వడంతో నిందితుడు ప్రకాశం జిల్లా దొనకొండకు చెందిన మున్షి అబ్దుల్ లతీఫ్ సేట్‌కు జీవిత ఖైదు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి: లతీఫ్‌కు గుంటూరు జిల్లా వినుకొండకు చెందిన పార్వతి అలియాస్ ఆయేషాతో వివాహమైంది. ఆమె పుట్టింటికి వచ్చి తన తల్లి జరుగుమల్లి ప్రకాశమ్మ వద్ద ఉంటోంది. భార్యను కాపురానికి పంపమని ప్రకాశమ్మను లతీఫ్ సేట్ అడిగాడు. దీనికి ఆమె నిరాకరించడంతో రోకలి బండతో ఆమెపై దాడి చేశాడు. తీవ్ర గాయాలపాలైన ఆమె మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువవ్వడంతో శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువడింది. ప్రాసిక్యూషన్‌ను ఏపీపీ పంగులూరి ఆంజనేయులు చౌదరి నిర్వహించారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

నరసరావుపేట లీగల్: భవన నిర్మాణ కార్మికుడు విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో చోటు చేసుకుంది. దేచవరానికి చెందిన జంగాల నాగరాజు(24) డ్రిల్లింగ్ మిషన్‌తో ప్రకాష్‌నగర్‌లో భవనాన్ని కూల్చి వేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై మృతిచెందాడు. అతడికి నాలుగు సంవత్సరాల క్రితం వివాహమైంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ఏడుకొండలు తెలిపారు.

సాంకేతిక లోపంతో నిలిచిన గూడ్సు రైలు

ఆగిన లోకమాన్య తిలక్, హౌరా సూపర్‌ఫాస్ట్ రైళ్లు

నడికూడి రైల్వే జంక్షన్ (దాచేపల్లి): నడికూడి రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న గూడ్సు రైలు శుక్రవారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో సాంకేతిక లోపంతో నడికూడి-పొందుగుల రైల్వే స్టేషన్ల నిలిచింది. విష్ణుపురం చేరుకున్న లోకమాన్య తిలక్ టెర్మినల్ రైలును గంటపాటు ఆపేశారు. హౌరా-సికింద్రాబాద్ మధ్య నడిచే హౌరా సూపర్‌ఫాస్టు రైలు నడికూడి రైల్వే జంక్షన్‌లో 20 నిమిషాల పాటు ఆగింది. దీంతో ప్రయాణికులు కాస్త అసౌకర్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న రైల్వే ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

బావిలోపడి వ్యక్తి మృతి

క్రోసూరు: ప్రమాదవశాత్తు నేల బావిలోపడి నీరుకొండ ఏసయ్య (50) అనే వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని యర్రబాలెంలో జరిగింది. ఏసయ్య శుక్రవారం ఉదయం పొలానికి వెళ్ళాడని, మధ్యాహ్నం 88 తాళ్ళూరులోని పొలాల్లో నేలబావిలో మృతదేహాన్ని కనుగొన్నామని గ్రామస్థులు చెప్పారు. సంఘటనా స్థలాన్ని క్రోసూరు పోలీసులు సందర్శించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాచర్లటౌన్, వెల్దుర్తి: మండలంలోని జమ్మలమడక విద్యుత్ సబ్ స్టేషన్‌కు మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 నుంచి 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ రామ్‌జీనాయక్ తెలిపారు. అలాగే వెల్దుర్తి మండల పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందన్నారు. విద్యుత్ లైన్లలో మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా కోత విధిస్తున్నామని వెల్దుర్తి ఏఈ ఆంజనేయులు తెలిపారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.



తహసీల్దారు కార్యాలయంలో అపరిశుభ్రంగా ఉన్నా చెట్ల నీడన కూర్చున్న ప్రజలు

తాగునీటి సౌకర్యం అంతంతమాత్రమే
అపరిశుభ్రంగా పరిసరాలు
లోపించిన స్వచ్ఛత
వర్షం వస్తే కారుతున్న కార్యాలయాలు

కూర్చునేందుకు బెంచీలూ లేవు!!




బెంచీలు లేక ఇలా..

(మాచర్ల రూరల్)

ప్రభుత్వ కార్యాలయాల్లో సౌకర్యాల కల్పన, స్వచ్ఛత కరువైంది. కనీసం తాగునీటి వసతి కూడా ఉండదు. అధికారుల కోసం ఎదురుచూద్దామంటే కూర్చునేందుకు బెంచీలు కానరావు. ఆవరణలు కూడా ఎండిపోయిన ఆకులు, పిచ్చి కాగితాలతో దర్శనమిస్తున్నాయి. ఆదర్శంగా నిలవాల్సిన కార్యాలయాలు దయనీయ స్థితికి చేరుకోవడం శోచనీయం.

మండల రెవెన్యూ, మండల పరిషత్, సబ్ రిజిస్ట్రార్, విద్యుత్ శాఖ తదితర కార్యాలయాలకు సమస్యల పరిష్కారానికి చేరుకునే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దాహమేస్తే గుక్కెడు నీరు కూడా దొరకడం లేదు. వృద్ధులు, వికలాంగులు అతికష్టమ్మీద కార్యాలయం చేరుకున్నా, తాగునీటి కోసం అల్లాడిపోతున్నారు. అధికారులు కూడా కార్యాలయానికి వచ్చేటప్పుడు బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. వేచిచూసేందుకు కార్యాలయాల్లో సరిపడా బెంచీల ఏర్పాటు లేకపోవడంతో ఆవరణల్లో, ఓ చెట్టు కిందో కూర్చోవాల్సిన దుస్థితి నెలకొని ఉంటుంది. పరిసరాలన్నా బాగున్నాయా అంటే అదీ లేదు. ఎండిపోయిన ఆకులతో, అక్కడక్కడ బురదమయంగా అపరిశుభ్రంగా ఉంటుంది. భవనాల పరిస్థితికి వస్తే బ్రిటీష్ కాలంలో ఏర్పాటు చేసినవే అధికంగా ఉన్నాయి. పైకప్పు ఊడిపోయి, పెంకులు పగిలిపోయి దర్శనమిస్తున్నాయి. వర్షం పడినప్పుడు పైకప్పు నుంచి కారుతున్న వర్షపు నీటి నుంచి ఫైళ్లను కాపాడుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుంది.



బెంచీలు లేవు

ప్రభుత్వ కార్యాలయాల్లో కనీసంగా కూర్చునేందుకు బెంచీలు కూడా కానరావడం లేదు. ఆవరణ కూడా అపరిశుభ్రంగా ఉంది. వయసు మీదపడ్డాక ఎక్కువసేపు నిలబడాలంటే కష్టంగా ఉంటుంది.

\- క్రోసూరు సుబ్రహ్మణ్యాచారి, మాచర్లటౌన్

ప్రతి చిన్నారి వ్యాక్సిన్ వేయించుకోవాలి

విజయపురిసౌత్: ప్రతి చిన్నారి తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని కొప్పునూరు పీహెచ్‌సీ డాక్టర్ వెంకయ్య అన్నారు. స్థానిక క్యాంపు-1 పాఠశాలలో చిన్నారులకు శుక్రవారం వ్యాక్సిన్ అందించారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కుమారి, హెల్త్ అసిస్టెంట్ కిషోర్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాచర్ల: చిన్నారులకు అందిస్తున్న వ్యాక్సిన్

1230 మందికి..

మాచర్ల రూరల్: పట్టణంలోని కిడ్స్ పాఠశాలలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందజేశారు. వైద్యాధికారిణి రాజ్యలక్ష్మి నేతృత్వంలో 1230 మంది చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుబ్బాచారి, రవికుమార్, సిబ్బంది హేమలత, సుజాత, జ్యోతి, లిల్లీపుష్ప, విజయ, సౌభాగ్యం, కృష్ణకుమారి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

345 మందికి...

రెంటచింతల: ఒక వ్యాక్సిన్‌తో రెండు వ్యాధులను దూరం చేయవచ్చని పీహెచ్‌సీ ఇన్‌చార్జి డాక్టర్ సతీష్ అన్నారు. శుక్రవారం రెంటచింతల, రెంటాల గ్రామాల్లో బడి బయట పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు పేర్కొన్నారు. వ్యాక్సిన్ వేయించుకునే ముందు అల్పాహారం తీసుకుని రావాలని సూచించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



బదిలీ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న సన్మానం

తాళ్లపల్లి (విజయపురిసౌత్): మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను మాచర్ల జడ్పీటీసీ శేర్రెడ్డి గోపిరెడ్డి ఘనంగా సన్మానించారు. శుక్రవారం పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత ఎనిమిదేళ్లుగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించిన పాఠశాల హెచ్ఎం ఈశ్వరయ్యతోపాటు మరో ఏడుగురు ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వేముల నాగయ్య, సర్పంచ్ మహంకాళి శ్రీదేవి, ఎంపీటీసీ పార్వతి దత్తు, మాజీ సర్పంచ్‌లు జూకూరి వెంకట్రామయ్య, పేర్ల అంకయ్య, పూర్వవిద్యార్థుల సంఘం కన్వీనర్ జక్కుల ఈశ్వరరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ పాపయ్య, నేనావత్ శ్రీనునాయక్, గురవయ్య, మోహన్‌రావు, ఇన్‌చార్జి హెచ్ఎం కృష్ణారెడ్డి, ఎంపీపీ పాఠశాల హెచ్ఎం భాస్కరబాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం



ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరీ అమ్మవారు

రెంటచింతల: శుభాలనొసంగే శ్రావణ శుక్రవారం భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. రెంటచింతలలోని బాలవికాస్ స్కూల్ సమీపంలోని చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో అర్చకుడు అనిల్ శర్మ నేతృత్వంలో వివిధ రకాల పూజలు చేశారు. విశేష అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకుని సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, సహస్రకుంకుమార్చన చేశారు. మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

పంచాయతీ కార్యాలయం గ్రామస్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది: ఎంపీపీ పార్వతమ్మ

కొత్తపల్లి (విజయపురిసౌత్): కొత్తపల్లి గ్రామానికి పంచాయతీ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ ఓరుగంటి పార్వతమ్మ జయపాల్‌రెడ్డి అన్నారు. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యాలయాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పార్వతమ్మ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి ఎల్లవేళలా గ్రామస్థులకు అందుబాటులో ఉండేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. మాచర్ల కార్యాలయానికి వెళ్లకుండా రైతులకు ఎంతో విలువైన సమయం ఆదా అవుతుందన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయ స్థల దాత మాజీ సర్పంచ్ పోతిరెడ్డి లక్ష్మమ్మ, మస్తాన్‌రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్రగిరి నాగేశ్వరరావు, ఎంపీడీవో సురేష్ విజయ్, ఎంపీటీసీ కేతావత్ మల్లీశ్వరి శ్రీనునాయక్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఓరుగంటి చిన్నా, పీకేరెడ్డి, లచ్చయ్య, సుక్యానాయక్, పాశం బుజ్జి, శ్రీనివాసరెడ్డి, వైనాగిరెడ్డి, గోవిందనాయక్, వార్డు సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎంపీపీ పార్వతమ్మ జయపాల్‌రెడ్డి

ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలి

ఎంఈవో వేముల నాగయ్య

విజయపురిసౌత్: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరుతెచ్చుకోవాలని ఎంఈవో వేముల నాగయ్య సూచించారు. శుక్రవారం స్థానిక క్యాంపు-2 పాఠశాలలో రేషనైలేజేషన్‌లో భాగంగా బదిలీపై వచ్చి విధుల్లో చేరిన ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. కష్టపడి పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 410కి పెరగడంతో అదనంగా ఏడుగురు ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. మండలంలోని చింతలతండా, హస్నాబాద్‌తండాలలోని పాఠశాలలను పరిశీలించారు. ఈ సమావేశంలో హెచ్ఎం వైవిఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సూచనలు అందిస్తున్న ఎంఈవో నాగయ్య

ఆఫీసర్స్ వాయిస్

పేపరు, ప్లాస్టిక్ పతాకాలు వాడొద్దు

తహసీల్దారు గర్నేపూడి లెవి



రెంటచింతల: మండల గ్రామాల్లో 70వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని పేపరు, ప్లాస్టిక్ పదార్థాలతో తయారు చేసిన జాతీయ పతాకాలను ఉపయోగింకూడదు. వాటిని విక్రయించడం చట్ట విరుద్ధం. పాఠశాలలు, కళాశాలలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థల ప్రతినిధులు సహకరించాలి. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే నేషనల్ హానర్ యాక్టు 1971కు సంబంధించి సెక్షన్ 2, భారత జాతీయ పతాక కోడ్ 2002 ప్రకారం చర్యలు తీసుకుంటాం.

వెల్దుర్తి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	: 7032929348
ఇన్‌చార్జి ఎంపీడీవో	: 9849903353
ఎస్‌ఐ	: 9440796296
డిప్యూటి తహసీల్దారు	: 9866802068
ఎంఈవో	: 9885496522
ఏవో	: 8886614202
పీఆర్ఏఈ	: 9440885894
ఇన్‌చార్జి హౌసింగ్ ఏఈ	: 7093930836
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	: 9160060638
ఆర్‌ఐ	: 8985320596
విద్యుత్ ఏఈ	: 9550817532
ఏపీఎం	: 9676602888
ఏపీవో	: 7997718544
పీహెచ్‌సీ వైద్యాధికారి	: 9603454040

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	ఫిదా

మాచర్ల
కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళ దుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్ రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

ప్రజలకు పోలీసులున్నారనే భరోసా కల్పించాలి

రూరల్ ఎస్పీ అప్పలనాయుడు


రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

వెల్దుర్తి: ప్రజలకు ఏ ఆపద వచ్చినా పోలీసులున్నారనే భరోసా కల్పించాలని రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎస్ఐ రవికృష్ణకు సూచనలందించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. గ్రామాల్లో మైత్రి సంఘాలు ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించడం మంచి పరిణామమన్నారు. గ్రామాలను దత్తత తీసుకున్న సిబ్బందిని ఆయా గ్రామాల్లో శాంతి భద్రతలపై ఆరా తీశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలతోపాటు క్వార్టర్లను పరిశీలించారు.

స్థలమిస్తే మరుగుదొడ్లు నిర్మిస్తాం

సత్రశాల ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ కట్టమూరి

రెంటచింతల: విద్యా వ్యాపార వాణిజ్య కేంద్రమైన రెంటచింతలలో పంచాయతీ అధికారులు స్థలమిస్తే బస్టాప్ సెంటర్‌లో ఉచితంగా మరుగుదొడ్లు నిర్మిస్తామని సత్రశాల ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ కట్టమూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బస్టాప్‌లో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ప్రయాణీకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. రూ.1 లక్ష వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. పంచాయతీ అధికారులు స్పందిస్తే ఎప్పటి నుంచో ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.

14న ముక్కంటేశ్వరస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి

గురజాల: పట్టణంలోని ముక్కంటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఈ నెల 14న శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు అఖిల భారతీయ యాదవ మహాసభ డివిజన్ అధ్యక్షుడు జేపీ యాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుని విగ్రహానికి అభిషేకాలు, పూజలు జరుగుతాయని సోమా వెంకట్రావు యాదవ్, మంచి కాటమరాజు యాదవ్, నల్లగొర్ల వెంకటేశ్వర్లు, కుర్రి వెం కటేశ్వర్లు యాదవ్, మువ్వా నాగరాజు తదితరులు ఉన్నారు.

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

మాచర్ల రూరల్: రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఎస్‌కేబీఆర్ కళాశాల క్రీడా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు ఎంతో దోహదపడతాయని సేవా సమితి మధ్యాంధ్రప్రదేశ్ కన్వీనర్ మెట్టు గోవింద రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు చెంచిరెడ్డి, గోపవరపు నాగేశ్వరరావు, పేరం శివారెడ్డి, హుస్సేన్‌బాయి తదితరులున్నారు.

చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు

గురజాల: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత వైసీపీ అధినేత జగన్‌కు లేదని టీడీపీ నేతలు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపండి.. ఉరితీయడం వంటి పదజాలం వాడటం సరైంది కాదన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరైన చంద్రబాబును ఉరితీస్తే తండ్రి పదవిని అడ్డం పెట్టుకొని లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన జగన్‌ను ఏం చేయాలంటూ ప్రశ్నించారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు పోటు నాగేశ్వరరావు, జాస్తి ప్రకాష్, సుందర రామయ్య, శరమాల హనుమంతురావు, రమణ, ధూళిపాళ్ల వెంకటరామయ్య, కాపర్తి సైదులు, కె నాగేశ్వరరావు, ఐనాల నాగయ్య, శివన్నారాయణ, మక్కెన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రేపు నియోజకవర్గస్థాయి చెస్ పోటీలు

మాచర్ల రూరల్: మానవ సేవా సమితి నాగార్జున సాగర్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆర్‌సీఎం ఎలిమెంటరి పాఠశాలలో నియోజకవర్గస్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శివకృష్ణ, శ్రీకాంత్‌యాదవ్ తెలిపారు. విజేతలకు మొత్తం 10 బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు 9490230170, 9390059759ను సంప్రదించాలన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు: ఎంఈవో

రెంటచింతల: సెలవుల్లో వివిధ ప్రైవేట్ పాఠశాలలు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి గంధ్రకోట వెంకటేశ్వరరావు హెచ్చరించారు. తరగతులు నిర్వహించినట్లు తమ దృష్టికి వస్తే గుర్తింపు రద్దు చేయమని డీఈవోకు నివేదిక పంపుతామని పేర్కొన్నారు.

నేడు టీడీపీ పట్టణ స్థాయి సమావేశం

పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం పట్టణస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు వేముల దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కంభంపాటి అనిల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

ఎక్స్‌కవేటర్ స్వాధీనం

ప్రభుత్వ భూమి ఆక్రమణకు వినియోగిస్తున్న ఎక్స్‌కవేటర్‌ను శుక్రవారం తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి స్వాధీన పరుచుకున్నారు. బుగ్గవాగు రిజర్వాయర్ ఒడ్డున రెవెన్యూ పోరంబోకును ఆక్రమించి చదును చేస్తున్నారని సమాచారం అందుకున్న తహసీల్దారు అక్కడకు చేరుకుని పరిశీలించారు. మాచర్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఆక్రమణకు పాల్పడుతున్నట్టు గుర్తించారు.ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనపరుచుకున్నారు. దీనిపై విచారణ నిర్వహిస్తామని తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి తెలిపారు.

16 నుంచి రైతు సేవ గ్రామసభలు

దుర్గి: మండలంలో ఈ నెల 16 నుంచి రైతు సేవ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి తెలిపారు. 16న అడిగొప్పల, 17న ధర్మవరం, 18న దారివేముల, శ్యామరాజపురం, 19న దుర్గి, జంగమహేశ్వరపాడు, 22న ఓబులేశునిపల్లె, గజాపురం, 23న కంచరగుంట, మంగాపురంతండా, 24న ముటుకూరు, నెహ్రూనగర్‌తండా, 26న కోలగుట్ల, లక్ష్మిపురంతండా, 29న పోలేపల్లి, తేరాల, 30న ఆత్మకూరు, మహబూబ్‌నగర్ కాలనీ, 31న నిదానంపాడు, రాజానగర్‌లలో గ్రామసభలు జరుగుతాయని తహసీల్దారు పేర్కొన్నారు.

పీహెచ్‌సీ డాక్టర్‌గా విజయలక్ష్మి

రెంటచింతల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌గా పీ విజయలక్ష్మిని నియమిస్తూ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్యామల ఉత్తర్వులను జారీ చేసినట్లు ఇన్‌చార్జి డాక్టర్ సతీష్ తెలిపారు. ఆమెను కాంట్రాక్టు పద్ధతిపై నియమించారన్నారు. ఇప్పటి దాకా ఇక్కడ పనిచేసిన డాక్టర్ కేపీ చారి పీజీ వైద్య విద్యనభ్యసించేందుకు వెళ్లినట్లు పేర్కొన్నారు.


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు

చైనా వస్తువులను బహిష్కరించాలి

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ర్యాలీ

మాచర్ల: చైనా వస్తువులను బహిష్కరించాలని శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ నుంచి రింగురోడ్డు సెంటర్ వరకుబీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చైనా వస్తువులను బహిష్కరించి ఆర్థికంగా దెబ్బతీయాలన్నారు. ఈ ర్యాలీలో బాలగురవయ్య, గుమ్మడి కోటేశ్వరరావు, దొడ్డా శ్రీనివాసరావు, కనగంటి కోటేశ్వరరావు, కొప్పరావూరి గురవయ్య, రమేష్, ఎండీ శ్రీనివాసరావు, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, కండె పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి అందజేత


అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేస్తున్న సామగ్రి

గురజాల: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు దాతల నుంచి సేకరించిన రూ. 75 వేలతో సామగ్రిని శుక్రవారం అందజేశారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మహంకాళి సీతమ్మ, టీడీపీ నేత పులుకూరి కాంతారావు కేంద్రాల నిర్వాహకులకు వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉన్నం శంకరయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో కృష్ణాష్టమి వేడుకలు


కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

మాచర్ల: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ శ్రీకృష్ణుని జన్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీధర్, ఇన్‌చార్జి నాయక్, కిరణ్, కృష్ణకుమారి, గౌరి, కోటి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

బహ్మాకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్


రాఖీలు అందజేస్తున్న బ్రహ్మాకుమారీ

మాచర్లటౌన్: బ్రహ్మాకుమారీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని మం డల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. బ్రహ్మాకుమారీస్ సభ్యురాలు అర్చనబహెన్ కార్యాలయ అధికారులకు రాఖీలు కట్టి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగన్... ఓ మానసిక రోగి

నంద్యాల ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ముఖ్యమంత్రి కావాలన్న కోరిక నెరవేరదని తేలిపోవడంతో జగన్‌కు మానసిక రోగం ముదిరిందని పేర్కొన్నారు.

అక్కసుతోనే ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు



ఆంధ్రజ్యోతి, గుంటూరు: జగన్‌కు అరుదైన మానసిక రోగం ఉంది... దేవుడే సరైన మందు ఇస్తాడని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత కిరాతకులలో జగన్ ఒకరనీ, తనలాగే అందరు అరాచకాలు - అక్రమాలు చేస్తారనీ జగన్ భావిస్తున్నాడని ఆరోపించారు. అధికారం ఎప్పటికీ రాదని తేలడంతో మానసిక రోగం బాగా ముదిరిందని ధ్వజమెత్తారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి పై జగన్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు లాల్‌వజీర్, మాలకొండ శివ ప్రసాద్, ప్రచార కార్యదర్శి చిట్టాబత్తుని చిట్టిబాబులు పాల్గొన్నారు.

వైసీపీ గుర్తు గొడ్డలిగా మార్చాలి



కాల్చండి, చంపండి, ఉరి తీయండి అంటూ అర్ధరహిత వ్యాఖ్యలు చేస్తున్న వైసీపీ అధినేత తన పార్టీ గుర్తును గొడ్డలిగా మార్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్సీ రామకృష్ణ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పార్టీ గుర్తు ఫ్యాన్ తీసీ గొడ్డలిగా పెట్టుకుంటే బాగుంటుందన్నారు. తన తండ్రి వయసున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయటం శోచనీయమన్నారు.

జగన్ వ్యాఖ్యల వెనుక కుట్ర...



జగన్ వ్యాఖ్యల వెనుక దారుణమైన కుట్ర ఉందని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ జగన్ కావాలనే రెచ్చగొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాలలో ఓడిపోతామనే భయంతోనే ఉద్దేశ పూర్వకంగా గొడవలు సృష్టించి ఎన్నికలు ఆపడానికి కుట్ర పన్నుతున్నాడని అనుమానం వ్యక్తం చేశారు.

యూనిట్ ఇసుక రూ.400 కంటే ఎక్కువకు అమ్మితే

కఠిన చర్యలు

● మైనింగ్ ఏడీ శ్రీనివాసకుమార్ హెచ్చరిక



తనిఖీలు నిర్వహిస్తున్న మైనింగ్ ఏడీ శ్రీనివాసకుమార్, విజిలెన్స్ అధికారి పాపారావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఉచిత ఇసుక పథకానికి తూట్లు పొడిచే విధంగా ఇసుకను ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మైనింగ్ ఏడీ శ్రీనివాసకుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మైనింగ్ విజిలెన్స్ అధికారి పాపారావుతో కలిసి అమరావతి రోడ్డులో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం రవాణా ఖర్చులతో కలిపి యూనిట్ ఇసుక రూ.400గా నిర్ధారించిందని చెప్పారు. అంతకు మించిన ధరకు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని వ్యాపారులకు, లారీ యజమానులకు స్పష్టం చేశారు. పన్నెండు చక్రాల లారీల్లో ఇసుక రవాణాను త్వరలో నిషేధిస్తామన్నారు. ఇసుక రీచ్‌లలో ప్రభుత్వం నిర్ధారించిన ధరకంటే ఎక్కువ తీసుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని లారీ యజమానులకు తెలిపారు. ఇసుకపై ఎటువంటి ఫిర్యాదులున్నా టోల్ ఫ్రీ నెంబరు 1100 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ తనిఖీలలో మైనింగ్ ఆర్ఐ శివప్రసాద్, టీఏ రాజునాయుడు, విజిలెన్స్ అధికారులు నాగిని, ఆంజనేయులు పాల్గొన్నారు.

మచ్చుకాయలు తీస్తున్న 23 మందిపై ఫిర్యాదు

● ఒప్పందం ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేయాలి

● నల్లపాడు ఎస్‌హెచ్‌వోకు మిర్చి యార్డు చైర్మన్ లేఖ



ఆంధ్రజ్యోతి, గుంటూరు: మిర్చియార్డులో రైతులు తీసుకొచ్చిన మిర్చి టిక్కీల నుంచి మచ్చుకాయలు తీస్తున్న 23 మందిపై కేసు నమోదు చేసేందుకు పాలక వర్గం నిర్ణయించింది. శుక్రవారం ఉదయం యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు నల్లపాడు పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఈ మేరకు లేఖ రాశారు. తమ పరిశీలనలో గుర్తించిన వారి పేర్లను లేఖలో పొందుపరిచామనీ, గతంలో పాలకవర్గంతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు వారిపై కఠిన చర్యలు చేపట్టాలనీ కోరారు. దీనిపై కేసు నమోదు చేసేందుకు పోలీసు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ముఠా కార్మికులపై కేసు పెట్టారన్న సమాచారం యార్డులో కలకలం రేకెత్తించింది.

యార్డులో మిర్చి టిక్కీల నుంచి మిరపకాయలు బయటకు తీసి వాటిని ప్రదర్శించి తిరిగి టిక్కీలో పోసి కుట్టినందుకు ఒక్కో టిక్కీకి రూ. 2.15 చొప్పున రైతుల వద్ద వసూలు చేసుకొనే హక్కు ముఠా కార్మికులకు పాలకవర్గం కల్పించింది. గతంలో ఈ కూలీ కేవలం రూ. 1.80గా ఉండేది. అయితే ఈ కూలీ మొత్తాన్ని రైతు వద్ద వసూలు చేయడంతో పాటు అదేదో హక్కులాగా కొంతమంది రైతులు తీసుకొచ్చిన టిక్కీలలో మచ్చుపేరుతో కాయలు తీసి బయటకు తీసుకెళ్లి విక్రయించి లబ్ధి పొందుతున్నారు. యార్డులో వివిధ కూలీల రూపంలో ఒక్కో టిక్కీపై రైతు రూ. 35 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనికి తోడు మచ్చుకాయలు తీస్తుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిని గమనించి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు గత ఏప్రిల్‌లో కమీషన్ ఏజంట్ల ప్రతినిధులు, ముఠా కార్మికుల ప్రతినిధులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. యార్డుకు వచ్చిన రైతుని ఈ విధంగా మచ్చుకాయల పేరుతో దోపిడీ చేయడం సరికాదని వారించారు. ఆ సందర్భంలో పలుమార్లు చర్చలు జరిగిన అనంతరం తాము ఇకపై మచ్చుకాయలు తీయబోమని కార్మిక నేతలు వాగ్దానం చేశారు.

అయితే ఇటీవలి కాలంలో మళ్లీ మచ్చుకాయలు తీస్తూ విక్రయించడం ప్రారంభించారు. దీనిపై సీరియస్ అయిన పాలకవర్గం తాజాగా నాగారపు వెంకటేశ్వర్లు, నాగరాజు, పద్మ, దుర్గారావు, వాసు, వెంకటేశ్వర్లు, చెన్నారెడ్డి, నారాయణ, తిరుపతయ్య, రమణయ్య, పార్వతి, చిన్నసుబ్రహ్మణ్యం, కొండమ్మ, బాల, కోట ఆశీర్వాదం, తిరుపతయ్య, రెడ్డెమ్మ, పెద్దబోడి, చినబోడి, జయమ్మ, మణి, రమాదేవి, లక్ష్మమ్మ, వెంకయ్య, బాజీ, మునియ్య, రమణలపై పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టించారు. వీరిపై చర్యలు తీసుకొనేందుకు పోలీసు శాఖ వివిధ సెక్షన్లను తిరగేస్తోంది. దొంగతనం కింద కేసు పెట్టి అరెస్టు చేసే అవకాశం ఉందని సమాచారం.

'ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టండి'

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఓటర్ల నమోదుకు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన అధికారి భన్వర్‌లాల్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కోన శశిధర్‌తో సంభాషించారు. ఈ నెల 18, 19 తేదీల్లో జిల్లా ఎన్నికల అధికారులతో కొత్త ఢిల్లీలో ఎన్నికల సంఘం సమావేశం కాబోతోందన్నారు. ఆ సమావేశానికి జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచేందుకు, పోలింగ్ బూత్‌ల ఎంపికకు చర్యలు తీసుకొన్నామన్నారు. ఎన్నికల సందర్భంగా చేసే ఖర్చును పారదర్శకంగా ట్రెజరీలు, బ్యాంక్‌ల ద్వారా ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సిస్టమ్‌ని ఉపయోగిస్తూ చెల్లిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాకు చెంది విదేశాలలో నివసిస్తున్న వారిని ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి భారత విదేశాంగ శాఖ వారి సహకారం అందితే సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్, జేసీ-2 ఎం వెంకటేశ్వరరావు, డీఆర్‌వో కే నాగబాబు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

● జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ విజ్ఞప్తి

గుంటూరు (మెడికల్): జిల్లావ్యాప్తంగా ముస్లిం పాఠశాలలు, మదరసాలు, మైనార్టీ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ వేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వచ్చినప్పుడు ముస్లిం వర్గాలకు చెందిన తల్లిదండ్రులు అపోహలతో తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించేందుకు నిరాకరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ అషిరిన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లిం సోదర, సోదరీమణులు వ్యాక్సిన్‌పై అపోహలు వీడాలని, వదంతులను నమ్మవద్దని కోరారు. ఎంఆర్ వ్యాక్సిన్ పూర్తి సురక్షితమని తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయసు గల తమ పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేయించి ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. ఈ టీకా మందును ప్రైవేటు వైద్య రంగంలో గత 20 ఏళ్లుగా వైద్యులు వినియోగిస్తున్నారని, ఇది బయట చాలా ఖరీదైన టీకా అని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి దేశమంతా చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయిస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎంఎంఆర్ వ్యాక్సిన్ వేయించినా ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల్లో మరోసారి పిల్లలకు ఎంఆర్ టీకా వేయించాలని విజ్ఞప్తి చేశారు. గర్భవతికి రుబెల్లా సోకితే పుట్టబోయే బిడ్డకు కూడా సోకుతుందన్నారు. దీని వల్ల బిడ్డ పుట్టుకతోనే చెవుడు, చూపు లేకపోవడం, శుక్లాలతో పుట్టడం, గుండె లోపాలు, మందబుద్ధిగా ఉండటం జరుగుతుందన్నారు. మీజిల్స్ వల్ల పిల్లల్లో జ్వరం, ఒంటిపై ర్యాష్, జలుబు, న్యూమోనియా, మెనింజైటిస్, డయేరియా, రేచీకటి వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. ముస్లిం తల్లిదండ్రులు ఎంఆర్ వ్యాక్సిన్ పట్ల అపోహలు వీడి తమ బిడ్డలకు తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కోరారు. భారత్‌ను మీజిల్స్ రుబెల్లా రహిత దేశంగా మార్చేందుకు బాధ్యత గల పౌరులుగా ప్రతి బిడ్డకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

ముగ్గురు అదనపు ఎస్పీల బదిలీ

● గుంటూరు అర్బన్‌కు వైటీ నాయుడు





జి.రామాంజనేయులు. వై.టి.నాయుడు. ఎస్.సాయికృష్ణ

గుంటూరు: జిల్లాలో ముగ్గురు అదనపు ఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ నండూరి సాంబశివరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు రూరల్ సీసీఎస్ అదనపు ఎస్పీగా ఏడాదిగా పని చేస్తున్న వై.టి. నాయుడును గుంటూరు అర్బన్ అడ్మిన్ ఎస్పీగా నియమించారు. గుంటూరు రూరల్ అడ్మిన్ ఎస్పీగా రెండేళ్ళకుపైగా విధులు నిర్వహిస్తున్న జి.రామాంజనేయులును ప్రకాశం పోలీసు ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్‌గా నియమించారు. ఇటీవలే గుంటూరు అర్బన్ అడ్మిన్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్.సాయికృష్ణను కృష్ణాజిల్లా అడ్మిన్ ఎస్పీగా నియమించారు. ఇప్పటి వరకు అక్కడ కొనసాగుతున్న సాగర్‌ను తెలంగాణకు కేటాయించడంతో ఆయన రిలీవ్ అయ్యారు. ఆ స్థానంలో సాయికృష్ణ బాధ్యతలు చేపట్టనున్నారు.

విజయవాడ నగరానికే తలమానికంగా నిలవనున్న బెంజి సర్కిల్ ఫ్లై ఓవర్ రెండో భాగం పనులకు రంగం సిద్ధమైంది. జాతీయ రహదారుల సంస్థ ఈ పనులకు నెలాఖరున బిడ్డింగ్ పిలవబోతోంది. ఇప్పటికే పార్ట్ - 1 పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దీనికి అనుసంధానంగా పార్ట్ -2 నిర్మాణం కానుంది. వచ్చే సోమవారం దీనికి సంబంధించిన కన్సల్టెన్సీ సంస్థ నుంచి డీపీఆర్ రానుంది. టెండర్ల ప్రక్రియ ఢిల్లోలో జరగనుంది.



● బెంజి సర్కిల్ వద్ద జరుగుతున్న పనులు

- నెలాఖరుకు బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ రెండో భాగానికి బిడ్డింగ్
- సోమవారం డీపీఆర్ అందచేయనున్న కన్సల్టెన్సీ సంస్థ
- పక్షం రోజుల్లో టెండర్ల ప్రతిపాదనలు సిద్ధం చేయనున్న ఎన్‌హెచ్
- ఢిల్లీలో బిడ్డింగ్ ఆహ్వానం

మలిఅడుగు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ రెండవ పార్ట్ పనులకు ఈ నెలాఖరున జాతీయ రహదారుల సంస్థ బిడ్డింగ్ పిలవబోతోంది. వచ్చే సోమవారం పార్ట్ - 2 కు సంబంధించి కన్సల్టెన్సీ సంస్థ నుంచి డీపీఆర్ రానుంది. డీపీఆర్ వచ్చిన తర్వాత బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభించటానికి పక్షం రోజుల సమయం పడుతుంది. బిడ్డింగ్ ప్రపోజల్స్‌ను ఇక్కడి అధికారులు రూపొందించాల్సి ఉంటుంది. పక్షం రోజుల్లో వీటికి సంబంధించిన ప్రతిపాదనలను ఎన్‌హెచ్ అధికారులు పూర్తి చేసి ఢిల్లీలోని ఉన్నతాధికారులకు పంపిస్తారు. ఢిల్లీలోనే పార్ట్-2 కు టెండర్లు పిలుస్తారు. టెండర్లలో పాలు పంచుకునే సంస్థలకు అవి చేయాల్సిన పనికి సంబంధించి తర్వాత ఇక్కడి ఎన్‌హెచ్ అధికారులు రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ (ఆర్ఎఫ్‌పీ)ను విడుదల చేస్తారు. ఆర్ఎఫ్‌పీ ప్రకారం ఔత్సాహిక కాంట్రాక్టు సంస్థలు టెక్నికల్, ఫైనాన్షియల్ బిడ్లను సమర్పిస్తాయి. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పార్ట్ - 2 పనులకు సంబంధించి జాతీయ రహదారుల సంస్థ టెండర్లు పిలుస్తున్నప్పటికీ స్పందన వచ్చే విషయం అనుమానంగానే ఉంది. బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పార్ట్ - 1 పనులు చేపడుతున్న దిలీప్ బిల్డ్ కాన్ సంస్థ మాత్రమే దీనికి బిడ్ వేసే పరిస్థితి కనిపిస్తోంది. ఏ సంస్థ ముందుకు రాకపోతే దిలీప్ బిల్డ్‌కాన్‌కు దక్కుతుంది. ఇంత దానికి టెండర్లు పిలవటం దేనికని, పార్ట్ - 1పనులు చేపడుతున్న దిలీప్ సంస్థకే అప్పగిస్తే సమస్య ఉండదు కదా అన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

అయితే జాతీయ రహదారుల సంస్థ నిబంధనలను మీరి టెండర్లు పిలవకుండా సింగిల్ సంస్థకు కేటాయించలేమని, దేశంలో ఎక్కడా ఇలాంటివి జరగలేదని చెబుతోంది. వాస్తవానికి పార్ట్ - 1 టెండర్లకు సంబంధించి చూస్తే.. అప్పటి ఫ్లై ఓవర్ ప్రతిపాదన జ్యోతి కన్వెన్షన్ నుంచి నిర్మలా జంక్షన్ వరకు మాత్రమే ఉంది. ఆ తర్వాత పొడిగించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేసినా, ప్రతిపాదనలు పంపినా ఎన్‌హెచ్ ఉన్నతాధికారులు తిరస్కరించారు. ఈ క్రమంలో విజయవాడ - మచిలీపట్నం నాలుగు లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనులతో కలిపి ఫ్లై ఓవర్‌కు కూడా కలిపి టెండర్లు పిలవటం జరిగింది. టెండర్లలో దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ పాల్గొని ఏకంగా కాంట్రాక్టు దక్కించుకుంది. ఎన్‌హెచ్ అధికారులు అపాయింట్ డేట్ ఇవ్వగానే కాంట్రాక్టు సంస్థ తక్షణం విజయవాడ - మచిలీపట్నం విస్తరణ పనులు చేపట్టింది. ఇదే సందర్భంలో బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పనులకు సంబంధించి సమాయత్తమైంది. ఈ దశలో ప్రతిపాదిత ఫ్లై ఓవర్ నగర ట్రాఫిక్ సమస్యలను తీర్చటానికి సరిపోదన్న ఉద్దేశ్యంతో విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ రమేష్ హాస్పిటల్ జంక్షన్ వరకు పొడిగించాలని కేంద్ర స్థాయిలో ఒత్తిడి తీసుకు వచ్చారు. ఆ తర్వాత ఎన్‌హెచ్ ఉన్నతాధికారులు కూడా విజయవాడ వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాత ఆరువందల మీటర్లకు పైగా ఉన్న పాత ఫ్లై ఓవర్ డిజైన్‌ను కాదని, మొత్తం ఒక కిలోమీటర్ పైబడి నిడివితో రమేష్ హాస్పిటల్ జంక్షన్ వరకు పొడిగించటానికి అనుమతి ఇచ్చారు. దీంతో అదనంగా 800 మీటర్ల పైబడి ఫ్లై ఓవర్‌ను నిర్మించాల్సి ఉంది. మొదటి 600 మీటర్లకు అప్పటికే టెండర్లు పిలవటంతో .. మళ్ళీ వాటిని రద్దు చేస్తే కాలహరణం జరుగుతుందని ఎన్‌హెచ్ భావించింది. అంతకు ముందు బీఓటీ విధానంలో టెండర్లు పిలిచినపుడు తీవ్రజాప్యం నెలకొనటంతో ఎన్‌హెచ్ అధికారులు ఈపీసీలో పిలిచిన టెండర్లను రద్దు చేయకూడదని భావించారు. ప్రస్తుత సెంట్రల్ డివైడర్ స్థానంలో నాలుగు వరసల ఫ్లైఓవర్‌ను నిర్మించాల్సి ఉండగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఫ్లైఓవర్ విజయవాడకు ఐకానిక్‌గా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుత గ్రీన్‌బెల్ట్ ప్రాంతంలో రెండు వరసలతో మూడు లేన్లతో ఒక్కో ఫ్లై ఓవర్ ఉండేలా డిజైన్ సెలెక్ట్ చేశారు. ఆ డిజైన్ ప్రకారమే పార్ట్-1 పనులు చేపట్టడానికి దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థ అంగీకరించి మట్టినమూనాలను పరీక్షించింది. ప్రస్తుతం పనులు పతాక స్థాయిలో జరుగుతున్నాయి. పార్ట్-2 ఫ్లై ఓవర్ పనులకు సంబంధించి కూడా ఇదే డిజైన్‌తో పార్ట్-1కు అనుసంధానంగా చేపట్టవలసి ఉంది. దీనికి సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉంది. పూర్తి ఫ్లైఓవర్ కాకుండా రెండవ పార్ట్‌కు టెండర్లు పిలవటంతో ఏ సంస్థ కూడా ముందుకు వచ్చే పరిస్థితి కనిపించటం లేదు. ఒకవేళ ఏదైనా సంస్థ ముందుకు వచ్చి దక్కించుకుంటే.. రెండు సంస్థల మధ్య సమన్వయం చాలా ముఖ్యం. దిలీప్ బిల్డ్‌కాన్ దక్కించుకుంటే టెక్నికల్‌గా సమస్యలేమీ ఉండవు. నెలాఖరుకు ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం

- **సాంకేతికను అందిపుచ్చుకోండి**
- **డీజీపీ నండూరి సాంబశివరావు**
- **కేఎల్‌యూలో 'యాంత్రిక్ - 2017' ప్రారంభం**

తాడేపల్లి : అధునాతన పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారితో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ నండూరి సాంబశివరావు అన్నారు. కేఎల్ యూనివర్సిటీలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న యాంత్రిక్ - 2017 సాంకేతిక ఉత్సవాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అధునాతన సాంకేతి పరిజ్ఞానం కారణంగా ప్రపంచం వేగంగా ముందుకు వెళుతుందన్నారు. దానికి అనుగుణంగానే విద్యార్థులు తమ ఆలోచనలును పెంపొందించుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల అవసరాలతో పాటు భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని వినూత్న యంత్రాలను రూపొందించాలన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఉద్యోగాలు పొందడం గొప్పకాదని, చేస్తున్న ఉద్యోగాలలో నైపుణ్యం, ప్రతిభ అవసరమన్నారు. నైపుణ్యం లేని కారణంగానే నిరుద్యోగం పెరుగుతుందన్నారు. తయారీరంగంతో పాటు ఇతర రంగాలలో సైతం మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు.

కేఎల్‌యూ వీసీ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలో పరిశోధనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రూ.35 కోట్ల విలువ గల 110కి పైగా ప్రాజెక్టులను యూనివర్సిటీలో చేస్తున్నట్లు చెప్పారు. మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనాధ్ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో భాగంగా పేపర్, పోస్టల్ ప్రదర్శనతో పాటు నమూనాల ప్రదర్శన నిపుణులతో సదస్సులు, జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌యూ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, వై స్ట్రీక్స్ ఎండీ రత్నకుమార్, ఇస్రో ఛీఫ్ సిస్టం మేనేజర్ హెలెన్ బాసిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





జ్యోతి ప్రజ్వలన చేసి యాంత్రిక్-2017ను ప్రారంభిస్తున్న డీజీపీ సాంబశివరావు, సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన



సదస్సులో ప్రసంగిస్తున్న ఎక్సైజ్ కమిషనర్ శ్రీహరి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అన్ని రకాల పన్నులకు ఒకే విధానాన్ని ప్రవేశపెట్టిందని, దీనికి అనుగుణంగా జీఎస్టీ అమలులోకి వచ్చిందని సెంట్రల్ ఎక్సైజ్ కమిషనర్ శ్రీహరి తెలిపారు. లక్ష్మీపురంలోని ఏపీ కాటన్ అసోసియేషన్ హాలులో శుక్రవారం జీఎస్టీ అమలుపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏపీ కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘంటా జగన్నాథం అధ్యక్షత వహించారు. శ్రీహరి మాట్లాడుతూ జీఎస్టీపై క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్త పన్నుల విధానం అమలులోకి వచ్చిన తరువాత ప్రారంభంలో అనేక సమస్యలు ఉంటాయన్నారు. దశలవారీగా అన్ని పరిష్కారం అవుతాయన్నారు. కాటన్, స్పిన్నింగ్ మిల్లు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ నాగేంద్రరావు, శ్రీనివాస్, కొర్రపాటి రామారావు, కృష్ణా, పెరుమాళ్ల శంకర్ తదితరులు ప్రసంగించారు.



● డీపీఆర్ తయారీకి కేఎఫ్‌డబ్ల్యూ గైడ్‌లైన్స్ ● గైడ్‌లైన్స్ ప్రకారం కన్సల్టెన్సీ కోసం ఏఎంఆర్‌సీ టెండర్లు
● ఢిల్లీలో రామకృష్ణారెడ్డి బిజీ బిజీ ● లైట్ రైల్ ప్రాజెక్టుపై కేఎఫ్‌డబ్ల్యూ, ఏఎఫ్‌డీ సంస్థల సమావేశానికి హాజరు

లైట్ రైల్‌కు.. డీపీఆర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): నగరానికి 'లైట్ రైల్ ' రవాణా వ్యవస్థకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయటానికి రంగం సిద్ధం అవుతోంది. జర్మనీ ఆర్థిక సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ డైరెక్షన్ మేరకు డీపీఆర్‌కు శ్రీకారం చుట్టాలని అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) భావిస్తోంది. డీపీఆర్ రూపకల్పనలో కేఎఫ్‌డబ్ల్యూ మార్గదర్శకాలను ఏఎంఆర్‌సీకి నిర్దేశించనుంది. కేఎఫ్‌డబ్ల్యూ సూచించే మార్గదర్శకాల మేరకు కన్సల్టెన్సీ కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించింది. అతి తక్కువ వ్యవధిలోనే డీపీఆర్ ఇచ్చే విధంగా కన్సల్టెన్సీ సంస్థకు, ఏఎంఆర్‌సీ సూచించనుంది. లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలోకి ప్రధాన ఆర్థిక సంస్థలు కేఎఫ్‌డబ్ల్యూ, ఏఎఫ్‌డీల పిలుపు మేరకు ఏఎంఆర్‌సీ ఎండీ రామకృష్ణారెడ్డి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో రెండు రోజుల పాటు ఆయన లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి వివిధ దేశాలలో అమలు జరుగుతున్న విధానాలపై జరుగుతున్న చర్చలో పాల్గొన్నారు. అనేక దేశాలకు సంబంధించిన లైట్ రైల్ ప్రాజెక్టు ప్రజంటేషన్స్‌ను ఈ సందర్భంగా వీక్షించారు. విజయవాడలో ఏ విధంగా ఉంటే బాగుంటుందన్న దానిపై తర్వాత ఆర్థిక సంస్థలతో చర్చించటం జరిగింది. విజయవాడకు అనుగుణమైన లైట్ రైల్ ప్రాజెక్టు సాకారానికి సంబంధించి తగిన మార్గదర్శకాలను రూపొందించి ఇస్తామని ఆ దిశగా కన్సల్టెన్సీ సంస్థను టెండర్ల ద్వారా ఎంపిక చేసి డీపీఆర్ నివేదిక స్వీకరించాలని చెప్పినట్టు తెలుస్తోంది.

సర్వత్రా ఆసక్తి..

లైట్ రైల్ ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్య ప్రాజెక్టుగా ఉంటుందా? పీపీపీ విధానంలో చేపడతారా అన్న దానిపై మొదటి నుంచి ఆసక్తి నెలకొంది. ఏఎంఆర్‌సీ మాత్రం సాధ్యమైనంత మేర కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ముందుకు తీసుకు వెళ్లాలని భావిస్తోంది. విజయవాడ నగర జనాభాను, ఎఫ్ఐఆర్ఆర్ శాతం, ప్రాజెక్టు వ్యయానికి అవుతున్న ఖర్చును దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయంగా లైట్ రైల్ ప్రాజెక్టు వైపు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లైట్ రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం కావాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ అంగీకారం వస్తే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించటానికి అవకాశం ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి నివేదించి అనుమతి తీసుకోవాలంటే.. ముందుగా లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేయించాలి.

ఈ డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. సెంట్రల్ మానిటరింగ్ కమిటీ (సీఎంసీ) దీనిని ఆమోదించాల్సి ఉంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మెట్రో రైల్ ప్రాజెక్టుల పట్ల ఆసక్తి చూపిస్తోంది. మీడియం కంటే దిగువ మెట్రోలో లేదు. లైట్ రైల్ అనే ప్రత్యేక రవాణా వ్యవస్థలు ఉన్నాయి.

దేశవ్యాప్తంగా కేంద్రం మీడియం, హై మెట్రో ప్రాజెక్టులకు మాత్రమే ఇప్పటివరకు అనుమతి ఇచ్చింది. విజయవాడలో మెట్రో ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వం ఆసక్తి చూపించటం లేదు. లైట్ రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ఆసక్తి చూపిస్తోంది. లైట్ రైల్ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వాలంటే.. ముందుగా మెట్రోను ఉపసంహరించుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన చట్టం నిర్దేశించిన మేరకు మెట్రో ప్రాజెక్టు సంక్రమించిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం దీనిని ఎలా తీసుకుంటుందన్నదే ప్రశ్నార్థకంగా ఉంది. సాధ్యమైనంతవరకు కేంద్రాన్ని ఒప్పించే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ కేంద్రం అంగీకరించకపోతే పీపీపీ విధానంలో ముందుకు వెళ్లాలని భావిస్తోంది.

రైతులకు విల్లా ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు: రాజధానికి భూములు ఇచ్చినందుకు ప్రతిగా కోరుకున్నవారికి శుక్రవారం విల్లా ప్లాట్లను కేటాయించారు. తుళ్లూరు సీఆర్‌డీయే కార్యాలయంలో భూ వ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు కంప్యూటర్ ద్వారా లాటరీ తీసి రైతులుకు ప్లాట్ల కేటాయింపు చేశారు. వెంటనే కేటాయింపు పత్రాలను అందజేశారు. కేటాయింపు జరిగిన వెంటనే రైతుల ఫోన్‌లకు సమాచారం చేరింది. మొదట తుళ్లూరు క్లస్టర్ పరిధిలోని పిచుకల పాలెం, దొండపాడు, తుళ్లూరు గ్రామాలకు చెందిన 228 మంది రైతులకు 273 విల్లాలను కేటాయించారు. ఆ తరువాత రాయపూడి క్లస్టర్ పరిధిలో గల కొండమరాజుపాలెం, బోరుపాలెం, లింగాయపాలెం, వెలగపూడి, రాయపూడి గ్రామాల చెందిన 270 మంది రైతులకు 312 విల్లా ప్లాట్లను కేటాయింపు చేసారు. సాయంత్రం వెంకటపాలెం క్లస్టర్ పరిధిలోని మందడం, కృష్ణాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మల్కాపురం, వెంకటపాలెంకు చెందిన 320 మంది


కంప్యూటర్ బటన్ నొక్కి ప్లాట్లు కేటాయిస్తున్న అధికారులు

రైతులకు, 384 విల్లా ప్లాట్లను కేటాయింపు చేసి ప్రొవిజన్ పత్రాలను అదజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, ఎంపీపీ పద్మలత, తాడికొండ మార్కెట్ యార్డు ఛైర్మన్ బెల్లంకొండ నరసింహారావు, సీఆర్‌డీయే డిప్యూటీ కలెక్టర్లు గ్లోరియా, సాధన, ఉవ రాణి, ఏసురత్నం, శేషురెడ్డి, ఐటీ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాట్లకు సంబంధించిన లేఅవుట్ మ్యాప్‌లను రైతులకు అందజేశారు.

మన అమరావతి యాప్‌పై అవగాహన

ప్లాట్ల కేటాయింపు సందర్భంగా మన అమరావతి యాప్ గురించి ఐటీ డైరెక్టర్ అజయ్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వటాల్లడుతూ ఈ యాప్‌లో కనబడుతుంది. ప్లాటు అమ్మే/కొనే రైతు అందులో తమ ప్లాటు వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఆధార్ నెంబరు ఎంటర్ చేస్తే ప్లాటు ఎక్కడుందో మ్యాప్‌తో సహా తెలుస్తుందన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. రైతు, పౌరసేవలు, విచారణలు, సామాజిక ప్రయోజనాలు, సీఆర్‌డీయే ఫొటోలు వీడియోలు యాప్‌లో పొందుపరిచినట్టు వివరించారు.

ఏఎన్‌యూలో ఫిల్మ్ అండ్ టెలివిజన్ కోర్సులు

వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్



తెనాలి కల్చరల్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో త్వరలో ప్రభుత్వం ఫిల్మ్ అండ్ టెలివిజన్ కోర్సులను ప్రారంభిం చనున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. బాలల నాటికల పోటీల్లో అతిథిగా పాల్గొన్న ఆయన శుక్రవారం ఆంధ్ర జ్యోతితో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కళల కు, కళాకారులకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ కోర్సుల కోసం దర్శకులు, నిర్మాతలతో ప్రత్యేక కమిటీ నియమించిందన్నారు. దర్శకులు కె.విశ్వనాథ్, కె.రాఘవేంద్రరావు, నిర్మాత దగ్గుపాటి సురేష్ తదితరులతో కూడిన కమిటీ త్వరలో సమావేశం కానుందన్నారు. దీర్ఘకాలిక, సల్పకాలిక శిక్షణలు, యాక్టింగ్, డైరెక్షన్, ప్రొడక్షన్ తదితర అంశాలను చర్చించి పూణే ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌కు ధీటుగా ఏఎన్‌యూలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో ఎన్టీఆర్ లలిత కళాపీఠం ఆధ్వర్యంలో కళా ప్రక్రియలపై శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మిమిక్రీ, న్యూస్ రీడింగ్, యాంకరింగ్ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. దేవదాసు కనకాల, తుర్లపాటి కుటుంబరావు, కందిమళ్ల సాంబశివరావు పర్యవేక్షణలో శిక్షణ జరుగుతుందన్నారు.

కరువు ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ప్రణాళిక

తాడేపల్లి: రాష్ట్ర విపత్తుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై ఆరు జిల్లాల వ్యవసాయ శాఖల జాయింట్ డైరెక్టర్లతో శుక్రవారం కుంచనపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల శాఖ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు, కడప, నెల్లూరు, ప్రకాశం, అనంతపురం, కర్నూలు జిల్లాల అధికారులతో వ్యవసాయంపై ప్రస్తుత కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి స్పెషల్ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ, ఐఏఎస్ అధికారి బి.రాజశేఖర్ పలు సూచనలు చేశారు. సాగు పద్ధతిలో వస్తున్న ఆధునిక పరిజ్ఞానం కరువు నిర్మూలనకు ఏవిధంగా దోహదపడుతుందనే అంశాలను ఆయన వివరించారు. ప్రత్యామ్నాయ


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఐఏఎస్ అధికారులు

ప్రణాళికలను అమలు చేయాలని, అవసరమైతే రెయిన్ గన్స్ ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈడీ ఎండీ శివశంకరరావు, రాష్ట్ర విపత్తుల శాఖ కమిషనరు ఎంవీ శేష గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభలో స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు

ఆంధ్రజ్యోతి, అమరావతి: శాసనసభలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయం 6వ బ్లాక్ శాసనసభ భవనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 8.15 గంటలకు స్పీకర్ కోడెల శివప్రసాదరావు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని స్పీకర్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదే విధంగా శాసనమండలిలో మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఉదయం 7.45 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.

రూ.17 కోట్లతో అనుపులో పర్యాటకాభివృద్ధి

టూరిజం ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మోనా

విజయపురిసౌత్: కేంద్ర ప్రభుత్వ స్వదేశ్ దర్శన్ పథకంలో భాగంగా రూ.17 కోట్లతో అనుపులో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మోనా తెలిపారు. శుక్రవారం ఆయన అమరావతి సర్కిల్ ఆర్కియాలజిస్ట్ తోట శ్రీలక్ష్మి, టూరిజం ఎండీ హిమాన్షుశుక్లాతో కలిసి అనుపును సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా శాలిహుండం, వైజాగ్‌లోని గుజ్జనకొండ, అమరావతితోపాటు పాపికొండల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అనుపులో ల్యాండ్‌స్కేప్స్, యాంపీ థియేటర్‌లో సౌండ్ అండ్ లైటింగ్ సిస్టమ్‌తోపాటు ఫుడ్ కోర్టు, స్పీడ్‌బోట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అనుపు నుంచి నాగార్జున కొండకు వెళ్లేందుకు పర్యాటకుల కోసం జట్టి ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు. అనంతరం లాంచీస్టేషన్‌కు చేరుకొని


అనుపులో అధికారులకు సూచనలిస్తున్న ముఖేష్‌కుమార్‌మోనా

పర్యాటకులకు అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. శ్రీశైలం డీఎం రామచంద్రప్రసాద్, లాంచీ యూనిట్ మేనేజర్ సూర్య చంద్రరావు నుంచి పలు వివరాలు సేకరించారు. పర్యాటకులకు మెరుగైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. అనంతరం ఎత్తిపోతలను సందర్శించి మేనేజర్ దత్తుకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జేఎల్ఎల్ కన్సల్టెన్సీ ప్రతినిధులు ఉన్నారు.

వీవీఐటీలో నార్త్ ఈస్టర్న్ వర్సిటీ వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్

పెదకాకాని: అమెరికాలోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ)లో వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పనుందని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నెలకొల్పనున్న ఈ సెంటర్ ఏర్పాట్లు చూసేందుకు నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ డైరెక్టర్ శుక్రవారం వీవీఐటీని సందర్శించారు. నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ గ్రెగొరీ కొల్లియర్, కృష్ణ పి నంగేగడ్డ, ఏపీఎస్ఎస్‌డీసీకి చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు, కళాశాలలోని వసతులను పరిశీలించారు. ఎంట్రప్రెన్యూరిషిప్‌లో ప్రపంచంలో నాలుగవ ర్యాంకింగ్ పొందిన నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ ప్రతినిధులు వీవీఐటీ విద్యార్థులతో సమావేశమై వ్యాపార పారిశ్రామిక వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూర్‌షిప్) ప్రాధాన్యాన్ని వివరించారు. వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం ఎలా పొందాలి, తాము ప్రారంభించనున్న వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా వారు విద్యార్థులకు ఎలా సహాయపడతారో సోదాహరణంగా వారు వివరించారు.

చైనా, జపాన్, నార్వే తదితర దేశాల్లో ఇటువంటి కోర్సులు నిర్వహించిన అనుభవం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రొఫెసర్ గ్రెగొరీ కోల్లియర్ వీవీఐటీలోని సీమన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో అమెరికాలోని అత్యుత్తమ యూనివర్సిటీలలో చదువుతున్న విద్యార్థులకు కూడా అందుబాటులో లేని సదుపాయాలు ఉన్నాయన్నారు. కృష్ణ పి.నంగేగడ్డ కళాశాలలోని విద్యార్థులు ఐఎస్‌బి (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్) కోసం తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి, కళాశాలలోని ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీసెల్) పనితీరును ప్రశంసించారు. కార్యక్రమలో కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ఏపీఎస్ఎస్‌డీసీ సీనియర్ అధికారి ఆకాష్ సిన్హా, వీవీఐటీ కార్యదర్శి ఎస్.బదరీప్రసాద్, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎన్.కుమారస్వామి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న నార్త్ ఈస్ట్రన్ యూనివర్సిటీ డైరెక్టర్ గ్రెగొరీ కొల్లియర్

నవ హారతులు ఇవీ..

ఓంకార హారతి : ఈ హారతిని తిలకించిన వారి పాపాలు తొలగిపోయి, శుభాలు కలిగి మోక్షం లభిస్తుందని నమ్మిక.

నాగహారతి : దీనిని తిలకించినవారికి పవిత్రత చేకూరుతుందని, సర్పదోషాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు.

సూర్యహారతి: సూర్యుడు అమ్మవారికి కుడివైపున ఉంటాడు. ఆయన లోకభాంధవుడు. కర్మసాక్షి. ఈహారతి చూసిన వారికి ఆరోగ్యం ప్రాప్తిస్తుందని నమ్మిక.

చంద్రహారతి: చంద్రుడు అమ్మవారికి ఎడమవైపున ఉంటాడు. ఈ హారతిని చూసిన వారి మనస్సు ఆనందంగా ఉంటుందని నమ్ముతారు.

పంచహారతి: శివుడుకి ఉన్న సద్యోజాత తదితర ఐదు నామాలతో సమర్పించే ఈ హారతిని తిలకించిన వారికి పంచమహాపాతకాలు పోతాయని నమ్ముతారు.

నందిహారతి: ధర్మనిరతికి నిదర్శనం నంది. శివుడి వాహనం నంది. ఈ హారతిని చూసిన వారికి సకల ధర్మాచరణ ఫలితం దక్కుతుందని విశ్వసిస్తారు.

సింహహారతి: శత్రు సంహారానికి, ధర్మాన్ని రక్షించడానికి సింహం ప్రతీక, సింహం అమ్మవారి వాహనం. ఈ హారతిని దర్శించిన వారికి విజయం కలుగుతుంది.

కుంభహారతి: ఈ హారతిని దర్శించిన వారికి పంచ భూతాత్మికమైన జీవరక్ష కలుగుతుందని నమ్ముతారు.

నక్షత్ర హారతి: ప్రజలపై 27 నక్షత్రాల ప్రభావం ఉంటుందని, ఈ హారతిని దర్శించిన వారికి తేజస్సు, పుణ్యం నవహారతుల సంపూర్ణవీక్షణ ఫలితం కలుగుతుందని చెబుతారు.



నిత్య హారతి

కృష్ణా-గోదావరి సంగమ ప్రదేశం వద్ద కృష్ణా పుష్కరాల సందర్భంగా గత ఏడాది ప్రారంభించిన నవహారతుల కార్యక్రమం ఒక వసంతాన్ని పూర్తి చేసుకుంది, ఈ సందర్భంగా శనివారం పవిత్ర సంగమం వద్ద దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నారు.

● సంగమంలో నవహారతులకు ఒక వసంతం ● రేపు ప్రథమ వార్షికోత్సవం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : విజయవాడ కేంద్రంగా కృష్ణా పుష్కరాలు వైభవంగా నిర్వహించారు. పుష్కరాల సందర్భంగా వచ్చిన భక్తులను ఆధ్మాత్మికతలో ఓలలాడించేందుకు పవిత్ర సంగమం వద్ద ప్రత్యేకంగా దర్శకుడు బోయపాటి శ్రీను ఆధ్వర్యంలో అద్భుత సెట్టింగును రూపొందించారు. దేశంలోని ఇతర ప్రదేశాలలో జరిగే నదీ హారతులను పరిశీలించి, వాటికి దీటుగా నవహారతులను సమర్పించారు. నటుడు సాయికుమార్ తన కంచుకంఠంతో వ్యాఖ్యానం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు, ఇతర అధికారులు, పీఠాధిపతులు అందరూ ఖచ్చితంగా హారతుల సమయానికి నది ఒడ్డున ఆసీనులు కావడం విశేషం. ఆ నవ హారతుల కాంతులు ఇప్పటికీ అందరి మనస్సుల్లో వెలుగుతూనే ఉన్నాయి.

అఖండ కృష్ణవేణీ నద్యైనమః అంటూ వేదమంత్ర సహితంగా హారతుల మంత్రాలను పఠించి, వాటి వివరాలను పామరులకు సైతం అర్ధమయ్యేలా వినిపించడం కూడా సర్వాకర్షణీయంగా నిలిచింది.

అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో ముందంజ

● స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి రూరల్: కట్టు బట్టలతో కొత్త రాష్ట్రానికి వచ్చాం... అయినా అభివృద్ధి, సంక్షేమానికి లోటులేకుండా ప్రభుత్వం పరిపాలన చేస్తోందని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని భృగుబండ, కందులవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం రాత్రి పలు అభివృద్ధి పనుల భూమిపూజ, ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రజల బాగు కోసం ముఖ్యమంత్రి విరామం లేకుండా కష్టపడుతున్నారన్నారు. లోటుబడ్జెట్ ఉన్నా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. చంద్రన్న బీమా పథకం చరిత్రలో నిలిచిపోతుందని, మృతుల కుటుంబాలకు ఈ పథకం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.

కొద్దినెలల కాలంలో నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారులన్నీ సీసీ రోడ్లుగా దర్శనమిస్తాయని స్పీకర్ కోడెల అన్నారు. అభివృద్ధి విషయంలో ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఆయా గ్రామాల్లో ఎన్‌టీఆర్ గృహనిర్మాణాలకు స్పీకర్ భూమిపూజ చేశారు. కందులవారిపాలెంలో రూ. 6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గృహనిర్మాణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. గతేడాది కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ స్థంభాలు ఒరిగి పోయాయని, తీగలు కూడా ఇళ్లమీదుగా వేలాడుతున్నాయని భృగుబండ వాసులు స్పీకర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కోడెల వెంటనే ఆ శాఖ ఎస్ఈతో ఫోన్‌లో మాట్లాడి వారంలోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, పార్టీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, నాయకులు ఆళ్ళ సాంబయ్య, బండారుపల్లి నరసింహారావు, అన్నదాసు శంకర్రావు, పసుపులేటి శివమల్లారెడ్డి, అన్నదాసు వెంకట్రామయ్య, తొరటి వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, దుగ్గి పున్నయ్య, తోట శ్రీను, గంగూరు వెంకట్రావు, ఆలోకం పూర్ణయ్య, అన్నదాసు శివరాఘవరావు, బొజ్జా నాగేశ్వరరావు, మందడపు శ్రీనివాసరావు, నరసింహారావు, మేకల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



కందులవారిపాలెంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న స్పీకర్ కోడెల

సహకరిస్తే కళలు సజీవం

ఏఎన్‌యూ వైస్‌చాన్సలర్ రాజేంద్రప్రసాద్

● మూడో రోజు బాలల నాటిక పోటీలు

తెనాలి కల్చరల్: ప్రభుత్వం కళలను, కళాకారులను ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వంతో పాటు కళాపోషకులు, కళారాధకులు కళలను గుర్తించి సహకరిస్తే కళలు సజీవంగా ఉంటాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం వైస్ చాన్సలర్ ఎ.రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక టీబీ రోడ్డులోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రమ్, ఎన్టీఆర్ కళావేదికపై మూడో రోజు శుక్రవారం సూపర్ స్టార్ కృష్ణ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీల జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఆచార్య రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, బాలబాలికలను కళలపై ఆసక్తి పెంచుకునే విధంగా కళల ప్రాధాన్యం, అవసరతను వివరించాలన్నారు. ఏఎస్ఎన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ, అధికంగా టీవీలు చూడటం, సెల్‌ఫోన్లు విని యోగించడం కూడా వ్యసనంగా మారిందని, సమయాన్ని వృథా చేసుకుని భవిష్యత్‌ను నిర్వీర్యం చేసుకోవద్దని సూచించారు. బాలలు కళారంగంపై అవగాహన పెంచుకుని కళాకారులుగా రాణించాలన్నారు.

రిటైర్డ్ సివిల్ జడ్జి వేల్పుల కృష్ణమూర్తి, డాక్టర్ పురుషోత్తం, న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ డీఈ మురళీ కృష్ణ, వల్లూరు మార్క్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తోటకూర వెంకటరమణరావు తదితరులు సూపర్‌స్టార్ కృష్ణ పేరుతో బాలల నాటకోత్సవాలను నిర్వహిస్తూ తెనాలి కళా వైభవాన్ని చాటుతున్న నిర్వాహకులను అభినందించారు. సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట పురస్కారాలను అంతర్జాతీయ పౌరాణిక నటుడు ఆరాధ్యుల కోటేశ్వరరావు, అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టర్, ఆదాయపన్ను శాఖ అధికారి ఘట్టమనేని సాయిరేవతిలకు వీసీ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నిర్వాహకులు పురస్కారాలను ప్రదానంచేశారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వైసీపీ పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, కఠెవరం గ్రామ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు, డి.శ్రీమన్నారాయణలను అకాడమీ తరపున సత్కరించారు.

తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీనాచౌదరి స్వాగత నృత్యాన్ని ప్రదర్శించింది. కళాకారుల సంఘం కార్యదర్శి ఎం.సత్యనారాయణశెట్టి, టీడీపీ పట్టణ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు, కార్యదర్శి దీపాల సుబ్రహ్మణ్యంలను అకాడమీ నిర్వాహకులు సత్కరించారు. అకాడమీ అధ్యక్షుడు ఆరాధ్యుల కన్న, కార్యదర్శి అద్దేపల్లి లక్ష్మణ్‌శాస్త్రి, సభ్యులు అయినాల మల్లేశ్వరరావు, బివివి ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.



ద్వితీయ ప్రదర్శనకు ఎంపికైన భరోసా నాటికలోని సన్నివేశం



ప్రదర్శనలు తిలకిస్తున్న కళాభిమానులు, బాలలు

అమ్మానాన్నలూ.. 'భరోసా' ఎందుకివ్వరు?

మూడోరోజు తొలిప్రదర్శన ప్రకాశం జిల్లా బండ్లమెట్ల కళాప్రియ లిటిల్ చాంప్స్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బి.కమలాకర్ రచించి, పి.పద్మావతి దర్శకత్వం వహించిన 'భరోసా' నాటికను ప్రదర్శించారు. పాలకులతో పాటు ఇన్సూరెన్స్ సంస్థలు సైతం కుటుంబాలకు భరోసాఇస్తామని అండగా నిలుస్తాయని, తల్లిదండ్రులు అలాంటి భరోసాను పిల్లలకు ఎందుకు కల్పించడం లేదని పాత్రలు ద్వారా ప్రశ్నించారు. మార్కులు, ర్యాంకులు, గ్రేడ్‌లకు ప్రాధాన్యం ఇస్తూ పిల్లలను ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని తల్లిదండ్రులను హెచ్చరించింది. మేమున్నామనే భరోసాను ప్రతి తల్లిదండ్రులు కల్పించాలనే సందేశమిచ్చింది.

ప్రేమ, ఆప్యాయతలను చాటిన 'అపురూపం'

రెండో ప్రదర్శన నంద్యాల గురురాజ కాన్సెప్ట్ స్కూల్, ఆరాధన సంస్థ విద్యార్థులు ప్రదర్శించిన 'అపురూపం' నాటిక ప్రేమ, ఆప్యాయతలను సృజించింది. పసి మనస్సులో ఒకరికి ఒకరం ఉన్నామనే భావన కల్పించాలని చెప్పింది. అంగవైకల్యం అంటే అవయవాలు పని చేయకపోవడం కాదని, తోటి వారిని ప్రేమించలేకపోవడమే అని అర్థం చెప్పింది. సేవాలక్షణాలు పెంచుకోవాలని సూచించింది. ఆకెళ్ల శివప్రసాద్ రచించిన నాటికకు జి.రవికృష్ణ దర్శకత్వం వహించారు.





సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట పురస్కారాన్ని అందుకుంటున్న నటుడు కోటేశ్వరరావు, అంతర్జాతీయ క్రీడాకారిణి సాయిరేవతి

ఉత్తమ నాటికగా 'అపురూపం'

మూడు రోజుల నాటకోత్సవాల్లో పాల్గొన్న ఉత్తమ నాటికలను, నటీనటులను, సాంకేతిక నిపుణులను న్యాయనిర్ణేతలు ఎంపిక చేశారు. ఉత్తమ ప్రదర్శనగా 'అపురూపం' నాటిక ఎం పికైంది. 'భరోసా' నాటిక ద్వితీయ ఉత్తమ ప్ర దర్శనగా నిలిచింది. 'భరోసా' నాటికకు రంగ అలంకరణ, ఆహార్యంలకు గాను పి.శివ అందుకున్నారు. అపురూపం నాటికకు ఉత్త మ దర్శకురాలిగా పి.పద్మావతి అందు కుంది. దీంతోపాటు సంగీత దర్శకత్వం వహించిన టి.సాంబశివరావు ఉత్తమ సంగీతానికి ఎంపికయ్యారు. ఉత్తమ నటులుగా వరుసగా బి.అక్షయకుమార్, ఎం.వంశీ, సాయితేజస్వి, ఎం.నవీన్‌కుమార్, ఆర్.జ్యోతిలు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు, కళాకారులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. నాటకోత్సవాల్లో భాగంగా 13వ తేదీ సాయంత్రం వేదవల్లి నృత్య ప్రదర్శన, 'గుప్పె డంత గుండెలో' నాటక ప్రదర్శన జరుగు తా యని నిర్వాహకులు చెప్పారు. నాట్యమ యూరి చల్లా వేదవల్లికి సూపర్‌కృష్ణ విశిష్ట వ్యక్తి పురస్కార ప్రదానోత్సవ సభ జరుగు తుంద న్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొంటారని చెప్పారు.

యువ భారతం !



బాపట్ల: యువశక్తి అజేయమైనది. యువ జనుల్లో దాగి ఉండే శక్తి, సామర్థ్యాలు అప్రతిహితమైనవి. కొండల్ని పిండి చేయగలరు. భావి ప్రపంచ భాగ్యోదయం వారిపైనే ఆధారపడి ఉంది. ఉక్కు కండరాలు, ఇనుప నరాలు గల నలుగురు దృఢమైన యువకులు ఈ ప్రపంచాన్ని మార్చేయగలరు అని అన్నారు స్వామి వివేకానంద. దావాగ్నిలా సర్వత్రా వ్యాపించండి. అంతటా శక్తి సామర్థ్యాలను విస్తరింపజేయండి.కర్తవ్యాంగణంలోకి దూకండి అని వారికి ఆయన పిలుపునిచ్చా రు. విభిన్నంగా ఆలోచించండి కొత్త దారుల్లో పయనించండి, సమస్యలను అధిగమించండి, అసాధ్యాన్ని సుసాధ్యం చేయండి అని మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం యువజనులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. ప్రపంచ జనాభాలో 1/6 వంతు మంది యువజనులు ఉన్నారు. వారిని సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు చేయాలనే తలంపుతో ఐక్యరాజ్యసమితి 1985వ సంవత్సరా న్ని అంతర్జాతీయ యువజన సంవత్సరంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా 180 కోట్ల మంది యువజనులు ఉంటే, వారిలో ప్రతి పది మందిలో 9 మంది వర్ధమాన దేశాల్లోనే ఉన్నారు. సుస్థిర అభివృద్ధి సాధించడానికి, భూగోళ పరిరక్షణకు యువశక్తిని సద్వినియోగం చేసుకోవాలని ఐక్యరాజ్యసమితి భావిస్తున్నది. యువశక్తి ప్రాధాన్యం తెలియజెప్పడానికి, అభివృద్ధి కార్యక్రమాల్లో యువత భాగస్వామ్య ఆవశ్యకతను ప్రచారం చేయడానికి ఏటా ఆగస్టు 12న 'అంతర్జాతీయ యువజన దినోత్సవంగా' యునెస్కో ప్రకటించింది. 2000 నుంచి అన్ని దేశాల్లో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొంటున్నారు. భారతదేశం ప్రపచంలోనే అత్యధిక యువజనులు వున్న దేశంగా వర్ధిల్లుతోంది. ప్రస్తుతం దేశంలో 43 కోట్ల మంది యువజనులు వున్నారు. ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు యువజనులుగా వున్నారు. యువజన జనాభా అధి కంగా వున్న 2వ దేశం చైనా, మూడవ దేశం ఇండోనేషియా. 2020 నాటికి భారతదేశం ప్రపంచంలోనే యువజన దేశంగా అవతరించనుంది. అప్పటికి భారతీయుల యువజన సగటు వయసు 29 సంవత్సరాలుగా వుంటుంది. యు వజన జనాభా 46 కోట్ల 40 లక్షలకు చేరుకుంటుంది. జనాభాలో 64 శాతం యువజనులుగా ఉంటారు. భారతదేశం ఈ యువశక్తిని సద్వినియోగం చేసుకొని ఇతోధికంగా అభివృద్ధి చెంది ప్రపంచంలోనే అగ్రగామిగా అవతరించే అవకాశాలు పుష్కలంగా వున్నాం ౹౹. అందుకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలి.

- (నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం)

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

WORLD elephant DAY
August 12th



రక్షించుకుందాం !

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.

ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

రంగులద్దండి



ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
   ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
   సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
   ఎ) కాలేయం బి) చర్మం
   సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
   ఎ) కాలేయం బి) చర్మం
   సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
   ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
   సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
   ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
   ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
   ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
   ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
   ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
    ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
    ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
    ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
    ఎ) థైమస్ బి) కాలేయం
    సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
    ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
    ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
    ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
    సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
    ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
    సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
    ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
    సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
    ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
    సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
    ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
    సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
    ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
    సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
    ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
    సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
    ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
    ఎ) థైమస్ బి) క్లోమం
    సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
    ఎ) క్లోమం బి) కాలేయం
    సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
    ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
    సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
    ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
    సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
    ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
    సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
    ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
    సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
    ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
    సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
    ఎ) గుండె బి) మూత్రపిండం
    సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
    ఎ) క్లోమం బి) కాలేయం
    సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
    ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
    ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
    ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
    సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
    ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
    ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
    సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
    ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
    సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
    ఎ) మస్తిష్కం
    బి) అనుమస్తిష్కం
    సి) హైపోథాలమస్
    డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
    ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
    సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
    ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
    ఎ) వాయుగోణులు బి) క్షయ
    సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
    ఎ) రక్త పీడనం కొలిచేందుకు
    బి) రక్తకణాలను లెక్కించేందుకు
    సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
    డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
    ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
    ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
    ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
    ఎ) అండం బి) నాడీకణం
    సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
    ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
    సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
    ఎ) కాలేయం బి) క్లోమం
    సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
    ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
    ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
    ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
    సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
    ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
    ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
    సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
    ఎ) 360 రోజులు బి) 270 రోజులు
    సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటోమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification


1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్లు మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

స్కాలర్‌షిప్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పిరీయెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

రాష్ట్రంలో 5 వేల 'డిజిటల్ తరగతులు' లక్ష్యం

● తానా పాలకమండలి అధ్యక్షుడు కొండ్రుకుంట చలపతిరావు ● కొండ్రుకుంటను సత్కరించిన స్పీకర్ కోడెల

నరసరావుపేట టౌన్ : రాష్ట్రంలో 5 వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నామని ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) పాలక మండలి అధ్యక్షుడు కొండ్రుకుంట చలపతిరావు తెలిపారు. స్థానిక ఎన్‌జీవో కాలనీలోని తన సోదరుడి ఇంటికి శుక్రవారం వచ్చిన తానా పాలక మండలి అధ్యక్షుడు కొండ్రుకుంట మాట్లాడుతూ ఇప్పటి వరకు 1,650 డిజిటల్ తరగతులకు నిధులు అందజేశామన్నారు. డిజిటల్ తరగతుల కోసం 750 డాలర్లు (సుమారు రూ45 వేలు), అంగన్ వాడీ భవనాలకు రూ.3 లక్షలు అందజేస్తున్నామని, రూ.7 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. 50 అంగన్ వాడీ భవనాలు పూర్తి చేశామని, వెయ్యి పూర్తి చేయాలనేది లక్ష్యమన్నారు. తెలుగు వారి సంస్కృతి, భాష, సంప్రదాయాలు తానా ప్రతిబింబిస్తుందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఇండో అమెరికన్ హాస్పిటల్ సాయంతో క్యాన్సర్ స్క్రీనింగ్, శంకర్ నేత్రాలయం సాయంతో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తానా అధ్యక్షుడు చలపతిరావును స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ నిధులు సద్వినియోగం అవుతాయని నమ్మకం కల్పిస్తే తానా ఎంతైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. పారిశుధ్య పనులకు చలపతిరావు రూ .లక్షలు ఇచ్చారని, సత్తెనపల్లిలో 13 పాఠశాలల డిజిటలైజేషన్‌కు నిధులు, కేంద్రీయ విద్యాలయానికి రూ.2 లక్షలు విరాళం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అమెరికా స్థిరపడిన ఆంధ్రులు కేవలం డబ్బులే కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండ్రుకుంట లక్ష్మి, కొండ్రుకుంట శ్రీనివాసరావు, పూనాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకయ్య నాయుడుకు శుభాకాంక్షలు..

ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎం.వెంకయ్య నాయుడుకు ఏపీ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో పుట్టి ఈ స్థాయికి ఎదిగారని చెప్పారు. రాజ్యసభ చైర్మన్‌గా, భారత ఉపరాష్ట్రపతిగా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



కొండ్రుకుంట చలపతిరావును సత్కరిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల

ఆర్యవైశ్యులకు టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యం

● పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరాంమూర్తి

సత్తెనపల్లి: ఆర్యవైశ్యులకు టీడీపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, 80 శాతం ఆర్యవైశ్యులు టీడీపీలో ఉన్నారని పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం మాజీ కార్యదర్శి జయవరపు శ్రీరాంమూర్తి అన్నారు. పట్టణంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి గృహంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలన్నారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల్లో పేదలకు ఆర్థిక సాయం అందించాలని సీఎం చంద్రబాబును కోరామన్నారు. ప్రతిపక్ష నేత జగన్ రాజకీయ నాయకుడు కాదని, ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతారని ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ కంచుకోట అన్నారు. చిట్టా విజయభాస్కరరెడ్డి కుమారుడి వివాహం శనివారం జరగనున్న నేపథ్యంలో ఆయన ముందుగా వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాస రావు, ఆర్యవైశ్య నేతలు జవ్వాజి రామ్మోహన్‌రావు, దివ్వెల శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, దేవతి శివప్రసాద్ తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న జయవరపు శ్రీరాంమూర్తి, పక్కన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిట్టా

మిరప నారుమళ్లలో ఫైటోప్తిరా ఉధృతి

● లాం శాస్త్రవేత్త టి.విజయలక్ష్మి



తెగులు సోకిన మిరప నారును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గుంటూరు, ఆంధ్రజ్యోతి: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా మిరప నారుమళ్లలో ఫైటోప్తిరా మచ్చ తెగులు ఆశించటంతోపాటు ఉధృతంగా ఉందని లాం శాస్త్రవేత్త టి.విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మేడికొండూరు, అచ్చంపేట మండలాల్లోని మిరపనారుమళ్లను పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణంలో తేమ అధికంగా ఉన్నందున ఈ తెగులు త్వరితగతిన వ్యాప్తి చెంది నారు నష్టపోయే అవకాశం ఉందన్నారు. తెలుగు సోకిన మొక్కల ఆకులపై గోధుమరంగు నీటి మచ్చలు ఏర్పడి క్రమేపీ వ్యాపించి నల్లగా మొక్క కాలిపోయినట్లు ఉండి మొక్కలో ఎదుగుదల ఉండదన్నారు. దీనిని అరికట్టటానికి ముందుగా నీరు పెట్టడం తగ్గించాలి. డైమిథోమేట్ , ఎక్రోబాట్ 1గ్రాము లేదా పినామడాన్, మంకోజెబ్ (సెక్టిన్) 2.5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దీంతో పాటు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నారుమళ్ల తెగులు, కొయనోఫారా ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందని విజయలక్ష్మి పేర్కొన్నారు.

అరటి పండ్లకు పెరిగిన గిరాకీ

● శ్రావణమాసం, పెళ్లిళ్ల సీజన్‌తో డిమాండ్

● ఒక్కొక్క గెల ధర రూ.600 ● రైతుల్లో ఆనందం



కొల్లూరు మార్కెట్‌కు తీసుకొచ్చిన అరటి గెలలు

కొల్లూరు : అరటి గెలలకు డిమాండ్ పెరిగింది. మార్కెట్‌లో ఒక్కొక్క గెల రూ.600 వరకు పలుకుతోంది. అరటికి మంచి ధరలు రావడంతో రైతుల మోములో ఆనందం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతం కొల్లూరు, కొల్లిపర, భట్టిప్రోలు, దుగ్గిరాల మండలాల్లోని లంక భూముల్లో రైతులు అరటి తోటలను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తుంటారు. గత సంవత్సరం అరటి గెలలకు గిరాకీ లేకపోవడంతో ఎక్కువ మంది రైతులు తోటలను తీసివేసి కంద, పసుపు తదితర పంటలను సాగు చేస్తున్నారు. కొంత మంది రైతులు మాత్రమే మొక్క తోటలు సాగు చేపట్టారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఇంకొంత మంది రైతులు అరటి సాగుకు పిలకలు విత్తుకున్నారు. ప్రస్తుతం మొక్క తోటల్లో గెలలు పక్వానికి రావడం, మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా గెలలు రాకపోవడం, దీనికి తోడు శ్రావణ మాసం, పెళ్లిళ్ల సీజన్ కావడంతో అరటి గెలలకు విపరీతమైన డిమాండ్ వచ్చింది. కర్పూర గెలలు సైజు, హస్తాలను బట్టి రూ.450-650 వరకు ధరలు పలుకుతున్నాయి. ఆరు హస్తాల చక్రకేళి గెల సైతం రూ.600 పలుకుతోందని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. గత ఏడాది కలిగిన నష్టాలను అధిగమించవచ్చని మొక్క తోటల నుంచి గెలలు సేకరిస్తున్న రైతులు చెబుతున్నారు. కొల్లూరు, కొల్లిపర ప్రాంతాల్లోని మార్కెట్లకు లంక గ్రామాల నుంచి నిత్యం రైతులు అరటి గెలలను సరఫరా చేస్తుంటారు.గుంటూరు, మంగళగిరి, విజయవాడ పట్టణాల్లో మార్కెట్లకు గెలలు తరలించినా అక్కడ కూడా ఇదే తరహా ధరలు లభిస్తుండటంతో రైతులు తమకు అందుబాటులో ఉన్న మార్కెట్లకు అరటి గెలలు తీసుకుని వచ్చి విక్రయిస్తున్నారు. అరటి గెలల ధరలు ఆశాజనకంగా ఉండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పసుమర్రులో జేసీ శుక్లా పర్యటన



రాజాపేట వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ కృతిక శుక్లా

చిలకలూరిపేట : జిల్లా సంయుక్త కలెక్టర్ కృతిక శుక్లా శుక్రవారం మండలంలోని పసుమర్రు, రాజాపేట గ్రామాలలో పర్యటించారు. పసుమర్రులో షాదీఖానా నిర్మించనున్న ప్రతిపాదిత 18 సెంట్ల స్థలం, రాజాపేటలో ఏపీ గురుకుల పాఠశాల భవన నిర్మాణ ప్రతిపాదిత 5 ఎకరాల స్థలాన్ని ఆమె పరిశీలించారు. సంబంధిత స్థలం కొలతలు, సర్వే నెంబరు తదితర వివరాలు తెలుసుకున్నారు. త్వరలోనే ఆయా నిర్మాణాలకు సదరు భూములను కేటాయించనున్నారు. జేసీ వెంట తహసీల్దార్ వీపీహెచ్ వెంకయ్య, తదితర అధికారులు ఉన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

● జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి రమాదేవి



వసతి గృహ ఆవరణలో మొక్కలు నాటుతున్న రమాదేవి

చిలకలూరిపేట : వసతి గృహ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారిణి ఎం.రమాదేవి సూచించారు. పట్టణంలోని దాసరి కాలనీలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతిగా దక్షిణాదికి చెందిన వెంకయ్యనాయుడు ఎంపికవడం అందరికీ గర్వకారణమన్నారు. వెంకయ్యనాయుడు దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు వివరించారు. వసతి గృహ సంక్షేమ అధికారి కె.రాజాబాబు మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛభారత్‌ను స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ హాస్టళ్లకు కృషి చేయాలని కోరారు. అనంతరం వసతి గృహ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కె.తిరుపతయ్య, సుబ్బారావు, వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ 'వార్డు'లుగా తీర్చిదిద్దాలి

● స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ మేనేజింగ్ డిపార్ట్‌మెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణయ్య



మున్సిపల్ చైర్మన్ రామస్వామి, కమిషనర్ శ్రీనివాసరావులతో మాట్లాడుతున్న డాక్టర్ కృష్ణయ్య

సత్తెనపల్లి : రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ మేనేజింగ్ డిపార్ట్‌మెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణయ్య అన్నారు. మన గ్రామం-మన బాధ్యతలో భాగంగా ఆయన శుక్రవారం సత్తెనపల్లి పురపాలక సంఘానికి విచ్చేశారు. మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, కమిషనర్ బి.శ్రీనివాసరావులతో ఆయన చర్చించారు. పట్టణంలోని 30 వార్డులను స్మార్ట్ వార్డులుగా తీర్చిదిద్దే అంశంపై చర్చించారు. అనంతరం స్మార్ట్ వార్డులకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణయ్య, కమిషనర్, చైర్మన్లు పట్టణంలోని కొన్ని వార్డుల్లో పర్యటించారు. వార్డుల్లో కల్పించాల్సిన మౌలిక వసతులకు సంబంధించి కృష్ణయ్య పలు సూచనలు చేశారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే : సీఐ

పిడుగురాళ్లరూరల్: మద్యం తాగి వాహనం నడిపితే జైలుశిక్ష తప్పదని సీఐ హనుమంతురావు తెలిపారు. పట్టణంలో రెండు రోజులుగా సీఐ హనుమంతరావు, ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 11 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, ఆటోల్లో ఎక్కువమందిని ఎక్కించినా జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. పట్టుబడినవారిని కోర్టులో హాజరుపరచగా, వారిలో మొదిలి గిరి, ఎ.మన్నెయ్య, కోట్ల రామాంజనేయులు, ఎం.నాగరాజు, మహ్మద్ ఖాశింపీరా, ఎన్.శ్రీనివాసరావు, బండ్ల లక్ష్మణరావులను ఐదు రోజుల రిమాండ్‌కు తరలించారు. మిగిలినవారికి జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ సామాజిక వర్గ నేతలు, పార్టీ శ్రేణులు ↔ దాచేపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న దళిత నాయకులు



దళితుల అభ్యున్నతికి యరపతినేని కృషి

టీడీపీ నేతలు, దళిత నాయకులు

పిడుగురాళ్లటౌన్: గురజాల నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబాన్ని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదుకుంటున్నారని పార్టీ నేతలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ అధికార ప్రతినిధి చింతలపూడి రాంమూర్తి, మండల కన్వీనర్ మేకల సాంబశివరావు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పాలెపోగు వరప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని ప్రతి గ్రామంలోనూ చర్చిలు, కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటుతో పాటు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి యరపతినేని సాయమందించడం అభినందనీయమన్నారు. తుమ్మలచెరువు గ్రామవాసి గాలి మాణిక్యరావు కుటుంబసభ్యులతో కలిసి ఆయన భోజనం చేయడం దళిత వర్గాలు మర్చిపోలేరన్నారు. ప్రతి దళిత కుటుంబం యరపతినేని వెన్నంటే ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాలెపోగు నాగార్జున, కోడిరెక్కల రమణ, ముండ్రా నరసింహారావు, రామిరెడ్డి శ్రీహరి, మైలా సాగర్‌రాజు, ఏపూరి లాజర్, తదితరులున్నారు.

దాచేపల్లి: ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చాపకూటి సిద్ధాంతాన్ని అమలుచేసిన పల్నాటి బ్రహ్మనాయుడిని గుర్తుకుతెచ్చారని దళిత నాయకులు అన్నారు. శుక్రవారం దాచేపల్లిలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళి అర్పించారు. తొలుత దాచేపల్లి, నారాయణపురం జంట గ్రామాల్లోని దళితుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ జెండాను మోసిన, పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువుకు చెందిన గాలి మాణిక్యారావు కుటుంబానికి ఆయన భోజనం పెట్టి, 50వేలు ఆర్థిక సహాయం చేయడం మరచిపోలేమన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు రుణాల మంజూరు, ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్ల ఏర్పాటు, భూమిలేని వారికి పొలాలు, ఇళ్ల స్థలాల మంజూరు, ఎస్సీ రైతులకు విద్యుత్ మోటార్ల పంపిణీ తదితరాలు దళితులపై యరపతినేనికి ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. సమావేశంలో జిల్లా సాంస్కృతిక విభాగం నాయకులకు చిలుముల దుర్గారావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి వట్టెపు మరియదాసు, వెల్పుల ముత్తయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పొతుల కనకరాజు, సర్పంచ్ వినుకొండ మాణిక్యారావు, శ్రీపతి ప్రసాదరావు, బండ్లా ప్రభుదాసు, వినుకొండ మోషే, బొల్లంపల్లి మోహానరావు, కొటా రమేష్, వట్టెపు నర్సయ్య, వట్టెపు తిమోతి తదితరులు పాల్గొన్నారు.

'భూకబ్జాదారుల నుంచి దళితులను కాపాడండి'

దాచేపల్లి: ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న దళితులను అక్కడి నుంచి తరిమివేయాలనే కబ్జాదారుల నుంచి కాపాడాలని దళిత బహుజన మైనార్టీ భూ సాధన సమితి అధ్యక్షుడు మోమిన్ సైదల్లి శుక్రవారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తూర్పుగోదావరి జిల్లా ఆనూరు గ్రామంలో మూడు ఎకరాల్లో 110 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. వాళ్లంతా 18 సంవత్సరాల నుంచి అక్కడే ఉంటున్నారని తెలిపారు. అయితే, కొంత మంది వ్యక్తులు ప్రజాప్రతినిధులను అడ్డుగా పెట్టుకొని వారి భూములను కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి దళితులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

గోవిందాపురం స్కీమ్‌కు మోటార్లు సిద్ధం

పిడుగురాళ్లటౌన్: గోవిందాపురం నుంచి పిడుగురాళ్ల పట్టణానికి మంచినీరందించే పథకం లోపభూయిష్టంగా ఉంది. కాంట్రాక్టర్ అస్తవ్యస్తంగా పనులు చేయడంతో పట్టణ ప్రజలు చుక్కనీటికి నోచుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి తొలివిడతగా రూ.62లక్షలు మంజూరు చేయించారు. వీటితో 30హెచ్‌పీ విద్యుత్ హెవీ మోటర్లు బిగించి, నీటి సరఫరా చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎస్‌వీఎస్ పవర్ ప్రాజెక్టు పనులు దక్కించుకుంది. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆ ప్రాజెక్టుకు సంబంధించి ఒప్పంద పత్రాలను కమిషనర్ శివరామిరెడ్డి కాంట్రాక్టు పొందిన సంస్థ ప్రతినిధులకు అందజేశారు. సోమవారం మోటర్లు బిగించి, మరో వారంలోగా నీటి సరఫరాకు ట్రయల్ రన్‌ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భవనాశి యల్లారావు, మున్సిపల్ డీఈ సుభాని తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

● సాంకేతిక మరమతుల నిమిత్తం శనివారం దాచేపల్లి మండలంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏడీఈ మొతుకు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ముడు గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

'బాల్యవివాహాలు చేస్తే చర్యలు'

బెల్లంకొండ: బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ సీడీపీవో ఇందిరా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చంద్రాజుపాలెంలో రెవెన్యూ, పోలీసు, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ప్రజలకు బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన తరువాత ఆడపిల్లలకు, 21 సంవత్సరాలు నిండిన తరువాత మగపిల్లలకు పెళ్లి చేయాలని సూచించారు. అలాకాకుండా చిన్నవయస్సులోనే వివాహం చేస్తే రెండేళ్లు కఠినమైన జైలుశిక్ష, రూ.2లక్షల జరిమానా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మున్ని, రమాదేవి, అంగన్‌వాడీ ఆయాలు, గ్రామస్థులు తదితరులున్నారు.

టీడీపీ నాయకులకు శిక్షణ

బెల్లంకొండ: మండలంలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వర్ల వెంకటేశ్వర్లు, మరికొంత మంది టీడీపీ నాయకులు పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న కందుకూరి శిక్షణ కార్యక్రమానికి తరలివెళ్లారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి బెల్లంకొండ మండలం నుంచి పార్టీ గ్రామ అధ్యక్షుడు, టీడీపీ నాయకులు వెళ్లారు. ప్రభుత్వ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామస్థాయిలో ప్రజలకు వివరించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

మతిభ్రమించి మాట్లాడుతున్న జగన్ : వెన్నా

బెల్లంకొండ: వైఎస్ జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని టీడీపీ రాష్ట్ర నాయకుడు వెన్నా సాంబశివరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, కర్నూలులో జరిగిన బహిరంగ సభలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఉరిశిక్షవేసినా తప్పు లేదనడం పద్ధతి కాదన్నారు. వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కూడబెట్టుకున్న జగన్‌కు త్వరలోనే ఉరిశిక్ష పడుతుందన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని వెన్నా పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచటం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచస్థాయి సంస్థలు ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి బాబు చేసిన కృషేనని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని వెన్నా తెలిపారు. సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్‌షరీఫ్, తెలుగుయువత మండల అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, ప్రధాన కార్యదర్శి కొండయ్య, టీడీపీ సీనియర్ నాయకులు బాజి, కొండలు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రహీం, సుబ్బయ్య, వెన్నా సీతారామిరెడ్డి, వెన్నా వెంకట రెడ్డి, బెల్లంకొండ వైస్ సర్పంచ్ సయ్యద్ జాని, డిసిందర్‌రెడ్డి, అక్కల వెంకట్రామిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి, తదితరులు

చెట్లు ప్రగతికి మెట్లు

● మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఆనందరావు

మాచవరం: చెట్లు ప్రగతికి మెట్లని, వాటి వలన మానవాళికి అనేక ఉపయోగాలున్నాయని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిడుగురాళ్ల మార్కెట్ యార్డు డైరెక్టర్ ఏసుపొంగు ఆనందరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వేమవరంలో ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 400ల మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని రక్షించుకొని వాటి ద్వారా వచ్చే ఫలితాలను మనం ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పొలగాని శివ, గోళ్ల గంగాధర్, వెలుగు సభ్యుడు కుడుం రమేష్ తదితరులున్నారు.

పందుల పట్టివేత

పిడుగురాళ్లటౌన్: పురపాలక సంఘ పరిధిలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులను పట్టుకునే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఇందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సిబ్బంది గాంధీనగర్, జానపాడు రోడ్లలో సంచరిస్తున్న 15 పందులను వలవేసి, పట్టుకొని ప్రత్యేక వాహనంలో ఎక్కించారని కమిషనర్ శివరామిరెడ్డి తెలిపారు. మరికొన్ని రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పట్టుకున్న పందులను దూర ప్రాంతాల్లో వదిలేస్తారని తెలిపారు. పట్టణంలో విచ్చలవిడిగా పందులు సంచరించడం వల్ల వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశముందని, అందుకే వాటిని నివారించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్లు కమిషనర్ తెలిపారు.

సినిమా గైడ్

అశ్వని డీలక్స్ : జయజానకినాయక
జయలక్ష్మీ : నేనే రాజు నేనే మంత్రి
గంగామహల్ : లై

పిడుగురాళ్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 20, పచ్చిమిర్చి: 35, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6, ఆకు కూర కట్ట: 5.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

అమలుకాని వివాహ నమోదు చట్టం

• జిస్ట్రేషన్లలో అలసత్వం • ప్రచారం లోపం

• అవసరమైన రికార్డులు అందుబాటులో లేవంటున్న పంచాయతీలు

పిడుగురాళ్లటౌన్: గ్రామ పంచాయతీల్లో వివాహాల రిజిస్ట్రేషన్ అమలు కావడం లేదు. చట్టం అమల్లో కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామస్థాయిలో జరిగిన వివాహాలు ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నమోదుచేసుకుంటే నిర్ణీత కాలవ్యవధిలో పెళ్లి ధ్రువీకరణ పత్రాన్ని కార్యదర్శులు అందించాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదు.

వివాహ నమోదుపై 2002లో చట్టం వచ్చింది. జీవో నెంబర్ 193 ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో జరిగిన వివాహాలను ఆయా కార్యదర్శులు రిజిస్ట్రేషన్ చేయాలి. ఇప్పటి వరకు ఈ చట్టంలో కులమతాల ప్రాతిపదికన కొన్ని మినహాయింపులుండేవి. 2012లో గ్రామస్థాయిలో నమోదు చేసుకున్న ఏ మతం, కులానికి చెందినవారికైనా ఈ చట్టం వర్తించేలా ప్రభుత్వం విధివిధానాలు రూపొందించింది. వివాహనమోదుపై ప్రజలకు అవగాహన కల్పిండంలో కార్యదర్శులు అలసత్వం వహిస్తున్నారని చెప్పవచ్చు.



జానపాడు పంచాయతీ కార్యాలయం

దరఖాస్తు ఇలా..

వివాహం చేసుకునే వారు పంచాయతీ కార్యదర్శికి ముందస్తుగా సమాచారం అందించి, దరఖాస్తు చేసుకోవాలి. లేదా వివాహం జరిగిన నెలలోపు దరఖాస్తు చేసుకోవాలి. అప్పుడు ఆయన దరఖాస్తును పరిశీలించి, వివాహం జరిగినట్లు నిర్ధారించుకున్న తర్వాత వారికి ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. నెల దాటిన తర్వాత దరఖాస్తు చేసుకుంటే వంద రూపాయలు రుసుం చెల్లించాల్సి ఉంది.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేయించుకున్నా



మే నెలలో వివాహం అయింది. పంచాయతీలో సర్టిఫికెట్ పొందేందుకు ప్రయత్నించినా సాధ్యం కాకపోవంతో మూడు నెలల అనంతరం పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, ధ్రువీకరణపత్రం పొందాను. దీని కోసం దంపతులిద్దరూ, ముగ్గురు సాక్ష్యులను తీసుకుని వెళ్లడం కొంత ఇబ్బందయింది.

- బండ్ల సదాశివరావు, జానపాడువాసి

ఒక్కటి కూడా నమోదు కాలేదు



పిడుగురాళ్ల మండలంలో 2012 నుంచి ఇప్పటివరకు ఒక్క వివాహం నమోదు కాలేదు. 14 పంచాయతీల్లోనూ ఒక్క దరఖాస్తయినా అందలేదు. పెళ్లి చేసుకున్నవారు దరఖాస్తు చేసుకుంటే నిర్ధారించి, ధ్రువీకరణ పత్రం ఇస్తాం.

- ఈవోపీఆర్డీ స్వామినాయక్

రికార్డులు అందుబాటులో లేవు

గ్రామ పంచాయతీలో వివాహాలు నమోదు చేసేందుకు కావాల్సిన రికార్డులు అందుబాటులో లేవు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియపరిచాం. వివాహాల నమోదుకు కొంత మంది యువత తమను సంప్రదిస్తున్నారు.

- శ్యామ్‌సుందర్, జానపాడు పంచాయతీ కార్యదర్శి

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

• ఎంపీపీ చంద్రమ్మ

పిడుగురాళ్లటౌన్: భావి తరాలకు ఎందరో మేధావులను అందించే అవకాశం ఒక్క ఉపాధ్యాయులకు ఉందని ఎంపీపీ చింతలపూడి చంద్రమ్మ తెలిపారు. జానపాడు హైస్కూల్ నుంచి బదిలీపై వెళ్తున్న 11 మంది ఉపాధ్యాయుల వీడ్కోలు సభ శుక్రవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రమ్మ, డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, సమాజంలో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తి ద్వారా ఎందరో విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సీతరామయ్య, హెచ్‌ఎం నరసింహారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఏసు, ఉపాధ్యాయులు విజయసారథి, కృష్ణమూర్తి, బాజి, సత్యనారాయణ, రాజా, శ్రీనివాస్, లక్ష్మయ్య, కొండలు, రమణానాయక్, స్వరూప, గఫూర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

‘గ్రామ విత్తనోత్పత్తి’ పథకం ప్రయోజనకరం

• బాపట్ల ఏడీఏ శివకుమారి

మాచవరం: గ్రామ విత్తనోత్పత్తి పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని బాపట్ల ఏడీఏ శివకుమారి రైతులకు సూచించారు. మండలంలోని పిల్లుట్ల పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రైతులకు ఈ పథకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా నకిలీ విత్తనాలను అరికట్టవచ్చునని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించవచ్చునన్నారు. కందిసాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. విత్తన శుద్ధి వల్ల కలిగే ఉపయోగాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఏడీఏ రామాంజనేయులు, ఏవో కృష్ణయ్య, ఏఈవోలు మణికంఠ, యాకోబు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

పెట్టుబడులు తగ్గించి దిగుబడి పెంచాలి

• ఏవో శ్రీధర్‌రెడ్డి

రాజుపాలెం: రైతులు పెట్టుబడులను తగ్గించుకొని దిగుబడులను పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని ఏవో శ్రీధర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని చౌటపాపాయపాలెం గ్రామంలో వాటర్‌సెక్టార్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు కింద 130 ఎకరాల పత్తి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన రైతులకు రసాయనిక మందులు, లింగాకర్షక బుట్టలు, సూక్ష్మపోషకాలు అందజేసి, వాటి ఉపయోగం, వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమణపార్వతమ్మ వెంకటేశ్వర్లు, ఎంపీఈవో జ్యోతి, భవాని, చంద్రశేఖర్, కీర్తి పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులు పాటించాలి

• ఏవో పాపకుమారి

బెల్లంకొండ: ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయాలని ఏవో పాపకుమారి తెలిపారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ తాగునీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కందిపాడు గ్రామంలో పత్తిపొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పొలాల్లో చేపట్టే సంరక్షణ చర్యలను వివరించారు. లింగాకర్షక బుట్టలు, పసుపురంగు జిగురు పట్టలు, రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో రాంమ్మోహన్, రైతులు పాల్గొన్నారు.

కంది విత్తనాల పంపిణీ

దాచేపల్లి: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కొత్తూరులో విత్తనాలకు ఉపయోగించే కందులను పంపిణీ చేశారు. వ్యవశాయ శాఖ సహాయ సంచాలకురాలు శివకుమారి రైతులతో మాట్లాడుతూ, ప్రభుత్వం అందజేస్తున్న విత్తనాలు మూడేళ్ల వరకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. గ్రామంలో తొలి విడతగా 25 ఎకరాలకు విత్తనాలు అందజేశారు. ఎంపీటీసీ బాబులనాయక్, ఏవో రాజవరపు వెంకటేశ్వర్లు హాజరయ్యారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

కొమ్మాలపాటి

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న పాపాయపాలెం టీడీపీ నాయకులు



బెల్లంకొండ: మండలంలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని పాపాయపాలెం గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర నాయకుడు అన్నపరెడ్డి నర్సిరెడ్డి, మరికొంత మంది నాయకులు శుక్రవారం పెదకూరపాడు ఎమ్మెల్యే శీధర్‌ను గుంటూరులోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు గ్రామాభివృద్ధికి కృషిచేయాలని, శ్మశానవాటిక, రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీధర్ తన నిధులతో శ్మశానవాటిక, సీసీ రోడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, బెల్లంకొండ మండలం నిరుపేదల మండలమని, అన్ని గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకొని, పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పాపాయపాలెం సర్పంచ్ బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటాయపాలెం ఎంపీటీసీ మేళం భాస్కరరావు, మాజీ సర్పంచ్ శ్రీరాంమూర్తి, టీడీపీ నాయకులు ఉన్నారు.

నంది విగ్రహ పునః ప్రతిష్ఠ



గ్రామంలోని గంటల రామలింగేశ్వరాలయంలో శుక్రవారం ఎనిమిది అడుగుల పొడవు, నాలుగు అడుగుల ఎత్తులో ఉన్న నందీశ్వరుడి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించారు. వేదపండితులు మల్లికార్జునశాస్త్రి, గౌరవరపు సురేష్‌ల వేదపఠనం మధ్య గ్రామానికి చెందిన కాశీరామిరెడ్డి దంపతులు గణపతి, శాంతి హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, షేక్ జాకీర్‌హుస్సేన్, దేవళ్ల వీరస్వామి, వెంకటరెడ్డి, బీరవల్లి శౌరిరెడ్డి, కాసర్ల నరసింహారెడ్డి పాల్గొన్నారు. **- తంగెడ (దాచేపల్లి)**

చంద్రన్నబీమా నగదు అందజేత

మాచవరం: వేమవరం గ్రామంలో బాధిత కుటుంబానికి శుక్రవారం చంద్రన్నబీమా నగదు అందజేశారు. గ్రామానికి చెందిన కంబాల నరసింహారావు అనారోగ్యంతో మృతిచెందారు. మట్టిఖర్చుల నిమిత్తం ఆయన భార్య లక్ష్మికి రూ.5వేలు అందజేశారు. మిగిలిన రూ.25వేలను ఆమె బ్యాంకు అంకౌంట్‌లో జమచేయనున్నట్టు బీమా మిత్ర రాధ తెలిపారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆనందరావు, జన్మభూమి కమిటీ సభ్యుడు శివ, వెలుగు సభ్యుడు రమేష్, తదితరులున్నారు.

16 నుంచి రెవెన్యూ గ్రామసభలు : తహసీల్దారు

మాచవరం: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16 నుంచి 30 తేదీ వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు ఫణీంద్రబాబు శుక్రవారం తెలిపారు. 16న ఆకురాజుపాల్లి, 17న చెన్నాయపాలెం, 18న తాడుట్ల, 19 పిన్నెల్లి, 22పిల్లుట్ల, 23 మాచవరం, 24 మల్లవోలు, 29 వేమవరం, 30 శ్రీరుక్మిణిపురంలో ఉదయం గం.9 నుంచి మధ్యాహ్నం గం.2ల వరకు ఇవి జరుగుతాయన్నారు. రైతులు వారి సమస్యలను అర్జీల రూపంలో అందజేయవచ్చునని తెలిపారు.

మద్యం తాగి వాహనం నడుపుతున్న ముగ్గురిపై కేసు: మద్యం తాగి వాహనం నడుపుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జగదీష్ శుక్రవారం తెలిపారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పిడుగురాళ్ల-కొండమోడు సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుపడ్డారు. వారిపై కేసు నమోదు చేసి, పిడుగురాళ్ల కోర్టులో హాజరుపరచగా, నాలుగు రోజులు జైలుశిక్ష విధించారని ఎస్ఐ తెలిపారు.

జనం మెచ్చేలా పనిచేయాలి : యరపతినేని

పిడుగురాళ్లటౌన్: పురపాలక సంఘం పరిధిలో ప్రతి కౌన్సిలర్ ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకోవడంతోపాటు వాటి పరిష్కార మార్గాన్ని కొనుగొన్నప్పుడే ఓటరు నాడి పట్టవచ్చని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూచించారు. గురువారం రాత్రి పార్టీ కార్యాలయంలో ఆయన కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మునుపటిలా కాకుండా ఒక్కొక్క కౌన్సిలర్‌ను విడివిడిగా గదిలోకి పిలిచి వార్డుల్లో చేయాల్సిన, చేపట్టాల్సిన పని వివరాలతో పాటు కౌన్సిలర్‌కు ఉన్న మైనస్‌లు వివరించారు. వాటిని సమన్వయంతో సరి చేసుకొని వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధమవ్వాలని ఆదేశించారు. అభివృద్ధికి నిధుల లోటు లేదని రూ.14కోట్లతో 30వార్డుల్లో సిమెంట్‌రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారయ్యాయని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వీర్ల అంకమ్మకి లక్ష గాజులార్చన



స్థానిక వీర్ల అంకమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి లక్ష గాజులతో పూజ చేశారు. గణపతి హోమం నిర్వహించారు. పిడుగురాళ్ల మార్కెట్ యార్డు చైర్మన్ మునగా నిమ్మయ్య దంపతులు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు. ఈ నెలంతా చండీ హోమం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యలమల నరేష్ తెలిపారు. పెదగార్లపాడులో అంకాళమ్మకు జలబిందెలతో అభిషేకం చేశారు. తొలుత గ్రామంలోని బొడ్రాయికి నీళ్ళుపోసి, పసుపు కుంకమతో అలంకరించారు. పసుపు, కుంకమలు కలిపిన నీటితో ప్రతి ఇంటి నుంచి మహిళలు బయలుదేరి ఆలయానికి చేరుకున్నారు. **(దాచేపల్లి)**

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదవులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చి పుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతములకోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్: 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజూ), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

టీవీ నంది పురస్కారాల జ్యూరీ కమిటీలో హేమలత



ఆంధ్రజ్యోతి, గుంటూరు: రాష్ట్ర ప్రభుత్వం నంది పురస్కారాల విజేతలను ఎంపిక చేసేందుకు నియమించిన 2016 టీవీ నందులకమిటీలో సభ్యులుగా గుంటూరు నగరానికి చెందిన వీరగంధం హేమలతను నియమించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2016 టీవీ నంది పురస్కారాల కమిటీలో జ్యూరీ మెంబర్‌గా నియమించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి ప్రోత్సహించిన నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు రాయపాటి సాంబశివరావు, గుంటూరు పశ్చిమ శాసన సభ్యుడు మోదుగుల వేణుగోపాలరెడ్డికి ఈ సందర్భంగా హేమలత కృతజ్ఞతలు తెలిపారు.

36 మండలాల్లో 6.6 మి.మీ. వర్షపాతం

● బొల్లాపల్లిలో అధికం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో శుక్రవారం ఉదయం 8 గంటల వరకు 36మండలాల్లో 6.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. బొల్లాపల్లి మండలంలో అధికంగా 52.6 మి.మీ., తక్కువగా పెదకాకాని, రెంటచింతల మండలాల్లో 0.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 11 తేదీ ఉదయం 8 గంటల వరకు 48.4 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 61.6 మిల్లీమీటర్లు కురిసి 27 శాతం ఎక్కువగా ఉంది. తాడేపల్లి, గుంటూరు, దుర్గి, మాచవరం, ప్రత్తిపాడు, భట్టిప్రోలు, కాకుమాను, కొల్లూరు, నూజెండ్ల, వెల్దుర్తి మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా రొంపిచర్ల మండలంలో 108 శాతం వర్షపాతం నమోదైంది.

ఆర్టీసీ ఏసీ బస్సుల్లోనూ వృద్ధులకు రాయితీ

గుంటూరు: వృద్ధులకు శుభవార్త. ఇప్పటివరకు ఆర్టీసీ సాధారణ బస్సులకు మాత్రమే పరిమితమైన రాయితీ ఇకపై ఏసీ బస్సుల్లోనూ వర్తించనున్నది. ఈ మేరకు వృద్ధులకు ఏసీ బస్సుల్లోనూ రాయితీ వర్తింపజేస్తూ ప్రభుత్వం శుక్రవారం తాజా ఉత్తర్వులు జారీచేసింది. తద్వారా జిల్లా వ్యాప్తంగానున్న వృద్ధులు ఆర్టీసీ ఏసీ సర్వీసుల్లోనూ టికెట్ చార్జీపై రాయితీ పొందనున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో 60 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులకు టికెట్ చార్జీలో 25 శాతం రాయితీ కల్పిస్తున్నారు. ఆర్టీసీ సర్వీసులైన తెలుగు వెలుగు, ఎక్స్‌ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సుల వరకు మాత్రమే సీనియర్ సిటిజన్లకు రాయితీ కల్పించారు. ఇకపై ఏసీ బస్సుల్లోనూ రాయితీ వర్తింప చేయనున్నారు. వృద్ధులు తమ ఆధార్ కార్డును లేదా సీనియర్ సిటిజన్ గుర్తింపు కార్డులను చూపాల్సి ఉంటుంది. గుర్తింపు కార్డు ఆధారంగా వృద్ధులకు టికెట్ చార్జీలో 25 శాతం రాయితీ పొందనున్నారు.

నేడు అంబేద్కర్ పురస్కారాల ప్రదానం

తెనాలి కల్చరల్ : స్థానిక టీటీ రోడ్డులోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్, ఎన్టీఆర్ వేదికపై శనివారం మధ్యాహ్నం 12 గంటలకు అంబేద్కర్ పురస్కారాల ప్రదానోత్సవం జరుగుతుంది. ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.రామారావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, మంత్రులు కామినేని శ్రీనివాస్, కె.ఎస్.జవహర్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, దూరదర్శన్ డైరెక్టర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొంటారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రజ్వలిత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కళాకారుడు వడ్లమూడి సూర్యప్రకాశరావు సంస్మరణ సభ సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమవుతుంది. హార్మోనిస్టులకు పురస్కార ప్రదానం, తెనాలి మహానందీశ్వర నాట్యమండలి కళాకారులు భక్తచింతామణి పూర్తి నాటక ప్రదర్శనలు జరుగుతాయి. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి


బ్రాయిలర్ బర్డ్	83.00,90.00,100.00
చికెన్ విత్ స్కిన్	160.00
చికెన్ స్కిన్‌లెస్	170.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	78.00
రిటైల్ లైవ్	92.00
విత్‌స్కిన్	129.00
స్కిన్‌లెస్	152.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు : జిల్లాలో శనివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 33 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 27 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 34-26, తెనాలి 33-27, మాచర్ల 32-25, బాపట్ల 34-27, నరసరావుపేట 33-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శనివారం రాత్రి బయలుదేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 99590 61597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 29, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 18, 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ- ఇంద్ర (ఏసీ)- 13, 9.45- గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర(ఏసీ)- 0, 8.30 - గుంటూరు -చెన్నై - సూపర్ లగ్జరీ - 31 ఖాళీలు ఉన్నాయి.

సాగర్‌లో 500.40 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం శుక్రవారం నాటికి 500.40 అడుగులు ఉంది. ఇది 115.94 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 375 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 463 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 463 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 778.10 అడుగులు ఉంది. ఇది 19.65 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 2.10 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 2.10 టిఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయీజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3622 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 3622 క్యూసెక్కుల నీరు శుక్రవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద ప్రస్తుతం 9.7 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 140 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 597 క్యూసెక్కుల నీరు, పశ్చిమకాల్వకు 352 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 405 క్యూసెక్కుల నీరు, రేపల్లెకాల్వకు 988 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 800 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

573 బస్తాల పసుపు విక్రయాలు

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో శుక్రవారం ఈ-నామ్‌ద్వారా 573 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 1600, గరిష్ఠ ధర రూ. 7141, మోడల్ ధర రూ. 6850 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 2509, గరిష్ఠ ధర రూ. 7175, మోడల్ ధర రూ. 7175 పలికింది.

40,509 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి శుక్రవారం 39,356 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 40,509 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 22,792 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో శుక్రవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర్ కనిష్ఠంగా రూ. 1,800, గరిష్ఠంగా రూ. 8,600, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,000, రూ. 11,400, తెల్లకాయలు రూ. 700, రూ. 5,700, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,300, రూ. 8,800, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 2,500, రూ. 12,300, ఏసీ తెల్లకాయలు రూ. 2,000, రూ. 5,500 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో శుక్రవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ 500 నుంచి 550, పండుకాయ, సన్న రకం రూ.300 నుంచి 400 ధరలు పలికాయి.

రైతు సేవలో.. రెవెన్యూ

- భూ వివాదాలు పరిష్కరించే దిశగా ప్రణాళికలు
- పదిహేను రోజుల పాటు గ్రామసభల నిర్వహణ
- నిత్యం ఏదో ఒక గ్రామంలో సభకు కలెక్టర్, జేసీ హాజరు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సేవలో - రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నది. పదిహేను రోజుల పాటు గ్రామ సభల నిర్వహణకు ఆర్‌డీవోలు, తహ సీల్దార్లకు ఆదేశాలు జారీ చేసింది. నిత్యం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామసభలను నిర్వహిం చేందుకు వీలుగా షెడ్యూల్ రూపొందిం చుకొని తహసీల్దార్లు కలెక్టరేట్‌కు నివేదిం చాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ షెడ్యూ ల్ ఆధారంగా నిత్యం ఏదో ఒక గ్రామంలో జరిగే సభకు కలెక్టర్ లేదా జేసీ హాజరయ్యే అవకాశం ఉంది. భూములకు సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలను వివరించి రైతులతో గ్రామసభల్లో అర్జీలు పెట్టిస్తారని అధికారవర్గాలు తెలిపాయి. రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్‌ని స్పెషల్ డ్రైవ్ పద్ధతిలో నిర్వహించి పెండింగ్ భూ వివాదాలను పరిష్కరించేందుకు రైతు సేవ లో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించాలని సీసీఎల్‌ఏ ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభల్లో మీ భూమి వెబ్‌సైట్‌లో ఎవరి భూములు వారు తెలుసుకునే విధానాన్ని తెలియజేస్తారు. మీ భూమి రికార్డులలో ఏవైనా తప్పులుంటే వాటి సవరణల కోసం గ్రామసభల్లో దరఖాస్తు చేయిస్తారు. దరఖాస్తు ఫారంలను గ్రామ రెవెన్యూ అధికారి వద్ద అందుబాటులో ఉంచుతారు. తప్పులు లేని ఆన్‌లైన్ ఆర్‌వోఆర్-1బీ కోసం పట్టాదారులందరూ గ్రామసభలకు హాజరు కావాల్సి ఉంటుంది. గ్రామసభల్లో ఆన్‌లైన్‌లోనే రైతులు తమ ఖాతా వివరాలను పరిశీలించుకోవచ్చు. పట్టాదారు ఫోన్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్, ఆధార్ నెంబర్‌లను గ్రామసభల్లో ఇవ్వాలి. కొత్త పట్టాదారు పాసుబుక్ కోసం మీ సేవ సెంటర్‌లో దరఖాస్తు చేయిస్తారు. చుక్కల భూముల క్రమబద్ధీకరణ కోసం ఫారం-3లో అర్జీ పెట్టిస్తా రు. జీవో ఎంఎస్ నెంబర్ 135 ప్రకారం 100 చదరపు గజాల లోపు నిరభ్యంతర ఆక్రమణలను ఉచితంగా క్రమబద్ధీకరించుకునేందుకు మీసేవలో దరఖాస్తు చేయిస్తారు. పావుగంట వ్యవధిలో ఈ-పట్టాదారు పాసుబుక్ ఎలా తీసుకోవాలనే దానిపై అవగాహన కలిగిస్తారు. 22(ఏ) రిజిస్ట్రేషన్ల నిషేధిత భూముల జాబితాలో మార్పుల కోసం అర్జీలు చేసుకునే అవకాశం కూడా కల్పిస్తారు. ప్రజా సాధికార సర్వేలో చేర్చిన కుటుంబసభ్యులను సర్వే చేసేందుకు సంప్రదించవచ్చు.

మండల స్థాయి బృందం బాధ్యతలు

ఉప తహసీల్దార్, ఏఎస్‌వో, వీఆర్‌వోతో మండల స్థాయి బృందం ఉంటుంది. ఈ బృందం అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం గ్రామాల వారీగా చెక్‌లిస్టుని రూ పొందిస్తుంది. బేసిక్ రికార్డులు, వెబ్‌ల్యాండ్ డేటాని పోల్చి చూసి ఎఫ్‌సీవోకు సంబంధించి అన్ని సర్వే నెంబర్‌లు, ఫెయి ర్ అడంగల్ వెబ్ ల్యాండ్‌లోకి వచ్చేలా చూస్తారు. నకిలీ, దొంగ సర్వే నెంబర్లను తొలగిస్తారు. భూ సేకరణకు సం బంధించి అన్ని సబ్ డివిజన్‌లు, భూకేటాయింపులను వెబ్ ల్యాండ్‌లోకి చేరుస్తారు. 22(ఏ) ప్రకారం ప్రభుత్వ, అసైన్డ్ ల్యాండ్‌లను అప్‌డేట్ చేస్తారు. గ్రామసభ నిర్వ హణ పూర్తి అయిన తర్వాత నివే దికను ప్రభుత్వానికి అందజే స్తుంది.

మండల క్షేత్ర బృందం

తహసీల్దార్, సర్వేయర్, వీఆర్‌వో, కంప్యూటర్ ఆపరేటర్‌తో మండల క్షేత్ర బృందం ఉంటుంది. ఈ బృందం గ్రామసభల్లో పాల్గొంటుంది. గ్రామసభ నిర్వ హణకు ముందు విస్తృత ప్రచారం నిర్వహిస్తుంది. గతంలో డిజిటల్ సంతకం కాని రికార్డులను పరిశీలించి అన్నీ సవ్యంగా ఉంటే సంతకం చేస్తుంది. ఒకవేళ సం తకం చేయడానికి వీలు కాకపోతే ఆయా కారణాలను అప్‌లోడ్ చేస్తుంది. నాట్లు వేసే సీజన్, విత్తనాలు, ఎరువుల పంపిణీ దృష్ట్యా ఆధార్, మొబైల్ నెంబర్లను వెబ్‌ల్యాండ్‌లో అప్‌డేట్ చేస్తుంది. మీ-సేవ, మీ-భూమి, మీ-కోసం ద్వారా అందిన అర్జీలను పరిష్కరిస్తుంది. నోషనల్ ఖాతాలను అప్‌డేట్ చేసి కౌలుదారులకు రుణ అర్హత కార్డులను పంపిణీ చేస్తుంది. గ్రామసభ నిర్వ హణకు ముందు స్థానిక ప్రజాప్రతినిధులు, వృద్ధులు, రై తు సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి వా రి సలహాలు, సూచనలు స్వీకరిస్తుంది. గ్రామసభ సందర్భంగా వీఆర్‌వో అడంగల్‌ని చదివి వినిపిస్తారు. మీ-కోసం వెబ్‌సైట్‌లో అప్లికేషన్లను అప్‌లోడ్ చేసేందుకు కంప్యూటర్ ఆపరేటర్‌ని ల్యాప్‌టాప్‌తో అందుబాటులో ఉంచుతారు.

గ్రామసభకు తీసుకొచ్చే రికార్డులు

గ్రామసభ జరిగే ప్రదేశానికి రెవెన్యూ అధికారులు గ్రామ మ్యాప్, ఆర్ ఎస్‌ఆర్/ఎండీఆర్, ఫెయిర్ అడంగల్, ఎఫ్‌ఎంబీ, వెబ్‌ల్యాండ్ అడంగల్, ఆర్ వోఆర్-1బీ, 22ఏ జాబితా, మీ-సేవ, మీ-భూమి, మీ-కోసం ద్వారా అందిన అర్జీలు, గ్రామ విస్తీర్ణం, పట్టాదారుల సంఖ్య, ఖాతాదారుల వివరాలు తీసుకొస్తారు. వాటిని అందుబాటులో ఉంచి గ్రామసభ నిర్వహిస్తారు. గ్రామ సభల పర్యవేక్షణకు నియోజకవర్గ స్థాయి అధికారులను నియమించినట్లు జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు.

చదువుతోపాటు పరిశోధనలపై దృష్టి సారించాలి



విద్యుత్ ఉత్పత్తిపై రూపొందించిన సీడీలను ఆవిష్కరిస్తున్న బద్రీనారాయణమూర్తి

గుంటూరు(విద్య): చదువుతోపాటు పరిశోధనలపై విద్యార్థులు దృష్టిసారించాలని, సమష్టిగా కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని షార్ అసోసియేట్ డైరెక్టర్ ఎం బద్రీనారాయణమూర్తి అన్నారు. 'విద్యుత్‌ను ఆదా చేయడం, శక్తివనరుల్ని సమర్థవంతంగా వినియోగించడం' అనే అంశంపై వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. రాకెట్ల ప్రయోగానికి సంబంధించి క్రియోజనిక్ టెక్నాలజీ విషయంలో 1970 వరకు రష్యా సహకారం అందించేదని, అమెరికా ఒత్తిడితో రష్యా దానిని నిలిపివేసిందన్నారు. అప్పటికప్పుడు మనం సొంతంగా క్రియోజనిక్ టెక్నాలజీపై పరిశోధనలు ప్రారంభించామని చెప్పారు. రెండు దశాబ్దాల వ్యవధిలోనే సొంతంగా క్రియోజనిక్ ఇంజన్లు తయారు చేసే సత్తాను సాధించామని ఆయన పేర్కొన్నారు. ఇదంతా షార్ అధ్వర్యంలో చేసిన సమష్టి కృషి ఫలితంగానే సాధ్యమైందన్నారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టడం, విద్యుత్‌ను తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేసేలా విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అమర్‌రాజా బ్యాటరీస్ పరిశోధనా విభాగం ఏజీఎం డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు, విజ్ఞాన్ వర్సిటీ ఇన్‌చార్జి వీసీ డాక్టర్ వి మధుసూధనరావు, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ జి శ్రీనివాసరావు పాల్గొ



ఇసుక ధరలు.. ఇలా..

ఖరారు చేస్తూ ప్రభుత్వ నిర్ణయం

ఆంధ్రజ్యోతి - గుంటూరు : ఇసుక ధరలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేసింది. ఏ ప్రాంతంలో ఇసుకకు ఎంత ధరను వసూలు చేయాలనే విషయంపై గనులు శాఖ మంత్రి సుజయకృష్ణ రంగారావు అమరావతి రాజధాని వెలగపూడిలో శుక్రవారం ప్రకటించారు. ఇసుకు ఉచితమని, లోడింగ్, రవాణా చార్జీలు మాత్రమే ప్రజలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరైనా అధిక ధరలు డిమాండ్ చేస్తే వెంటనే 1100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. డబ్బులు డిమాండ్ చేసే వారికి రూ.2 లక్షల పెనాల్టీ, రెండేళ్ల జైలుశిక్ష పడేలా చూస్తామని చెప్పారు.

ధరల వసూళ్లపై నిరంతర నిఘా

ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎవ్వరూ అధికంగా వసూలు చేయకుండా ఉండేందుకు నిరంతర నిఘా పెట్టాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు అందాయి. మైనింగ్, విజిలెన్స్, పోలీసు, రెవెన్యూ అధికారులు ఇకపై నిత్యం ఇసుకని ఏ ప్రాంతంలో ఎంతకు విక్రయిస్తున్నారనేది పరిశీలిస్తారు. వాహన డ్రైవర్లు, ఇసుక కొనుగోలు చేసిన వారి నుంచి వివరాలు సేకరిస్తారు. ఎక్కడైనా నిర్ణీత చార్జీలు కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు తేలితే మైనింగ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తారు.

ప్రాంతం	నిర్ణయించిన ధర	
	లారీ	ట్రాక్టర్
● గుంటూరు	రూ.4200	రూ.1700
● నరసారావుపేట (10 క్యూ.మీ)	రూ.6800	-----
● చిలకూలూరిపేట (10 క్యూ.మీ)	రూ.7800	-----
● పిడుగురాళ్ళ (1ఏ క్యూ.మీ)	రూ.6800	-----
● తెనాలి	రూ.2800	రూ.1000
● బాపట్ల	రూ.6000	రూ.1750

ఇసుక డంపింగ్ చేస్తే సీజ్

ఇసుకని ప్రైవేటు ప్రదేశాల్లో ఎక్కడా డంపింగ్ చేయడానికి వీల్లేదని ప్రభుత్వం ఆదేశించింది. ఎవరైనా క్వారీల నుంచి గంపగుత్తగా ఇసుకను తీసుకొచ్చి డంపింగ్ చేసి విక్రయిస్తున్నట్లు అయితే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసింది. గతంలో ఇసుకని డంపింగ్ చేసిన ప్రదేశాలపై ఒక కన్నేయాలని సూచించింది. డంపింగ్ జరిగి ఉన్న ఇసుకని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పనులకు వినియోగించాలని నిర్ధిష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

సర్వేలపై స్పష్టత ఉండాలి

- ఆపరేటర్లపై ఆధారపడొద్దు
- ఆర్‌డీవోలు, తహసీల్దార్లు సాంకేతికంగా అప్‌డేట్ కావాలి
- ఆన్‌లైన్‌లో మ్యుటేషన్స్ తీసుకొస్తున్నాం
- సర్వే శాఖ కమిషనర్ చల్లా విజయమోహన్ స్పష్టీకరణ



ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఎఫ్ఎంబీ (ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్) డిజిటలైజేషన్ ప్రక్రియలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు భాగస్వామ్యం కావాలని సర్వే అండ్ సెటిల్‌మెంట్ శాఖ కమిషనర్ చల్లా విజయమోహన్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కృతిక శుక్లతో కలిసి సమావేశం నిర్వహించారు. కమిషనర్ విజయమోహన్ మాట్లాడుతూ సర్వే డిపార్టుమెంట్ అనేది రెవెన్యూలో ఒకభాగం. ఆర్‌డీవోలకు సర్వే విషయాలన్నింటిపై స్పష్టమైన అవగాహన ఉండాలి. ఎఫ్ఎంబీలు వెబ్ ల్యాండ్‌లో సింక్రనైజ్ అయి ఉన్నాయి. ఈ విషయం చాలా మంది ఆర్‌డీవోలకు తెలియదు. మీరు కంప్యూటర్‌పరంగా అజ్ఞానంగా మారిపోతున్నారు. కంప్యూటర్ అంటే భయపడి పోయే పరిస్థితి పోవాలని సూచించారు.

త్వరలో భూపరిపాలన ముఖ్య కమిషనర్ ఆర్‌డీవోలు, తహసీల్దార్లకు రెవెన్యూ, సర్వే అంశాలపై శల్యపరీక్ష పెట్టే అవకాశం ఉందని, అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. చాలా మంది నేటికీ డిజిటల్ కీని కంప్యూటర్ ఆపరేటర్‌కు ఇస్తున్నారు. దాంతో వారు ఏ అర్ధరాత్రి ఆఫీసుకు వెళ్లి అన్నీ తారుమారు చేస్తున్నారు. విశాఖపట్నంలోని భూకుంభకోణాలు ఇలానే జరిగాయన్నారు. సర్వే డిపార్టుమెంట్ ఒక ఆయుధం లాంటిది. సర్వేయర్ల నుంచి సమాచారం తీసుకుని రికార్డులు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. కోట్ల రూపాయల నగదు ఆన్‌లైన్‌లో లావాదేవీ జరుగుతున్నప్పుడు ఒక ఎకరం భూమిని ఆన్‌లైన్‌లో చేయలేమా అన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ ఆలోచన చేసుకోవాలన్నారు. వీఆర్‌వో స్థాయి వరకు తాము శిక్షణ ఇస్తామని చెప్పారు. డిజిటల్ గ్లోబల్ పొజిషన్ సర్వే, ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్‌లను డిపార్టుమెంట్ చేపట్టే స్థాయికి చేరుకోవాలన్నారు. భూసేకరణ సమయంలో ఈ పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలకు ఇవ్వడం వల్ల రూ. కోట్లలో ఖర్చుపెట్టాల్సి వస్తోందన్నారు. అదే ఆ రెండు పనులు డిపార్టుమెంట్ చేయగలిగితే ఆ మొత్తం ప్రభుత్వానికే మిగులుతుందని చెప్పారు. డీజీపీఎస్ యంత్రాలు ప్రస్తుతానికి తొమ్మిది ఉన్నాయని, త్వరలో 20 కొనుగోలు చేయనున్నామన్నారు. అవసరమైతే మళ్లీ సర్వే టెస్టుని ఆర్‌డీవోలు, తహసీల్దార్లకు నిర్వహిస్తామన్నారు.

ఆన్‌లైన్‌లో మ్యూటేషన్స్ వస్తే భూముల కొనుగోళ్లు, అమ్మకాలు ఆన్‌లైన్‌లోనే జరుగుతాయన్నారు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్‌లోనే రికార్డు అప్‌డేట్ అయి టైటిల్‌డీడ్ జనరేట్ అవుతుందని చెప్పారు. ఇదొక విప్లవాత్మకమార్పుగా కమిషనర్ అభివర్ణించారు. మూడునెలల వ్యవధిలో ఈ సౌకర్యాన్ని తీసుకొస్తామని స్పష్టంచేశారు. ల్యాటిట్యూట్, లాంగిట్యూడ్ ఆధారంగా భూముల హద్దులు నిర్ణయిస్తామని, దాంతో ఇక గట్లు మార్చడానికి ఎవరికీ అవకాశం ఉండబోదని చెప్పారు. ఇందుకోసం ప్రతీ గ్రామంలో మీటింగ్‌లు పెడతామన్నారు. వివాదాస్పద భూములను మాత్రం ఆన్‌లైన్ మ్యుటేషన్స్ నుంచి పక్కన పెడతామని చెప్పారు. మొత్తం 48లక్షల రికార్డులను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటికి 38 లక్షలను ఆన్‌లైన్‌లోని తీసుకొచ్చి సెంట్రల్ సర్వర్‌లో పెట్టామన్నారు. ప్రస్తుతానికి అధికారులు వీటిని చూడగలుగుతోన్నారని, త్వరలోనే దీనిని పబ్లిక్ డొమైన్‌లోకి తీసుకొస్తామన్నారు. సమావేశంలో జేసీ కృతిక శుక్ల, సర్వే శాఖ ఏడీ కెజియాకుమారి పాల్గొన్నారు.



వండర్.. రజిత

అంకుర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల శుక్రవారం విజయవాడలోని హోటల్ గేట్‌వేలో ఆంధ్రా ఐడీయేటర్ కార్యక్రమం నిర్వహించింది. ఎన్ఈసీ విద్యార్థిని రజిత 40 రోజుల్లో 101 వెబ్‌సైట్లో తయారుచేసి వండర్ బుక్ రికార్డులో స్థానం సంపాదించిన సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి గంటా శ్రీనివాసరావు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఎన్ఈసీ వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, డైరెక్టర్ సుహాసిని చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 300 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని 93 ఐడియాలను తెలియజేశారు. *- నరసరావుపేట రూరల్*

కరువు భత్యం విడుదలపై ఎస్టీయూ హర్షం

చిలకలూరిపేట అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయులకు ప్రభుత్వం కరువు భత్యం విడుదల చేయడంపై ఎస్టీయూ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జీవో నెం.140 ద్వారా ప్రభుత్వం విడుదల చేసిన కరువు భత్యంలో 2016 జులై నుండి 14 నెలల అరియర్‌లు పీఎఫ్ ఖాతాకు జమవుతాయని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు పి.శ్రీనివాసరావు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో నాయకులు కె.కోటేశ్వరరావు, అనిల్‌కుమార్, అక్కయ్య, అంకమ్మరావు, మల్లేశ్వరరావు, మగ్బుల్‌బాషా, శివరామ కృష్ణ, ఏడుకొండలు, నాగమల్లేశ్వరాచారి ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ.. ఉపాధి కల్పన..



యడ్లపాడులో రహదారికి ఇరువైపులా నాటిన చెట్లు

- గ్రామాల్లో పరుచుకుంటున్న పచ్చదనం
- చురుగ్గా ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలు
- చెట్టు- పట్టాతో అదనపు ఆదాయం

యడ్లపాడు : వాతావరణ సమతుల్యానికి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకత అందరిపై ఉంది. అడవులను విచక్షణారహితంగా నరికివేయడంతో వృక్షసంపద భారీస్థాయిలో తగ్గిపోయి ప్రకృతి వైపరీత్యాలు ఉత్పన్నమవుతున్నాయి. వాతావరణంలో ఏర్పడిన మార్పుల కారణంగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు, వాతావరణంలో సమతుల్యాన్ని పెంపొందించేందుకు చెట్లను పెంచాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి చర్యలు చేపట్టింది. ఇందులో బాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో వనం-మనం, వెలుగు ఆధ్వర్యంలో ఉపాధిహామీ నిధులతో ఎవెన్యూ ప్లాంటేషన్ (రహదారులకు ఇరువైపులా చెట్లు నాటడం) కార్యక్రమాలను చేపట్టింది. ఇప్పటికే వనం-మనం కార్యక్రమాలను నిర్వహించగా తాజాగా ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టి గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులు, వీధుల వెంట మొక్కలునాటే కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టారు. మండలంలో ఈ ఏడాది 18 కి.మీల పరిధిలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.



ఎవెన్యూప్లాంటేషన్‌లో భాగంగా జాలాది-వేలూరు మార్గంలో మొక్కలు నాటుతున్న చిత్రం

పచ్చదనంతోపాటు ఉపాధి

పచ్చదనంతోపాటు గ్రామీణ పేద మహిళలకు ఉపాధి కల్పించాలన్నది ఎవెన్యూప్లాంటేషన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ల సహకారంతో గ్రామసంఘాల్లోని పేద మహిళలను గుర్తించి వృక్షసేవక్‌లుగా ఎంపికచేస్తారు. భూమిలేని మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. జాతీయరహదారులు, గ్రామాల్లోని రోడ్ల వెంబడి ఇరువైపులా చెట్లను నాటించి సంరక్షించే బాధ్యతను వీరికి అప్పగిస్తారు. ఒక కిలోమీటరు పరిధిలో 400 మొక్కలను నాటి 32 నెలలపాటు సంరక్షించాల్సి ఉంటుంది. గుంతలు తీసి మొక్కలు నాటడం, కొనుగోలు, రవాణా, కంచె ఏర్పాటుచేయడం, నీరుపెట్టడం, పరికరాల కొనుగోలు తదితర ఖర్చుల క్రింద రూ.2.25 లక్షలు (32 నెలల కాలంలో) అందజేస్తారు. అంతేగాకుండా చెట్టు - పట్టా (అనుభవ అధికార హక్కు) పొందడంద్వారా మొక్కల నుంచి వచ్చే ఫలసాయం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు.

భూముల ఎంపిక..

పంచాయతీ సర్పంచి, కార్యదర్శి, వీఆర్వో, ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకుడు, గ్రామ సంఘ సభ్యులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్‌లతో కూడిన కమిటీ మొక్కలు నాటేందుకు అనువైన భూములను గుర్తిస్తుంది. ప్రతి కో-ఆర్డినేటర్ క్లస్టర్ పరిధిలో 5కి.మీలు లేదా 2 వేల మొక్కలు నాటడానికి అనువైన స్థలాన్ని గుర్తిస్తారు. గ్రామసంఘాల్లో భూమిలేని పేద సభ్యులను ఎంపికచేసి 400 మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతలు అప్పగిస్తారు.

మొక్కల ఎంపిక, నాటే విధానం..

నాటే మొక్కల్లో 80శాతం పండ్లను ఇచ్చే మామిడి, నేరేడు, చింత, సీమబాదం, వెలగ, ఉసిరి వంటి మొక్కలను ఎంపిక చేసుకోవాలి. మిగిలిన 20 శాతం నీడనిచ్చే వేప, గానుగ, మర్రి, తెల్లమద్ది వంటి వాటిని ఎంపికచేసుకుని నాటాల్సి ఉంటుంది. రెండేళ్లపాటు నర్సరీలలో పెంచిన మొక్కలను నాటడంతోపాటు, మొక్కకు మొక్కకు మధ్య 5 మీటర్ల దూరం ఉండేలా చూడాలి. నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో మరలా నాటిస్తారు. అయితే తొలుత నాటిన మొక్కల్లో 20 శాతం మాత్రమే తిరిగి నాటేందుకు అవకాశం ఉంటుంది.

పేద మహిళలకు ఆసరా



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం పేద గ్రామీణ మహిళలకు ఆసరాగా ఉండ నుంది. మూడేళ్లపాటు ఉపాధి లభించడమే కాకుండా చెట్టు -పట్టా పొందడంద్వారా దీర్ఘకాలం ఆదాయం లభిస్తుంది. అంతేగాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఇప్పటికే పలు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం జరిగింది.

- వెలుగు ఏపీఎం నాగేశ్వరరావు

నేటి కార్యక్రమాలు..

ఉదయం 8 గంటలకు సీఆర్ క్లబ్ ఆవరణలోని ఇండోర్ షటిల్ కోర్టును మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభిస్తారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొంటారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

యడ్లపాడు మండలం

తహసీల్దార్	:	9849904026
ఎంపీడీవో	:	9849903371
మండల వ్యవసాయాధికారి	:	8886614172
మండల విద్యాధికారి	:	9440240602
యడ్లపాడు ఎస్‌ఐ	:	9440796256
పోలీస్‌స్టేషన్	:	08647-276633
ఎలక్ట్రికల్ ఏఈ	:	9440817542
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	:	9966510314
పీహెచ్‌సీ డాక్టర్ -1	:	9440465388
పీహెచ్‌సీ డాక్టర్-2	:	9441479789

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.44, వంకాయ- రూ.40, బెండకాయలు- రూ.24, పచ్చిమిర్చి- రూ.40, కాకరకాయలు - రూ.40, బీరకాయలు - రూ.18, దొండకాయలు - రూ.24, గోరుచిక్కుళ్లు -రూ.30, పెద్దచిక్కుళ్లు -రూ.40, దోసకాయలు -రూ.24, పొట్లకాయ- 1రూ. 10, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ. 5, అరటి- 1రూ.8, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.60, క్యాబేజి- రూ.20, క్యాలీఫ్లవర్- రూ.32, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.36, ఉల్లిపాయలు - రూ.28

ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలి : మహంతి



వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి

చిలకలూరిపేట అర్బన్ : పర్యావరణానికి ముప్పుగా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి పేర్కొన్నారు. శుక్రవారం ఏఎంజీ రెసిడెన్షియల్ ఆవరణలో ప్లాస్టిక్ వినియోగం, దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బాధ్యతగా ప్లాస్టిక్ నిషేధం అమలుకు కృషి చేయాలన్నారు. చిన్నారులు తమ తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించాలన్నారు. అనంతరం విద్యార్థులకు డెమో ద్వారా అవగాహన కలిగించారు. ప్లాస్టిక్ అనర్థాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హేనాబేబి, సంస్థ ప్రతినిధులు కృపారావు, హెచ్‌ఎం మేరి పాల్గొన్నారు.

వినాయక దేవాలయ మూడో వార్షికోత్సవం

పోలిరెడ్డిపాలెం (చిలకలూరిపేట అర్బన్) : పట్టణంలోని పోలిరెడ్డిపాలెంలో ఉన్న శ్రీసిద్ధిబుద్ధి సమేత వినాయకస్వామి దేవాలయ మూడో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు సోమరాజుపల్లి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన స్వామివారి కల్యాణంలో దంపతులు పీటలపై కూర్చున్నారు. దేవాలయ స్థలదాత తియ్యగూర ము సలారెడ్డి-నాగరత్నమ్మ దంపతుల వారసులు పూజల్లో పాల్గొన్నారు.



అలంకరణలో సిద్ధిబుద్ధి సమేత వినాయకుడు

గంగన్నపాలెం సమస్యలపై డీపీవోకి ఫిర్యాదు

చిలకలూరిపేట : మండలంలోని గంగన్నపాలెంలో ఉన్న సమస్యలపై గ్రామానికి చెందిన అన్నమనేని నాగమల్లేశ్వరరావు జిల్లా పంచాయతీ అధికారి జె.అరుణకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో మురుగు కాల్వలు ఆక్రమణకు గురై పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొన్నారు. దోమల బెడద ఎక్కువగా ఉందని, వీధి దీపాలు వెలగడం లేదని, పంచాయతీ కార్యాలయం చుట్టూ పరిశుభ్రత లోపించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే మంచినీటి కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేయడంలేదని, గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం మధ్య మంచినీటి బావి, చెరువుకు వెళ్లే మార్గాన్ని డంపింగ్‌యార్డుగా మార్చారని పేర్కొన్నారు. సమస్యలపై పాలక వర్గం, పంచాయతీ సిబ్బంది ఎవరూ స్పందించడం లేదన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

వృద్ధాశ్రమానికి సరుకుల అందజేత

చిలకలూరిపేట : చిలకలూరిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సాంబశివనగర్‌లోని ఐఈఈఆర్‌డీ వృద్ధాశ్రమానికి నిత్యావసరాలను శుక్రవారం అందజేశారు. శిఖాకొల్లి శ్రీనివాసగుప్తా వివాహ మహోత్సవం సందర్భంగా వీటిని అందించినట్లు క్లబ్ అధ్యక్షుడు బండారు జయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో తోట బ్రహ్మస్వాములు, క్లబ్ జిల్లా చైర్మన్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చిలకలూరిపేట అర్బన్ : విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో మరమ్మతుల నిర్వహణలో భాగంగా శనివారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ వై ఏడుకొండలు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చిలకలూరిపేట పట్టణం, గణపవరం, వేలూరు, సందెపూడి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం శనివారం ఉదయం కావూరు పీహెచ్‌సీ పరిధిలోని గంగన్నపాలెం, కోమటినేనివారిపాలెం, మధ్యాహ్నం ఇర్లపాడులో సేవలు అందిస్తుంది.

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	లై
మంగాడీలక్స్	జయ జానకీ నాయక
శ్రీనివాసా	ఘాజీ
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	నక్షత్రం
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	దర్శకుడు

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్ నేనేరాజు నేనేమంత్రి/లై

20న బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ

చిలకలూరిపేట : ఆదిత్య బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని బ్రాహ్మణ విద్యార్థులకు ఈ నెల 20న ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్నట్లు సమితి అధ్యక్షుడు కేవీ లక్ష్మీనారాయణ శుక్రవారం తెలిపారు. పదో తరగతిలో 8.5 జీపీఏ, సీనియర్ ఇంటర్‌లో 75శాతం మార్కులు, ఫైనల్ డిగ్రీలో 70 శాతం పైబడి మార్కులు పొందిన విద్యార్థులు ఈ నెల 15లోగా దరఖాస్తులను మార్కుల జాబితాకు జతపరచి అందించాలని కోరారు. చౌత్రా సెంటర్‌లోని శ్రీ లలిత ఎలక్ట్రికల్స్‌లో అందించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం


సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న భక్తులు

చిలకలూరిపేట అర్బన్ : పట్టణంలోని పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలను వైభవంగా నిర్వహించారు. శ్రీపద్మావతి గోదా సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కల్యాణమండపంలో వరలక్ష్మి వ్రత మహోత్సవాన్ని జరిపారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడు మ ఈ వ్రత మహోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యు లు మాజేటి వెంకటేశ్వర్లు, పొట్టి శ్రీరాములు పర్యవేక్షించారు. కాగా కళామందిర్ సెంటర్‌లోని పెద్దశివాలయంలోని రాజరాజేశ్వరి అమ్మవారికి, చౌత్రా సెంటర్‌లోని చిన్న శివాలయంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వార్లకు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. దాసరి కాలనీలో వేంచేసియున్న కనకదుర్గ ఆలయంలో, బొందిలిపాలెంలోని పోలేరమ్మ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారికి పొంగళ్ల నివేదన సమర్పించారు. సుబ్బయ్యతోటలోని దత్తసాయి అన్నదాన సమాజం ఆధ్వ ర్యంలో ఉన్న దత్తసాయి సన్నిధిలో బాబాకు సాయిమహాలక్ష్మి పూజలను నిర్వహించడంతోపాటు సన్నజాజి పూలతో లలిత సహస్రనామ అర్చన జరిపారు. కార్యక్రమంలో సమాజ అధ్యక్షుడు పూసపాటి బాలాజి, అర్వ పల్లి సత్య నారాయణగుప్తా పాల్గొన్నారు.

దేశానికి దిక్సూచిలా సీఎం చంద్రబాబు నాయుడు

- మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
- పంచాయతీరాజ్ అతిథిగృహం, ఆర్అండ్‌బీ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలన


పంచాయతీరాజ్ అతిథిగృహ పనులను పరిశీలిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట టౌన్ : లోటు బడ్జెట్‌లోనూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశానికి దిక్సూచిలా మారాడని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రూ.2.5కోట్లతో నిర్మాణం జరుపుకుంటున్న పంచాయతీరాజ్ అతిథిగృహం, రూ.21 లక్షలతో నిర్మిస్తున్న ఆర్అండ్‌బీ కార్యాలయ పనులను మంత్రి ప్రత్తిపాటి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు ఏ పథకాలు ప్రవేశపెడుతున్నారు? ఎలా పరిపాలన కొనసాగిస్తున్నారా అని గమనిస్తున్నారన్నారు. మన ప్రతిపక్ష నేత జగన్ మాత్రం చంద్రబాబును విమర్శించడమే పనిగా పట్టుకుని అభాసుపాలవుతున్నాడన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పేదలు ఇలా అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నదన్నారు. జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఈ పంచాయతీరాజ్ అతిథిగృహం అందరికీ ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు తగ్గకుండా అత్యాధునిక డిజైన్‌లతో భవనం పూర్తి చేయాలన్నారు. పచ్చదనం పెంపొందించాలన్నారు. అతిథి గృహానికి ఇప్పటివరకు రూ.1.25 కోట్లు ఖర్చు చేశామన్నారు. తుది పనులకు మరో రూ.1.25 కోట్లు మంజూరుకానున్నాయన్నారు. ఆర్అండ్‌బీ కార్యాలయాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు.

వెంకయ్యనాయుడు పాత్ర ఎనలేనిది

భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు శుక్రవారం ప్రమాణస్వీకారం చేయడంపై మంత్రి ప్రత్తిపాటి అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి వెంకయ్యనాయుడు పెద్దదిక్కుగా వ్యవహరించారన్నారు. ఆయన ఉపరాష్ట్రపతి కావడం తెలుగువారందరికీ గర్వకారణమన్నారు. మంత్రివెంట పంచాయతీరాజ్‌శాఖ ఈఈ, డీఈ, ఏఈ, ఆర్అండ్‌బీ ఏఈ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు యడ్లపాడు అధ్యక్షుడు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి, కుర్రా అప్పారావు, పుల్లగూర భక్తవత్సలరావు, గట్టినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

ఐసీడీఎస్ సీడీపీవో సులోచన

గణపవరం (నాదెండ్ల) : అంగన్‌వాడీ కేంద్రాలను తల్లి, బిడ్డలు సద్వినియోగించుకోవాలని నాదెండ్ల ఐసీడీఎస్ సీడీపీవో సులోచన కోరారు. మండలంలోని గణపవరం పంచాయతీ ఆధ్యంలో శుక్రవారం 18 కేంద్రాలకు వంట సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ హాజరుశాతం తక్కువగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలపై చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. సర్పంచి జాన్‌బాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం తల్లి, పిల్లల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదన్నారు. పంచాయతీ తరపున ఒక్కొక్క కేంద్రానికి ఐదు వేల రూపాయల విలువైన సామగ్రిని పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మాలెంపాటి లక్ష్మీనారాయణ, కార్యదర్శి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మండలనేని వెంకటేశ్వరరావు, దారా కొండయ్య, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.


సామాన్లు పంపిణీ చేస్తున్న సర్పంచి, సీడీపీవోలు

వినుకొండ ఏడీఈగా శేషగిరి

వినుకొండ: నియోజకవర్గ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (ఏడీఈ)గా బి.వై.శేషగిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు విద్యుత్ శాఖలో పని చేస్తూ బదిలీపై వినుకొండ వచ్చారు.

నూతన విద్యార్థుల ఆధార్ నెంబర్ల నమోదు

యడ్లపాడు : ఈ ఏడాది పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థుల ఆధార్ నంబర్లను సీఎస్ఈ వెబ్‌సైట్‌లో వెంటనే నమోదుచేయాలని ఎంఈవో పిల్లి డేవిడ్‌రత్నం సూచించారు. శుక్రవారం మానవ వనరుల కేంద్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్కౌట్స్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని, ఎఫ్ఏ 1 పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయాలన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు వారానికి మూడు గుడ్లు ఇవ్వాలని, ఇందుకు సంబంధించి ప్రత్యేక రిజిష్టర్లను నిర్వహించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి పాఠశాలలో ఘనంగా నిర్వహించాలని, స్థానికులను వేడుకలకు ఆహ్వానించాలని సూచించారు. జాతీయ జెండా కలిగిన బ్యాడ్జీలను ధరించడాన్ని ప్రభుత్వం నిషేధించిందని, ఎవరూ వాటిని ధరించకుండా చూడాలని కోరారు. ప్రతి పాఠశాలలో బయోమెట్రిక్ హాజరు యంత్రాలను తప్పక ఉపయోగించాలని, పనిచేయని వాటిని సాంకేతిక నిపుణుల సహకారంతో మరమ్మతులు చేయించి వినియోగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు సాంబనాయక్

చిలకలూరిపేట : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు సాంబనాయక్ అన్నారు. మండలంలోని కోమటినేనివారిపాలెం సామినేని వెంకటేశ్వర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు బడికి వచ్చే విధంగా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్ఠంగా అమలు చేస్తామని ఇక నుంచి వారానికి మూడు గుడ్లు ఇస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను వివరించారు. గ్రామస్థులు, దాతలు, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

ఇళ్ల కోసం కొత్తగా దరఖాస్తుల స్వీకరణ

నామా కనకారావు, కమిషనర్



అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా పీఎంఏవై - ఎన్టీఆర్ నగర్‌లో జీప్లస్ 3 పద్ధతిన 4,512 ఇళ్లతో పాటు మరో 2 వేల ఇళ్లు మంజూరైన నేపథ్యంలో ఇళ్ల కోసం కొత్త దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు తెలిపారు. 4,512 ఇళ్ల కోసం దరఖాస్తు చేయని ఇల్లు లేని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. తెల్లరేషన్‌కార్డు, ఆధార్ కార్డు నకలుతో దరఖాస్తును మున్సిపల్ కార్యాలయంలో అందిస్తే ఆన్‌లైన్ చేసి వెంటనే ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఇక పట్టణంలో డిజిటల్ డోర్ నెంబర్ కేటాయింపు కోసం పట్టణంలో సర్వే జరుగుతోంది. నిర్దేశించిన సిబ్బంది పట్టణంలోని అన్ని ఇళ్ల కొలతలు, రోడ్లు, కాల్వలు, కల్వర్టులు, పైపులైన్లు తదితర వివరాలన్నీ సేకరిస్తున్నారు. పారదర్శక సేవల కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నాం. ఈ విషయాలను గమనించి ప్రజలు సహకరించాలి.

- చిలకలూరిపేట టౌన్

నిబంధనలు పాటించకుంటే ప్రాణ నష్టం తప్పదు : ఎస్ఐ

గణపవరం(నాదెండ్ల) : వాహనదారులు రహదారి నిబంధనలు పాటించకుంటే ప్రాణ నష్టం తప్పదని ఎస్ఐ కొమ్మాలపాటి చంద్రశేఖర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాదెండ్ల పోలీసులు శుక్రవారం జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో గణపవరం వద్ద రోడ్డు ప్రమాదాలపై డెమో నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత పాటించకుండా ద్విచక్రవాహనంపై వెళుతున్న ఇద్దరు దంపతులు ప్రమాదంలో మృతి చెందిన చిత్రాలను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనాన్ని నడపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. అతివేగం, పరిమితికి మించి వాహనంపై ప్రయాణం ప్రమాదకరమన్నారు. కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టులు విధిగా ధరించాలన్నారు. 18 ఏళ్లు నిండిన, డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారు మాత్రమే వాహనాన్ని నడపాలని లేనిపక్షంలో కేసులు, జైలు తప్పదన్నారు.


జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డులో ప్రమాదాల డెమో

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

పెదకూరపాడు : అంగన్‌వాడీ కేంద్రానికి చిన్నారులను అక్షరాభ్యాసం చేయటానికి తీసుకురావటం సంతోషదాయకమని అంగన్‌వాడీ కార్యకర్త పాలడుగు సుదారాణి అన్నారు. కంభంపాడులో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పోస్టుమాస్టర్ కుంభా అచ్చేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల్లో ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తారన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ అచ్చేశ్వరరావు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

జగన్ మాటల్లో నియంతృత్వ ధోరణి

టీడీపీ నాయకుల ధ్వజం


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అచ్చంపేట : వైసీపీ అధ్యక్షుడు, విపక్ష నేత వైఎస్ జగన్‌మోహనరెడ్డి మాటల తీరులో నియంతృత్వ ధోరణి కనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టీడీపీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరిచిపోయి రాచరిక వ్యవస్థలో ఉన్నట్లుగా జగన్ వ్యవహరిస్తున్నాడని వారు ధ్వజమెత్తారు. పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జగన్ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకసారి ఉరిశిక్ష వేసినా తప్పులేదంటాడు, మరోసారి నేనే కాబోయే సీఎంనని అంటాడు... జగన్ ఫ్యాక్షన్ రాజకీయాలకు ఈ మాటలే నిదర్శనం' అని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి చంద్రబాబుపైన అభూత కల్పనలు సృష్టిస్తూ జగన్ పదవీ వ్యామోహంలో ఉన్నాడని.. ఈ విషయాలను రాష్ట్రప్రజలు గమనిస్తూనే ఉన్నారని టీడీపీ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ చేస్తున్న అహంకార వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలని కోరారు.

సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నె కంటి రామారావు, క్రోసూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి పాపిరెడ్డి, నాయకులు గుడేటి అరుణ్, సందెపోగు శ్రీనివాసరావు, అన్నవరపు సాంబశివరావు, ఆలా భాగేశ్వరరావు, నెల్లూరి శ్రీనివాసరావు, బొంతు వెంకటేశ్వర్లు, జువ్వా రామారావు, బోడపాటి అప్పారావు, శాఖమూరి ఫణీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి విస్తృతంగా ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు : ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం పెదకూరపాడు మండల టిడిపి నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయటంలో ప్రభుత్వం ముందుందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలని ఆయన అన్నారు. ప్రతిపక్షనేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి మతి భ్రమించిన మాటలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తూనే ఉన్నారని, తగిన సమయంలో జగన్మోహన్‌రెడ్డికి ప్రజలే బుద్ధిచెప్తారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు బెల్లంకొండ రామనగోపాలరావు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి బాష్యం ఆంజనేయులు, టీడీపీ మండల నాయకులు బెల్లంకొండ రాంబాబు, సుబ్బారావు, శ్రీనివాసరావు, వెంకట్రావు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్


ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పెదకూరపాడు : తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెల ల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు వేశారు. 75 తాళ్ళూరు పీహెచ్‌సీ పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో 2వ తేదీ నుంచి ఈ వ్యాక్సిన్‌ను ఆరోగ్య సిబ్బంది ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య సబ్-సెంటర్లలో చిన్నారులకు ఎంఆర్ టీకాలను పిల్లలకు వేయించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల చిన్నారులందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించటంలో ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులతో పాటు ప్రభుత్వ పాఠశాలల ఉపా ధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి ఏకుల ప్రసాదరావు చిన్నారుల తల్లిదండ్రులకు సహకారాన్ని అందించారు. వ్యాక్సిన్‌ను 75 తాళ్ళూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మేడికొండ అంబేద్కడర్ ఎంపీహెచ్ఈవో సారెకుక్క విజయకుమార్, సూపర్‌వైజర్లు సయ్యద్ బేగం, బేబిలత, దిలీప్, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, సుజాత, కళ్యాణి, లూర్దురాణి, శివపార్వతి, కోటమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

16 నుంచి రెవెన్యూ గ్రామసభలు : తహసీల్దారు

మాచవరం: రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16 నుంచి 30 తేదీ వరకు మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు పణీంద్రబాబు శుక్రవారం తెలిపారు. 16న ఆకురాజుపాల్లి, 17న చెన్నాయపాలెం, 18న తాడుట్ల, 19 పిన్నెల్లి, 22పిల్లుట్ల, 23 మాచవరం, 24 మల్లవోలు, 29 వేమవరం, 30 శ్రీరుక్మిణిపురంలో ఉదయం గం.9 నుంచి మధ్యాహ్నం గం.2ల వరకు ఇవి జరుగుతాయన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం

తహసీల్దార్	9949098618
ఎస్ఐ	9440796269
ఎంపీడీవో	7032983509
ఎంఈవో	9110331798
వ్యవసాయాధికారి	8886614096
వైద్యాధికారి	8121943623

క్రోసూరు మండలం

ఎంపీడీవో	7032983498
ఎంఈవో	9502423782
ఎస్ఐ	9440796235
ఏడీఏ	8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	9440812336

అచ్చంపేట మండలం

తహసీల్దార్	9949098611
ఎస్ఐ	9440796234
ఎంపీడీవో	7032983482
ఎంఈవో	9949510703

శిక్షణ తరగతుల్లో పెదకూరపాడు నేతలు


నాయకత్వ శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఆయా గ్రామాల నేతలు సతీష్, శ్రీనివాస్ తదితరులు

పెదకూరపాడు : మండలంలోని బుచ్చయ్యపాలెం, లగడపాడు, పరస గ్రామాలకు చెందిన ఆయా గ్రామాల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, కార్యదర్శులు తెలుగుదేశంపార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శిక్షణ తరగతుల్లో పెదకూరపాడు మండలం బుచ్చయ్యపాలెం టీడీపీ గ్రామ అధ్యక్షుడు పరుచూరి సతీష్, లగడపాడు గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మక్కెన శ్రీనివాస్, పరస గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నూతలపాటి శ్రీరంగారావు, అమరనేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

ఎంపీడీవో డీజీ నాయక్

అచ్చంపేట : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల రికార్డులు సక్రమంగా ఉండాలని ఎంపీడీవో డీజీ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్‌పై ఫీల్డ్ అసిస్టెంట్లతోను, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డీజీ నాయక్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్‌లో తప్పనిసరిగా 7 రికార్డులు ఉండాలని ఆడిట్ కార్యక్రమం అప్పుడు వీటిని అధికారులకు చూపించాల్సిన బాధ్యత ఉందన్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు సిబ్బంది జాగ్రత్తలు వహించాలని సూచించారు. మండలంలో ఒక కోటి 12 లక్షల రూపాయల పనులు జరిగాయన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాల్లో పనులు జరిగితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు. వ్యక్తిగత మరుగుదొడ్లపై ప్రతిఒక్కరూ దృష్టిపెట్టి మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులతో మాట్లాడాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు కూడా సహకరించి మరుగుదొడ్ల నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

చంద్రన్నబీమా పేదలకు వరం


బలుసుపాడులో చంద్రన్నబీమాను పంపిణీ చేస్తున్న బీమామిత్ర సుమలత

పెదకూరపాడు : చంద్రన్నబీమా పేద కుటుంబాలకు వరమని బీమా మిత్ర వేమవరపు సుమలత అన్నారు. మండలంలోని బలుసుపాడులో నంది గామ ఏసుదాను మృతిచెందటంతో ఆయన భార్య మార్తమ్మకు శుక్రవారం 5 వేల రూపాయలను చంద్రన్నబీమా ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ ప్రభుత్వం చంద్రన్నబీమా పథకం ద్వారా అర్హులైన వారికి సాధారణంగా మృతిచెందితే 30 వేల రూపాయలు, ప్రమాదంలో మృతిచెందితే 5 లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వీఓఏ అన్నపూర్ణ పాల్గొన్నారు.

తాడువాయి ఎస్సీకాలనీలో పారిశుధ్య పనులు

అచ్చంపేట : మండలంలోని తాడువాయిలో నాలుగురోజులుగా సైడు కాల్వల్లోని మురుగు తొలగించే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఎస్సీ కాలనీలోని లైబ్రరీ సెంటర్‌లో సుమారు 20 మందికి పైగా పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. గ్రామసర్పంచి అనుమోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనుల్లో ఈఓపీఆర్‌డీ ప్రసాద్‌బాబు పర్యవేక్షించారు. గ్రామంలో సుమారు 4 రోజులపాటు పారిశుధ్య నిర్వహించాల్సి ఉంటుందని ఈఓపీఆర్‌డీ ప్రసాద్‌బాబు తెలిపారు. గ్రామసర్పంచి అనుమోలు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు జరుగుతున్నాయి.


పారిశుధ్య చర్యలు పర్యవేక్షిస్తున్న ఈఓపీఆర్‌డీ ప్రసాద్‌బాబు

బాధిత కుటుంబాలకు చంద్రన్న బీమాతో ఆసరా

అమరావతి : కుటుంబ యజమాని అకాల మరణం చెందితే ఏ ఆధారంలేని బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న చంద్రన్న బీమా పథకం ద్వారా ఆసరా కలుగుతుందని స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని మల్లాది గ్రామానికి చెందిన కిల్లా రాజారావు జనవరి నెలలో ప్రమాదవశాత్తు మరణించారు. ఆయన మరణంతో రూ.5 లక్షల బీమా మంజూరు కాగా చెక్కును భార్య శివలీలకు ఎమ్మెల్యే శ్రీధర్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో తులసిబాబు, వీరబాబు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి నిధులు



ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌తో మాట్లాడుతున్న అందుకూరు గ్రామస్థులు

ఎమ్మెల్యే కొమ్మాలపాటి

క్రోసూరు:అందుకూరు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హామీ ఇచ్చారు. శుక్రవారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందుకూరు సర్పంచ్ తాళ్ళూరి శ్రీనివాసరావు తదితరులు ఎమ్మెల్యేని కలిసి గ్రామ సమస్యలపై చర్చించారు. ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి గతంలోనే తాము 10 సెంట్ల భూమిని విరాళంగా ఇచ్చామని,భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంసీటీసీ మాజీ సభ్యులు వాసిరెడ్డి మురళీ, తెలుగుయువత మండల అధ్యక్షుడు దిగుమర్తి నరేంద్ర, నాయకులు చావా మురళీ తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విధానంలో రహదారి నిర్మాణం చేయాలి

ఎమ్మెల్యే కొమ్మాలపాటికి మండల టీడీపీ నేతల వినతి

పెదకూరపాడు : నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో 14 వేల జనాభాతో పాటు 10వేల మంది ఓటర్లు ఉన్న పెద్దగ్రామం కాబట్టి ఈ గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ విధానం, రహదారి నిర్మాణం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు టీడీపీ నాయకులు విన్నవించారు. ఆ మేరకు మండల టీడీపీ అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, తెలుగురైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, టీడీపీ నాయకుడు బాలినేని సుబ్బారావులు శుక్రవారం వినతిపత్రం అందించారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు పెదకూరపాడు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విధానం, రహదారి నిర్మాణం జరగటం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఉండవని వివరించారు. దశాబ్దా కాలం నుంచి పెదకూరపాడుకు ఒకే ఒక ప్రధాన రహదారి కావటంతో విద్య, వ్యాపార, వ్యవసాయపరంగా గ్రామానికి వివిధ గ్రామాల నుంచి వస్తున్న వాహనాల రద్దీ బాగా పెరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న రహదారి ఇరుకుగా అసౌకర్యంగా ఉందని, తరచూ రవాణా వ్యవస్థకు అవరోధం ఏర్పడుతుందని వారు వివరించారు. అందువల్ల గ్రామంలో ప్రత్యామ్నాయంగా ఇప్పుడు ఉన్న రహదారికి సమాంతరంగా మరో రహదారిని నిర్మించటం వల్ల ఈ సమస్యను అధిగమించగలమని వారు వివరించారు. పెదకూరపాడు గ్రామానికి పటమర దిక్కు నుంచి నాగార్జునసాగర్ కెనాల్, అధిక వర్షాల కారణంగా ప్రధాన రోడ్డుమీద కొచ్చే వరద నీరు కూడా వాగుగా వచ్చి మిట్ట సెంటర్ వద్ద ఒకేవాగుగా కలిసి గ్రామం మధ్యలో నుంచి తూర్పుకు ప్రవహిస్తుందని, దీంతో పారిశుధ్యం, ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఒకటో వార్డు నుంచి 16వ వార్డు వరకు అన్ని వార్డుల్లోని అన్ని వర్గాల ప్రజల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు ఈ వాగు ద్వారానే ప్రవహిస్తుందని, వర్షాకాలం మినహా మిగతా రోజుల్లో మురుగువాగుగా ప్రవహిస్తుందని, ఈ వాగును అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పథకం ద్వారా పైన రహదారిగా మార్చటం వల్ల బహుళ ప్రయోజనాలు నెరవేరగలమని వారు వివరించారు. రాజధాని అమరావతికి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో సీఆర్‌డీఏ పరిధిలో ఉన్న పెదకూరపాడు గ్రామం నేటి అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందాల్సి ఉందని, గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పథకం ద్వారా తహసీల్దారు కార్యాలయం నుంచి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వరకు ప్రధాన రహదారిగా అభివృద్ధి చేయాల్సిందిగా ఎమ్మెల్యే కొమ్మాలపాటిని టీడీపీ నాయకులు కోరారు.



ఎమ్మెల్యే కొమ్మాలపాటికి వినతిపత్రం అందిస్తున్న రామగోపాలరావు, ఆంజనేయులు తదితరులు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ పథకం దృష్ట్యా కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకాన్ని చేపట్టవచ్చని ఈ విధంగా చేయటం ద్వారా గ్రామ పరిసరాలు పరిశుభ్రతతో పాటు రవాణా సౌకర్యాల మెరుగుదలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ విషయాన్ని పరిశీలించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని పరిశీలించి మంత్రి లోకేష్‌కు ఈ సమస్యను విన్నవిస్తానని, తద్వారా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ విధానంలో రహదారి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

పౌర సరఫరాలశాఖ ఆకస్మిక తనిఖీలు

●రేషన్ డీలర్ సస్పెన్షన్



నాగవరంలో రేషన్ డీలర్ ఆవుల వెంకటేశ్వర్లు గృహంలో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

క్రోసూరు: క్రోసూరు మండలంలో శుక్రవారం పౌర సరఫరాలశాఖ జిల్లా అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. పలు గ్రామాలలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు. క్రోసూరులోని భారత్ గ్యాస్ ఏజెన్సీలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. నాగవరంలో రేషన్ డీలర్ ఆవుల వెంకటేశ్వరరావు షాపు నెంబర్ 31లో తనిఖీలు నిర్వహించి ఈ-పోస్ యంత్రానికి స్టాక్‌కు 27 క్వింటాళ్ళు బియ్యం, 116 కిలోల పంచదార వ్యత్యాసం ఉన్నట్లుగా గుర్తించారు. డీలర్‌మీద కేసు నమోదుచేసి సస్పెండ్ చేశారు. నివేదికను జాయింట్ కలెక్టర్‌కు పంపనున్నట్లు తెలిపారు. దాడులలో జిల్లా సహాయ పౌరసరఫరాలశాఖ అధికారి విలియమ్స్, క్రోసూరు పౌర సరఫరాలశాఖ డీటీ ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పాటల పోటీలు

క్రోసూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రోసూరులోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. క్రోసూరులోని ఏడు పాఠశాలల నుంచి 60 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో సెయింటాన్స్ పాఠశాలకు చెందిన షేక్ తస్లీమా ప్రథమ, పద్మావతి స్కూల్‌కు చెందిన సాత్విక ద్వితీయ, కస్తూర్బా పాఠశాలకు చెందిన రమ్య తృతీయ బహుమతి సాధించారు. వక్తృత్వం పోటీల్లో పద్మావతి స్కూల్‌కు చెందిన జీవన్‌రెడ్డి, కస్తూర్బా పాఠశాలకు చెందిన ఊర్మిళ, జయ్‌భారత్ పాఠశాలకు చెందిన నందినిరెడ్డి, పాటల పోటీలలో జయ్ భారత్ విద్యార్థి శివచైతన్య, కస్తూర్బా విద్యార్థి దత్తేశ్వరి, సెయింటాన్స్ విద్యార్థి జానీకెనడి బహుమతులు సాధించారు. న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయుడు బొళ్ళ నరసింహారెడ్డి, గంజిమాల రవిబాబు, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి వ్యవహరించారు. విజేతలకు ఈ నెల 13న జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ద్వారా బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

హిందూ శ్మశానవాటికకు దళితుల భూదానం

మతసామరస్యాన్ని చాటిన అనంతవరంవాసులు

క్రోసూరు : మండలంలోని అనంతవరంలో హిందూ శ్మశానవాటిక నిర్మాణం కోసం గ్రామానికి చెందిన షెడ్యూల్ కులాల వారు తమ భూములను విరాళంగా ఇచ్చి ఉదారాన్ని చాటుకున్నారు. పూర్వం నుంచి తమ ఆధీనంలో ఉన్న ఇనాం మాన్యం నుంచి హిందూ శ్మశానవాటిక కోసం ఇరవై ఒకటిన్నర సెంట్లను విరాళంగా ఇచ్చారు. అంతకుముందున్న శ్మశాన స్థలం 15 సెంట్లతో కలిపి సుమారు 40 సెంట్లలో నూతనంగా హిందూ శ్మశానవాటికను నిర్మిస్తున్నారు. శ్మశానవాటిక కోసం రూ.5 లక్షలు ప్రభుత్వ నిధులు మంజూరు కాగా, మరో రూ.10 లక్షల నిధుల కోసం అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. హిందూ శ్మశానవాటికలో నుంచి అనంతవరం-వేల్పూరు రోడ్డు ఉండేది. శ్మశానవాటిక చిన్నది కావడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు దళిత పెద్దలతో చర్చలు జరపడంతో వారు శ్మశానవాటిక పక్కనేగల తమ ఇనాం మాన్యంలోనుంచి ఇరవై ఒకటిన్నర సెంట్లను శ్మశానవాటిక కోసం ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం శ్మశానవాటిక నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈస్థలం పక్కనగల దళితుల ఇనాం మాన్యంలోనే అనంతవరం-వేల్పూరు రోడ్డును నూతనంగా నిర్మించారు. శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం, దహనవాటిక, కర్మకాండలు నిర్వహించుకోవడానికి సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్వం నుంచి తమ ఆధీనంలో ఉన్న స్థలాన్ని విరాళంగా ఇచ్చిన అనంతవరం దళితులను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సంఘటన మండలంలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని చెప్పవచ్చు.



అనంతవరంలో హిందూ శ్మశానవాటిక కోసం దళితులు విరాళంగా ఇచ్చిన స్థలం

ఆఫీసర్స్ వాయిస్

తాళం వేసిన ఇంటికి పోలీసు నిఘాలో ఉండాలనుకుంటే



జి.నాగేశ్వరరావు
ఎస్ఐ

పెదకూరపాడు : తాళం వేసిన గృహాలు పోలీసు నిఘాలో భద్రంగా ఉండాలనుకుంటే పోలీసు డిపార్ట్‌మెంట్ వారు ఏర్పాటుచేసిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం అనే ఆండ్రాయిడ్ అప్లికేషన్‌ను గోగుల్ ప్లే స్టోర్ నుంచి మొబైల్ ఫోన్‌లోకి డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలి. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను మొదట ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్‌లో దాని కొరకు గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఎల్‌హెచ్‌ఎం, ఎస్‌పీపీ పోలీసు అనే యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్‌లో రిజిస్టర్ చేసుకోవాలి, మరిన్ని వివరాలకు పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలి.

9,020 మందికి ఎంఆర్ వ్యాక్సిన్



అబ్బరాజుపాలెంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్న డాక్టర్ అంబేద్కర్

పెదకూరపాడు : 75 తాళ్ళూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పదిరోజులుగా నిర్వహించిన తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌ను 9,020 మంది చిన్నారులకు వేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మేడికొండ అంబేద్కర్ శుక్రవారం తెలిపారు. మండలంలో 10 వేల 316 మంది 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయాల్సి ఉండగా 9,020 మందికి వేసినట్లు ఆయన వివరించారు. ఇంకా 1296 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయాల్సి ఉందని ఆయన వివరించారు. తట్టు, రూబెల్లా పిల్లల శత్రువు, మెదడుకు సంబంధించిన వ్యాధి ఇది కాబట్టి ఇంకా వేయవలసిన చిన్నారులకు ఆయా గ్రామాల్లో వ్యాక్సిన్ వేసే తేదీని ముందుగానే తెలుపుతామని చిన్నారుల తల్లిదండ్రులు మిగిలిన చిన్నారులకు కూడా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటివరకు ఆయా గ్రామాల్లో వేసిన ఎంఆర్ వ్యాక్సిన్‌లో పలువురు చిన్నారులు వ్యాక్సిన్ వేసే తేదీలలో పాఠశాలకు రాకపోవటంతో వేయలేకపోయామని, ఇప్పటికైనా మరలా వేసే సమయాల్లో తప్పనిసరిగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తల్లిదండ్రులు సహకరించాలన్నారు.

విద్యతో సమాజాభివృద్ధి సాధ్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి

బాపట్ల టౌన్ : విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవౌతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక 34వ వార్డు చర్చిలో వయోజన విద్యపై అవగాహన సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, విద్యతో సంపూర్ణజ్ఞానం కలుగుతుందని, వివిధ రంగాల్లో ఉద్యోగవకాశాలు వస్తాయని అన్నారు. దీంతో కుటుంబ ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కుటుంబంలో స్త్రీ విద్యావంతురాలైతే ఆ కుటుంబమంతా విద్యావంతులైనట్లేనన్నారు. సదస్సులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తోట నారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ లేళ్ళ రాంబాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు టి.దయాబాబు, మందపాటి అంద్రేయ, దగ్గుమల్లి సుభాషణరావు, పి.ఇశ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి


మడిలో నుంచి పీకి, కట్టలు కట్టిన వరినారు, మోపులను ట్రాక్టర్‌కు ఎక్కిస్తున్న కూలీలు

పెరిగిన విస్తీర్ణం..తగ్గిన ధర

● సెంటు వరినారు రూ.600 ● గిట్టుబాటు ధర రావడం లేదని రైతుల ఆందోళన

కర్లపాలెం : మండలంలో వరినారు మడులు పోసిన రైతులు గిట్టుబాటు ధర లేక నిరాశకు గురవుతున్నారు. వరినారును విక్రయించేందుకు మండలంలోని కొత్తనందాయపాలెం, పాతనందాయపాలెం, ఏట్రవారిపాలెం, నల్లమోతువారిపాలెం, కర్లపాలెం, ఎం.విరాజుపాలెం రైతులు అధికంగా వరినారుమడులు పోశారు. నానే నాటే దశకు రావడంతో అమ్మేందుకు సిద్ధమయ్యారు. అయితే, గత సంవత్సరం సెంటు వరినారు రూ.2వేలు పలకగా, ఈ ఏడాది సెంటు బీపీటీనారు ధర 600 రూపాయలే ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరినారు పీకేందుకు కూలీలకు 200 నుంచి 300 రూపాయలు చెల్లించాల్సి రావడంతో ఖర్చులు కూడా రావడంలేదని రైతులు అంటున్నారు. గత సంవత్సరంలాగనే వరినారుకు మంచి రేటు ఉంటుందని రైతులు అవసరాన్ని మించి నారుమడులు పోయడంతో డిమాండ్ తగ్గి, గిట్టుబాటు ధర పలకడం లేదు.

'తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం'

చందోలు (పిట్టలవానిపాలెం) : తల్లిపాలు బిడ్డలకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బమ్మ అన్నారు. మండలంలోని చందోలులో బాలింతల గృహాలను సందర్శించి, వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిడ్డకు తల్లిపాలు సంజీవని వంటిదన్నారు. ఇంకా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు షమీన్, మేరున్నీసా తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదు : ఎంపీపీ

బాపట్ల : నంద్యాల ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా జగన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎంపీపీ మానం విజేత అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఉద్దేశపూర్వకంగా మాట్లాడడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడవడమేనన్నారు. ఎన్నికలు జరిగేవరకు జగన్ నంధ్యాలలో పర్యటించకుండా ఎన్నిక సంఘం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

కోటేశ్వరరావు కుటుంబానికి నరేంద్రవర్మ పరామర్శ

బాపట్ల : పట్టణంలోని హయ్యర్‌నగర్‌లో విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన మోటాను కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను శుక్రవారం వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మ పరామర్శించారు. కోటేశ్వరరావు మృతి దురదృష్టకరమన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే ఫౌండేషన్ ద్వారా సాయమందిస్తామని అన్నారు.

వృత్తి విద్యాకోర్సులపై అధ్యాపకులకు శిక్షణ

బాపట్ల : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమ ఆధారిత వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని ఉన్నత విద్యాశాఖ కమిషనరేట్ అడ్మినిస్ట్రేటివ్ సెల్ అధికారి పి.అనిల్ కుమార్ తెలిపారు. బాపట్లలోని ఆంధ్రప్రదేశ్ మానవవనరుల అభివృద్ధి సంస్థలో గత మూడు రోజులుగా వృత్తి నైపుణ్య కోర్సులపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో అనిల్‌కుమార్ మాట్లాడుతూ 29 కోర్సులకు సంబంధించి సిలబస్‌ను తయారు చేసి ఉన్నత విద్యామండలి ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అందజేయటం జరుగుతుందన్నారు. ఆక్వా, సెరికల్చర్, పారామెడికల్‌పై ప్రయోగాత్మకంగా అధ్యాపకులకు శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.అప్పలనాయుడు, చెన్నై రాజీవ్‌గాంధీ ఆక్వాసెంటర్ సాంకేతిక నిపుణులు బాబురావు, రాయల్ మెరైన్ సాంకేతిక నిపుణులు ప్రసన్న, డీజీ చక్రపాణి పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న అనిల్‌కుమార్

సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - లై
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నక్షత్రం
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం) - గౌతమ్‌నంద్
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం) - ఫిదా

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 25, బీర: 20, బెండ: 25, టమోట: 40, దొండ: 16, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 30, చేమ: 30, బంగాళదుంప: 15, ములక్కాయ: 05, సొరకాయ: 15, కీరదోస: 30, గోరుచిక్కుడు: 30.

75శాతం సబ్సిడీపై షుగర్‌గ్రేడ్ విత్తనాలు

ఆఫీసర్స్ వాయిస్


సాహిత్య, పశువైద్యాధికారి

పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం పశుపోషకులకు 75శాతం సబ్సిడీపై షుగర్‌గ్రేడ్ విత్తనాలను అందిస్తున్నది. ఈ విత్తనాల అసలు దర కేజి రూ.420 కాగా, రైతులకు 85 రూపాయలకు అందిస్తోంది. దీనిని పచ్చిమేతగా, మాగుడు గడ్డిలా నిల్వ చేసుకొని పశువులకు వేసుకోవచ్చు. ఈ గడ్డి పంచదారలా తియ్యగా ఉంటుంది. ఈ గడ్డి తిన్న పశువుల్లో పాలఉత్పత్తి పెరగడమేగాక ఆరోగ్యపరంగా మేలు కలుగుతుంది. మాములు జొన్నవిత్తనాల కంటే ఈ షుగర్‌గ్రేడ్ గడ్డిరకం అధిక దిగుబడులు ఇస్తుంది. 4నుంచి 5కోతల వరకు గడ్డి కోసుకోవచ్చు. **- ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం)**

బహిష్కరణ, వెలికి పాల్పడితే కఠిన చర్యలు : తహసీల్దారు

కర్లపాలెం : గ్రామాల్లో గ్రామ బహిష్కరణ, వెలివేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ నూనె వెంకటప్రసాద్, ఎంపీడీవో పులి శరత్ బాబులు చింతాయపాలెంలోని యాదవపాలెం (కృష్ణనగర్) గ్రామస్థులను హెచ్చరించారు. యాదవపాలెంకు చెందిన నల్లమేకల సుబ్బారావు కుటుంబసభ్యులను గ్రామ పెద్దలు పమిడి శ్రీనివాసరావు, ఏలికా శ్రీను, నర్రా లక్ష్మయ్య, నక్కల వీరయ్య, బుర్లరాఘవులు వెలివేశారనే ఫిర్యాదు అందడంతో శుక్రవారం తహసీల్దారు, ఎంపీడీవో, ఏఎస్ఐ, టీడీపీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, నాయకుడు భాస్కరరావు, యాదవపాలెం ప్రజలను పిలిపించి, విచారించారు. ఎవరైనా బహిష్కరణం చేస్తున్నాం అంటే వారిపై కఠినచర్యలు ఉంటాయని తహసీల్దార్ హెచ్చరించారు. బాధితులకు అధికారులు, ప్రజాప్రతినిధులు భరోసానిచ్చారు. అందరూ ఐక్యమత్యంగా ఉండాలని హితవు పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి, దొప్పలపూడి రాజశేఖర్, బుర్ల తిరుపతయ్య, ఆర్ఐ సాంబశివరావు, వీఆర్వో ఏబు తదితరులు ఉన్నారు.


అధికారులకు తమ బాధను తెలుపుతున్న సుబ్బారావు దంపతులు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

కన్యకాపరమేశ్వరికి లక్ష గాజులార్చన



బాపట్ల టౌన్ : పట్టణంలో ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రావణమాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి లక్ష గాజులతో అలంకరించి, అర్చన చేశారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు బూర్లె అనీల్ మాట్లాడుతూ, ప్రజల కోసం హోమాలు, శ్రీ చక్రపూజ చేశామన్నారు. అమ్మ వారికి గతంలో ఎన్నడూ లేనివిధంగా లక్ష గాజుల అలంకరణ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో టి.నారాయణ, సురేష్, రమేష్, గుప్తా, శ్రీనివాసరావు, పల్లయ్యగుప్తా, బాల గంగాధర్‌తిలక్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు కలిగే నిర్ణయాలు తీసుకోవాలి : కృష్ణమోహన్

బాపట్ల : ఉద్యోగులు ప్రజలకు మేలు కలిగే నిర్ణయాలు మాత్రమే తీసుకోవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి కృష్ణమోహన్ తెలిపారు. బాపట్లలోని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శుక్రవారం మంచి పరిపాలనకు విలువలు-నైతికత ఏవిధంగా ఉపయోగపడుతాయో తెలియజేస్తూ 13 జిల్లాల నుంచి వచ్చిన ఉద్యోగులకు 2రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు ప్రజలకు సేవచేసే విషయాల్లో పాటించాల్సిన నైతిక విలువలు, వాటిలో రకాలు, వాటిని పెంపొందించుకోవడానికి ముందుగా ఆంతరంగిక మార్పులను సూచించారు. నైతికత పాటించే విషయంలో ఉద్యోగులు ఒకసారి సంకటిత పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని, అటువంటి సమయంలో ప్రజలకు మంచి జరిగే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. వ్యాపారంలో లాభనష్టాలతో కూడిన బ్యాలెన్స్ షీటును ఏవిధంగా నిర్వహిస్తామో జీవితంలో కూడా మనకి మేలు చేసినవారు, మనం మేలు చేసినవారు అనే లైఫ్ బ్యాలెన్స్‌షీట్‌ను ఎప్పటికప్పుడు సరిచూచుకుంటూ ఉండాలన్నారు. అంతరంగిక పరిపాలనలో భాగంగా మన చుట్టూ పనిచేసే వారితోపాటు కుటుంబ సభ్యులతో కూడా సత్సంబంధాలు ఉండేలా చూచుకోవాలన్నారు. పర్యావరణం మంచి దృక్పథం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమానికి అదనపు సంచాలకుడు కె.ఆర్.బి.హెచ్.వి. చక్రవర్తి అధ్యక్షత వహించగా, 13 జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి కృష్ణమోహన్

విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే : ఎంపీపీ

పిట్టలవానిపాలెం : విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంపీపీ బొలగాని వెంకటసులోచన అన్నారు. మండల కేంద్రంలోని యూపీ పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశం జరిగింది. హాజరైన ఆమె మాట్లాడుతూ పిట్టలవానిపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. అప్పుడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులవుతారన్నారు. సమాజాన్ని ఉన్నత విలువలతో తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులేనన్నారు. రెండేళ్ళ నుంచి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ పిట్టలవానిపాలెం మండలానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చారని అన్నారు. ఇకపై కూడా అలాగే అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. ఎంఈవో ఉయ్యూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు హక్కులతోపాటు బాధ్యతలు మరవకుండా పిల్లలను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల పాత్ర మరువలేనవని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వేగేశన జ్యోతి, శివరామకృష్ణ, బొలగాని నారాయణ, వివిధగ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటసులోచన

వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం

బాపట్ల : బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛతా పక్వాడా 2017 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 15వ తేదీ వరకు కళాశాలలో బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ ఎ.మణి తెలిపారు. తొలుత స్వచ్ఛతపై అవగాహన సదస్సు నిర్వహించి, క్యాంపస్‌లోని అన్నిచోట్లా పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్యాడిసన్‌పేటలో స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

మత్స్యపురి (బాపట్లరూరల్) : మండల పరిధిలోని మత్స్యపురి గ్రామంలో బెల్టుషాపు నిర్వాహకుడిని అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నయనతార తెలిపారు. శుక్రవారం ఉదయం బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని మత్స్యపురి గ్రామం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా బెల్టుషాపు తారస పడినట్టు ఆమె తెలిపారు. బెల్టుషాపు నిర్వాహకుడు నాయుడు శ్రీనివాసరావును అదుపులోనికి తీసుకొని అతని వద్ద ఉన్న ఏడు మద్యం సీసాలను స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. ఆయన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరపరచనున్నట్లు ఆమె చెప్పారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కనుక ఎవరూ నిర్వహించవద్దు అని ఆమె హితవు పలికారు.

విద్యార్థులకు స్వీట్ల పంపిణీ

బాపట్ల : ఉప రాష్ట్రపతిగా ఎం.వెంకయ్యనాయుడు విజయం సాధించడాన్ని హర్షిస్తూ బీజేపీ నాయకులు శుక్రవారం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత రామానుజకూటమిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ కొర్రా వెంకటరామకృష్ణ ఆధ్వర్యంలో వెంకయ్యనాయుడు సేవలను కొనియాడారు. తదుపరి ఏవీవీ హైస్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.శ్రీనివాసరావు, బి.బాలనారాయణ, మువ్వల శ్రీనివాస్, పి.బాలాజి, వి.శంకర్, పర్వతరెడ్డి సుబ్బారావు, బి.శ్రీనివాస్, భైరవరపు భావన్నారాయణ తదితరులు ఉన్నారు.

కార్మిక జెండా తొలగించాలంటున్నవారిపై చర్యలు తీసుకోవాలి

బాపట్ల : మున్సిపల్ కార్యాలయం ఎదుట భీమునిగుంటవాగు పక్కనే ఎంతోకాలంగా మినీలారీలు, ట్రక్కు ఆటోలు పార్కింగ్ చేసుకొని, బాడుగులకు వెళుతున్న కార్మికులను ఇబ్బంది పెడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం మినీలారీ వర్కర్స్, డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎప్పటి నుంచో జెండా ఏర్పాటు చేసుకొని మేడే వేడుకలు జరుపుకుంటున్న తమను ఇబ్బందిపెడుతూ జెండాతోపాటు బోర్డును తొలగించాలని పఠాన్ రాజేష్ అనే వ్యక్తి ఒత్తిడి చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున దీనిపై విచారించి, తమకు న్యాయం చేయాలని ఆర్‌వో బి.శ్యామలాదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్‌వలి, నక్కల చిరంజీవి, జి.శ్యామ్, డి.మోహనరెడ్డి తదితరులు ఉన్నారు.



మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న మినీ లారీ వర్కర్స్, డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

రహదారి ఏర్పాటుకు సర్వే చేయాలి

తహసీల్దారును కోరిన రైతులు



కర్లపాలెం తహసీల్దారుకు వినతి పత్రం సమర్పిస్తున్న ఎం.వి.రాజుపాలెం ముస్లిం సోదరులు

కర్లపాలెం : కర్లపాలెం పంచాయతీలోని ముస్లింల శ్మశానవాటికకు వెళ్ళేందుకు రహదారిని ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలాన్ని ఇవ్వడానికి రైతులు అంగీకరించారు. రహదారి ఏర్పాటుకు స్థలాన్ని ఇవ్వడానికి సర్వే జరపాలని తహసీల్దారు నూనె వెంకటప్రసాద్‌కు శుక్రవారం గ్రామ పెద్దలతో కలిసి వచ్చి, వినతి పత్రం సమర్పించారు. వెంటనే రోడ్డు సర్వే జరిపించాలని కోరారు. ఎంవిరాజుపాలెం నుంచి ముస్లిం శ్మశాన వాటికకు పొలాల నుంచి నేరుగా వచ్చేందుకు రహదారి ఏర్పాటుకు స్థలాన్నిస్తున్నామని రైతులు తెలిపారు. వినతి పత్రం సమర్పించినవారిలో ఎంపీటీసీ బాజి, ముస్లిం మైనార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి అజిజుల్లాబేగ్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శులకు కూడా వినతి పత్రం అందజేశామని తెలిపారు.

బడుగు, బలహీనవర్గాల పిల్లల ఉన్నతికి చేయూత : సాయిబాబు



పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న డాక్టర్ పిసి.సాయిబాబు, వెలగా శివరామయ్య తదితరులు

బాపట్ల : బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహించి, వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసి, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం పటేల్ నగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. సుప్రసిద్ధ ఇంజనీర్ నోరీ గోపాలకృష్ణమూర్తి తనయుడు వాసుదేవ్ సమకూర్చిన అట్టలను ఫోరం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ పేదవిద్యార్థుల ఉన్నతికి పటిష్ఠ చర్యలు తీసుకున్నప్పుడే అంతరాలు అంతమౌతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎల్.ఇందిరా, వెలగా శివరామయ్య, ఉపాధ్యాయులు ఐ.సునీత, ఎం.వి.సురేష్‌బాబు, నోరీ లక్ష్మణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యానికి ఊతం

- మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత
- డ్వాక్రా మహిళలకు పెట్టుబడి రుణాలు
- చేతివృత్తులకు ప్రోత్సాహం
- విఘ్ననాయకుడి గొడుగుల తయారీలో వేమూరు ఎస్టీ కాలనీ మహిళలు
- ఆర్థిక పరిపుష్టి సాధించగలమని ధీమా వ్యక్తం చేస్తున్న అతివలు



విక్రయాలకు సిద్ధంగా రంగురంగుల గొడుగులు

వేమూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా గ్రూపు మహిళలను ప్రోత్సహించేందుకు వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఆర్థిక చేయూతనిస్తోంది. చేతివృత్తుల వారికి పెట్టుబడి రుణాలు సమకూరుస్తూ మహి ళ ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తోంది. ఇందులో భాగంగానే వేమూరు ఎస్టీ కాలనీ వాసులు తమ వృత్తి నైపుణ్యంతో జీవనోపాధి కల్పించుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగా ఇక్కడ 10 మంది మహిళలు కలిసి శ్రీ అరుణా మహిళా గ్రూపును ఏర్పాటు చేశారు. వారిలో ఐదుగురు మహిళలు పంట పొలాల్లో ఎలుకల నిర్మూలనకు బుట్టలు తయారు చేస్తుండగా, మరో ఐదుగురు ప్రత్యేకించి వినాయక చవితి పండుగ సందర్భంగా స్వామి పూజకు ఉపయోగించే గొడుగులు తయారు చేయడం, పట్టాలు కుట్టడం వంటి పనుల్లో నైపుణ్యం పొందారు. ఎనిమిదేళ్ల నుంచి ఇలా గ్రూపు రుణాల ద్వారా జీవనం గడుపుతున్నారు. ఈ ఏడాది గణపతి పూజకు గొడుగులు తయారు చేసి వ్యాపారం చేసుకునేందుకు మండల సమాఖ్య ద్వారా ఏపీఎం జయశ్రీ వారికి రూ.50 వేలు స్త్రీ నిధి రుణం ఇప్పించారు. ఆ సొమ్ముతో ఐదుగురు సభ్యులు మూణ్నెళ్ల నుంచి రంగు రంగుల గొడుగుల తయారీలో నిమగ్నమయ్యారు. ఒక్కొక్కరు వెయ్యి గొడుగులు చొప్పున 5 వేల గొడుగులను వివిధ ఆకృతుల్లో తయారు చేశారు. ఈ నెల 25వ తేదీ వినాయక చవితి పండుగకు వాటిని విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. వీటి తయారీకి ఊలు, దారాలు, ప్లాస్టిక్, ఫ్లవర్స్, స్ట్రాలు, ఇనుప తీగె, బాల్స్, వెదురు పుల్లలు వాడారు. ఎంతో అందంగా రూపుదిద్దుకున్న ఒక్కొక్క గొడుగు తయారీకి రూ.25లు ఖర్చవుతుందని, రూ.40-50లకు విక్రయించనున్నట్లు సభ్యులు తెలిపారు. 8 ఏళ్ల నుంచి తాము తయారు చేసిన గొడుగులను హైదరాబాద్, ఒంగోలు, మచిలీపట్నం, విజయవాడ తదితర ప్రాంతాల్లో విక్రయిస్తున్నామని, మూడు రోజుల పాటు వీధుల్లో దుకాణాలు ఏర్పాటు చేస్తామని గ్రూపు సభ్యులు తెలిపారు. వినాయకుడి దయతో తయారు చేసిన గొడుగులన్నీ అమ్ముడుపోతాయని, తద్వారా వచ్చే లాభం మరో మూడు మాసాల గ్రాసానికి సరిపోతుందని సభ్యులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే తమ లాంటి వారికి సాయపడుతుంటే ఆర్థికంగా పరిపుష్టిని పొందగలమన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.



వినాయక చవితి గొడుగులు తయారు చేస్తున్న డ్వాక్రా గ్రూపు సభ్యులు

సంతోషంగా ఉంది..



ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది. మాలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం మరింత చేయూతనివ్వాలి.

- భూలక్ష్మి, గ్రూపు లీడర్

ఇలాంటి వారిని గుర్తించాం..



మండలంలోని గ్రామాల్లో వృత్తి నైపుణ్యం ఉన్న మహిళలను గుర్తించి వారితో గ్రూపులు ఏర్పాటు చేయించాం. స్త్రీ నిధి రుణాలు అందించి ప్రోత్సాహిస్తున్నాం.

- ఏపీఎం జయశ్రీ

అరటి పండ్లకు పెరిగిన గిరాకీ

● ఒక్కొక్క గెల ధర రూ.600 ● శ్రావణమాసం, పెళ్లిళ్ల సీజన్‌తో డిమాండ్ ● రైతుల్లో ఆనందం

కొల్లూరు : అరటి గెలలకు డిమాండ్ పెరిగింది. మార్కెట్‌లో ఒక్కొక్క గెల రూ.600 వరకు పలుకుతోంది. అరటికి మంచి ధరలు రావడంతో రైతుల మోములో ఆనందం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతం కొల్లూరు, కొల్లిపర, భట్టిప్రోలు, దుగ్గిరాల మండలాల్లోని లంక భూముల్లో రైతులు అరటి తోటలను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తుంటారు. గత సంవత్సరం అరటి గెలలకు గిరాకీ లేకపోవడంతో ఎక్కువ మంది రైతులు తోటలను తీసివేసి కంద, పసుపు తదితర పంటలను సాగు చేస్తున్నారు. కొంత మంది రైతులు మాత్రమే మొక్క తోటలు సాగు చేపట్టారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఇంకొంత మంది రైతులు అరటి సాగుకు పిలకలు విత్తుకున్నారు. ప్రస్తుతం మొక్క తోటల్లో గెలలు పక్వానికి రావడం, మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా గెలలు రాకపోవడం, దీనికి తోడు శ్రావణ మాసం, పెళ్లిళ్ల సీజన్ కావడంతో అరటి గెలలకు విపరీతమైన డిమాండ్ వచ్చింది. కర్పూర గెలలు సైజు, హస్తాలను బట్టి రూ.450-650 వరకు ధరలు పలుకుతున్నాయి. ఆరు హస్తాల చక్రకేళి గెల సైతం రూ.600 పలుకుతోందని రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. గత ఏడాది కలిగిన నష్టాలను అధిగమించవచ్చని మొక్క తోటల నుంచి గెలలు సేకరిస్తున్న రైతులు చెబుతున్నారు. కొల్లూరు, కొల్లిపర ప్రాంతాల్లోని మార్కెట్‌లకు లంక గ్రామాల నుంచి నిత్యం రైతులు అరటి గెలలను సరఫరా చేస్తుంటారు. గుంటూరు, మంగళగిరి, విజయవాడ పట్టణాల్లో మార్కెట్‌లకు గెలలు తరలించినా అక్కడ కూడా ఇదే తరహా ధరలు లభిస్తుండటంతో రైతులు తమకు అందుబాటులో ఉన్న మార్కెట్‌లకు అరటి గెలలు తీసుకుని వచ్చి విక్రయిస్తున్నారు. అరటి గెలల ధరలు ఆశాజనకంగా ఉండటంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



కొల్లూరు మార్కెట్‌కు తీసుకొచ్చిన అరటి గెలలు

మిరప నారుపై ఫైటోఫ్తిరా పిడుగు

● తెగులు నివారణకు..
లాంఫారం శాస్త్రవేత్తల సూచనలు

పొన్నూరు: జిల్లాలోని పలు ప్రాంతాల్లో మిరప నారుమడులలో కొత్తగా సోకిన ఫైటోఫ్తిరా మచ్చతెగులు నివారణ, సూచనల గురించి ఉద్యాన పరిశోధనా స్థానం లాంఫారం శాస్త్రవేత్తలు టి.విజయలక్ష్మి, రజనీ, లాం, పొన్నూరు ఉద్యానశాఖ అధికారులు రాణి, ఎం.అశోక్‌రెడ్డిలు తెలియజేశారు. నారు మడులలో ఫైటోఫ్తిరా మచ్చతెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. ప్రస్తుతం వాతావరణం వర్షాలతో తేమ అధికంగా ఉందన్నారు. ఈ తెగులు త్వరితగతిన వ్యాప్తి చెంది నారు నష్టపోవడానికి అవకాశం ఉందని, ఈ తెగులు ఆశించిన మొక్కల ఆకులపై గోధుమరంగు నీటి మచ్చలు ఏర్పడి క్రమేణా వ్యాపించి నల్లగా కాలిపోయినట్లుగా మారి ఎండిపోయి ఆకులు రాలిపోతాయి. మొక్కలు ఎదుగుదల ఉండదు. దీనిని నివారించటానికి ముందుగా నీరు పెట్టడం తగ్గించాలి. ఈ తెగులు నివారణకు డైమిథొయేట్, మాంకోజెమ్ ఒక గ్రాము లేదా ఫజనామిడాన్, మాంకోజెబ్ 2.5 గ్రాముల నీటిలో కలిపి పిచికారీ చేసి నివారించుకోవచ్చు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో నారుమళ్ల తెగులు, కొయనోఫొరా ఎండు తెగులు ఆశించటానికి అవకాశం ఉంది. నారుమళ్ల తెగులు నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి భూమి బాగా కలిసేలా పిచికారీ చేయాలి. కొయనోఫొరా తెగులు ఆశించినప్పుడు కాండం మీద నీటి మచ్చలు ఏర్పడి కుళ్లిపోయి మొక్కలు చనిపోతాయి. దీని నివారణకు పది లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్‌తో పాటు ఒకగ్రాము స్ట్రెప్టోసైక్లిన్ కానీ, రెండు గ్రాముల ప్లాంటోమైసిన్‌గానీ కలిపి పిచికారీ చేయాలి. ఈ తెగులు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మిరప నారుమడులలో ఆశించి ఉందని రైతులు అప్రమత్తంగా ఉండి లాం ఉద్యాన శాస్త్రవేత్తలు సూచనలు పాటించి నివారించుకోవాలని కోరారు.



తెగులుసోకిన మిరపనారును పరిశీలిస్తున్న లాం ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు

ఖాళీ పళ్లేలతో వ్యవసాయ విద్యార్థుల నిరసన

బాపట్ల టౌన్ : జీవో నెంబర్ 64ను రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కళాశాల విద్యార్థుల నిరసనలు కొనసాగుతున్నాయి. కళాశాల ప్రధానగేటు వద్ద శుక్రవారం ఖాళీ పళ్లేలతో వినూత్నరీతిలో విద్యార్థులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే జీవోను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధ్యాపకులు కళాశాల లోపలకు వెళ్లేందుకు ప్రయత్నించిన అధ్యాపకులను గేటు వద్దే అడ్డుకొని గేటు ముందే కుర్చోవాలని విద్యార్థులు కోరారు. దీంతో అధ్యాపకులు చేసేదేమీలేక కళాశాల ముందే టెంట్ ఏర్పాటు చేసుకొని విద్యార్థులతోపాటు కుర్చున్నారు. విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వానలో తడుస్తూ రిలే నిరాహార దీక్ష చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు అన్ని వ్యవసాయ కళాశాలల్లో ఆందోళన చేపడుతామని విద్యార్థులు తెలియజేశారు.



ఖాళీపళ్లేలతో విద్యార్థుల నిరసన

గుంటూరు చానల్‌కు నిధులు కేటాయించడం హర్షణీయం

● డెల్టా పరిరక్షణ సమితి అధ్యక్షుడు శేషగిరిరావు

వేమూరు : గుంటూరు చానల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు నిధులు కేటాయించడం హర్షణీయమని డెల్టా పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ వేమూరి శేషగిరిరావు అన్నారు. శుక్రవారం ఆయన వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ మంగళగిరి, గుంటూరు, ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గాల్లో విస్తరించిన ఈ చానల్ పరిధిలో 33 గ్రామాలుండగా, 27 వేల ఎకరాల ఆయకట్టు ఉందని, 34 చెరువుల ద్వారా గ్రామాలకు మంచి నీరు అందుతోందన్నారు. గుంటూరు కార్పొరేషన్, మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీల ప్రజలకు తద్వారా మంచి నీరు అందుతోందన్నారు. దీనితోపాటు గుంటూరు చానల్ తూర్పు కాల్వ కట్టని 60 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమితి సభ్యులు దానబోయిన నరసయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శేషగిరిరావు

'జగన్‌ను పిచ్చాసుపత్రిలో చేర్పించాలి'

తెనాలి రూరల్ : వైసీపీ అధ్యక్షుడు జగన్‌ను పిచ్చాసుపత్రిలో చేర్చాల్సిన సమయం ఆసన్నమైందని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సౌపాటి కిరణ్ విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ, నంద్యాల ఉప ఎన్నికలలో ఓడిపోతామన్న భయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబును ఉరి తీసినా పాపం లేదని, నడిరోడ్డులో కాల్చి చంపాలని పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. జగన్‌ది తీవ్రవాద మనస్తత్వమని, అందుకే ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ సలహాదారుగా పెట్టుకున్న ప్రశాంత్ కిషోర్ సలహా మేరకే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణం చంద్రబాబుకు క్షమాపణ లు చెప్పకపోతే తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నలుకురి రమేష్, టీడీపీ నాయకులు అత్తోట వందనం, గొరికపూడి ప్రవర్ధనవర్మ, రావూరి ఆనంద్, దొప్పలపూడి శ్యాం, కొమ్మూరి వెంకటేశ్వర్లు, బొబ్బిలిపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసరావుపేట: విద్యుత్ వార్షిక మరమ్మతులు పురస్కరించుకొని పట్టణంలోని వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేస్తున్నట్టు ఏఈ కే రాంబాబు శుక్రవారం తెలిపారు. బరంపేట, గుంటూరు, చిలకలూరిపేట, సత్తెనపల్లి రహదారులు, మల్లమ్మ సెంటర్, శివుని విగ్రహం సెంటర్, పాతూరు, పల్నాడు రోడ్డు, పెద చెరువు, ఎన్‌జీవో కాలనీ, రెడ్డినగర్, శిశు మందిర్ రోడ్డు, బీసీ కాలనీ, సాయి నగర్, చంద్రబాబు నాయుడు కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

వినియోగదారులు ఈ మార్పును గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

ఉప రాష్ట్రపతి పదవికి వెంకయ్య వన్నె తెస్తారు

బీజేపీ సీనియర్ నేత యడ్లపాటి రాఘునాథబాబు

నరసరావుపేట టౌన్: ఉప రాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్‌గా పక్షపాత ధోరణి లేకుండా బాధ్యతలు నిర్వహించి వెంకయ్య నాయుడు పదవికి వన్నె తెస్తారని బీజేపీ సీనియర్ నేత యడ్లపాటి రాఘునాథబాబు అన్నారు. శుక్రవారం స్థానిక సత్తెపల్లి రోడ్డులోని వాసవి కల్యాణ మండపంలో బీజేపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యడ్లపాటి రాఘునాథ బాబు మాట్లాడుతూ దక్షిణ భారతదేశానికి చెందిన ఎం వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయటం ఆనందకరమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్రపతి కోవింద్, స్పీకర్ సుమిత్ర మహాజన్, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు నలుగురు సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రాష్ట్రపతి కోవింద్ ప్రత్యేకించి వెనుకబడిన తరగతుల వారని, సామాన్య ప్రజల భావాలు తెలిసిన వ్యక్తులని చెప్పారు. వారితో దేశానికి మేలు జరుగుతుందన్నారు. వెంకయ్య నాయుడు ఆర్ఎస్ఎస్‌కు ప్రభావితమై అందులో చేరి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నారన్నారు. ఆయనకు రాష్ట్రపతి పదవి రావటం కాకతాళీయం కాదన్నారు. జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నలబోతు వెంకటరావు మాట్లాడుతూ 13వ ఉప రాష్ట్రపతిగా తెలుగువాడైన వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేయటం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రానికి పట్టుబట్టి నిధులు తేవటం, పోలవరానికి కృషి చేయటం, అనేక విద్యా సంస్థలు తేవటంలో ఆయన సాయం మరువలేనిదన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా ఏపీకి గృహాలు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్‌ను పదవీ వీచ్యుతుడిని చేసినప్పుడు ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నడిపారని, ఐతే అప్పుడు మంత్రి పదవి ఇస్తామని చెప్పినా పార్టీలో కొనసాగారన్నారు.

ఈ సమావేశంలో వల్లెపు కృపారావు, చెరుకూరి ప్రసాదు, ఇత్తడి కిరణ్, కాకుమాను వెంకట కోటేశ్వరరావు, చిరుమామిళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న బీజేపీ సీనియర్ నేత యడ్లపాటి రఘునాథబాబు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నలబోతు వెంకటరావు తదితరులు



సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ, పరికరాల వినియోగంపై నమూనా చూపిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నరసరావుపేట లీగల్: పట్టణంలోని పనసతోటలోని మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో స్థానిక అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణపై, అత్యవసర సమయంలో వ్యవహరించవలసిన తీరు తెన్నులపై సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యశాలలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎవరైనా గాయ పడినప్పుడు, స్పృహ కోల్పోయిన వారిని పైనుంచి కిందకు, కింద నుంచిపై అంతస్థులకు, అంబులెన్స్‌కు తీసుకు వెళ్ళేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ పరికరాల వినియోగాన్ని డెమో చేసి చూపించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పీ సాంబశివరావు, పీకే పాండు రంగారావు, ఎం ప్రసాదు, పీ శ్రీరామమూర్తి, టీ కోటేశ్వరరావు, కే శ్రీనివాసరావు, కేవీఎస్‌కే రెడ్డి, షేక్ మస్తాన్, ఎస్ సాంబశివరావులు పాల్గొన్నారు.



క్రికెట్ ఆడుతున్న గుంటూరు - శ్రీకాకుళం జట్లు

147 పరుగులకు శ్రీకాకుళం జట్టు ఆలౌట్

అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో తలపడిన గుంటూరు

నరసరావుపేట టౌన్: ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ మైదానంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ - 16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు జరిగాయి. శుక్రవారం గుంటూరు, శ్రీకాకుళం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 147 పరుగులకు ఆల్ అవుట్ అయింది. జట్టులోని సూర్య కిరణ్ 38, తేజ 25 పరుగులు చేశారు. గుంటూరు జట్టులోని అభిషేక్ నాలుగు, అక్షయ్ మూడు, అఖిల్ రెండు వికెట్లు చొప్పున సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన గుంటూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 15 పరుగులు చేసింది. రషీద్ 11 పరుగులతో, అఖిల్ ఒక పరుగుతో ఆడుతున్నారు. శ్రీకాకుళం జట్టులోని యూ తరుణ్ రెండు వికెట్లు సాధించారు. శనివారం రెండవ రోజు ఆట కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

పోటీలను అండర్ - 16 రాష్ట్ర సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎల్ఎన్ ప్రసాదరెడ్డి, జిల్లా సెలెక్టర్ పీ అమరనాథ్, ఆంధ్రా అసోసియేషన్ కోచ్ యూ కృష్ణారావు, గ్రౌండ్ కో-ఆర్డినేటర్ కేవీ పురుషోత్తమరావులు పర్యవేక్షించారు.

వివాహిత అదృశ్యం కేసు నమోదు



మౌనిక

నరసరావుపేట లీగల్: తన కుమార్తె మౌనిక (22) కనిపించటం లేదని మండలంలోని యల్లమంద గ్రామానికి చెందిన గుదె శ్రీనివాసరావు శుక్రవారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రూరల్ ఎస్ఐ బ్రహ్మం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యల్లమందకు చెందిన శ్రీనివాసరావు కుమార్తెను మూడు సంవత్సరాల క్రితం నాదెండ్ల మండలం కనపర్తి గ్రామానికి చెందిన యువకునికి ఇచ్చి వివాహం చేశారు. ఏడు నెలల క్రితం భార్య భర్తల మధ్య స్వల్ప విభేదాలు ఏర్పడటంతో మౌనిక పుట్టింటికి వచ్చిందన్నారు. ఈ నెల 10న తాను, తన భార్య ఇనిమెళ్ల గ్రామంలో బంధువుల కర్మకాండకు వెళ్లామని సాయంత్రం ఇంటికి వచ్చే సరికి తమ కుమార్తె ఇంట్లో లేదని వెతికినా కనిపించకపోయేసరికి ఫిర్యాదు చేస్తున్నట్లు శ్రీనివాసరావు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

మహంకాళి ఆలయంలో వరలక్ష్మి వ్రతం



ప్రత్యేక అలంకరణలో మహంకాళి

నరసరావుపేట టౌన్: మండలంలోని ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు జరిగాయి. సామూహిక వరలక్ష్మి వ్రతం, కుంకుమార్చన నిర్వహించారు. గోపూజ జరిగింది. ఆలయ అర్చకులు కే సుధాకర్ శర్మ, ఎన్ కాళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాలలో ఆలయ ఛైర్మన్ అల్లూరి శ్రీనివాసరావు, సభ్యులు దేవిశెట్టి శ్రీనివాస గుప్తా, రాజవరపు వీరాంజనేయులు, రాజవరపు సాంబశివరావు, ఆలయ మేనేజర్ పుణ్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీలక్ష్మి హోమం

ఘనంగా శ్రీలక్ష్మి హోమం

నరసరావుపేట: కోటప్పకొండ రోడ్డులోని శ్రీగోదా పద్మావతి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీలక్ష్మి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి విశేష పూజలు జరిగాయి. పూజల్లో భక్తులు పాల్గొని హోమ కార్యక్రమానికి హాజరయ్యారు. ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త మల్లేపెద్ది సాంబశివరావు పర్యవేక్షించారు. కాగా పట్టణంలోని వివిధ ఆలయాల్లో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృంగేరి శంకరమఠంలో శారదాదేవి అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు. గంగా పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు వాకాణి కోదండ రామదీక్షితులు పూజలను నిర్వహించారు. వడ్లమూడివారిపాలెంలోని నీలకంఠేశ్వర స్వామి, విప్పర్లలోని వల్లభేశ్వరస్వామి, రొంపిచర్లలోని శంకర స్వామి, మాచవరం, పరగటిచర్ల, వీరవట్నం గ్రామాలలోని రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో అమ్మవారికి పూజలను అర్చకులు నిర్వహించారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ ఛైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాధం
విజేత	లై
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:50, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:30, పచ్చిమిర్చి:50, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:25, దొండ: 20, క్యాబేజి:25, కాకర:40, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:40, కీరదోస:40, సొరకాయ(1):10, ములక్కాయ(1):రూ.10

నిరుపయోగంగా ఉన్న

ప్రభుత్వ భవనాలను పరిశీలించిన విజిలెన్స్ డీఎస్పీ



రొంపిచర్లలోని పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించి వస్తున్న విజిలెన్స్ డీఎస్పీ, అసిస్టెంట్ ఇంజనీరు తదితరులు

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలో నూతనంగా నిర్మించిన, గతంలో నిర్మించిన పీహెచ్‌సీ, పోలీసు క్వార్టర్స్‌ను విజిలెన్స్ డీఎస్పీ వీవీ రమణ కుమార్ శుక్రవారం పరిశీలించారు. పీహెచ్‌సీ పరిసరాలను, పగిలిన కిటికీ అద్దాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎప్పుడు కట్టింది?, ప్రస్తుతం ఎక్కడ ఆరోగ్య కేంద్రం నడుస్తున్నది అనే వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పీ పాఠశాల వెనుక ఉన్న పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డీఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ధనంతో నిర్మించి ఉపయోగించని భవనాల వివరాలు సేకరించటానికి వచ్చినట్లు తెలిపారు. వీటిని ప్రజలు వినియోగించుకొనేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అసిస్టెంట్ ఇంజనీరు ఏ శ్రీనివాసరావు, ఎస్‌ఐ ఎన్ శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

రొంపిచర్లలో మూడు ఎకరాల గడ్డి వామి దగ్ధం

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలో షేక్ చిన ఖాశిం సైదాకు చెందిన మూడు ఎకరాల వరి గడ్డి వామి శుక్రవారం దగ్ధమైంది. ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు. మంటలను గుర్తించిన స్థానికులు వెంటనే నీటితో ఆర్పేందుకు ప్రయత్నించారు. రూ.45 వేలు ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితులు తెలిపారు.

ఫ్రీడమ్ ఫెస్ట్‌లో నవ భారత్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి తదితరులు

నరసరావుపేట టౌన్: పట్టణంలోని ఎల్‌జీ షోరూం నిర్వహించిన ఫ్రీడమ్ ఫెస్ట్ నిర్వహించిన నవ భారత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారని హెచ్‌ఎం గడ్డం భూపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలరింగ్ విభాగంలో డీ కళ్యాణ్, జీ సాయి వంశీధర్‌రెడ్డిలకు మొదటి, రెండవ బహుమతులు వచ్చాయన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుడు చల్లా జానకిరామిరెడ్డి, సిబ్బంది అభినందించారు.

చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు



నరసరావుపేట టౌన్: స్థానిక ప్రకాష్ నగర్‌లోని రవీంద్ర భారతీ స్కూల్‌లో శుక్రవారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు ఘనంగా నిర్వహించారు. పోలీసు, లాయర్, డాక్టర్ తదితర వస్త్రాధరణలో చిన్నారులు అలరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పీ రామాంజనేయులు, ఏజీఎం భాస్కరరావు, డీన్ శశిధర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల ద్వారా ఉపాధి హామీ పనులు

ఏపీఎం వాసుబాబు

నకరికల్లు: స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యులను చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వెలుగుకు అనుసంధానం చేశారని ఏపీఎం జీ వాసుబాబు తెలిపారు. వెలుగులో ఉపాధి హామీ ద్వారా ప్రస్తుతం మూడు రకాలైన పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఉద్యాన వన పంటలు 18 మంది రైతులకు 42 హెక్టార్లలో బత్తాయి, మామిడి, నిమ్మ, గంగిరేగి వంట పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీఎంఐపీ అధికారుల ప్రాథమిక పరిశీలన పూర్తయిందని ఆయన చెప్పారు. పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటులో భాగంగా మండలంలో 58 మంది రైతులు 63 ఎకరాల్లో పశుగ్రాసాలను పెంచే కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

మొక్కల పెంపకంలో భాగంగా మండలానికి 5200 పెంచాలని లక్ష్యం నిర్దేశించగా ఇప్పటివరకు 1200 మొక్కలు నాటినట్లు వాసుబాబు తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)తోడ్పాటుతో ఈ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో ఈ పథకాలపై మరింత అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

14న రాధా కృష్ణుల వేషధారణ పోటీలు

నరసరావుపేట టౌన్: పట్టణంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాధాకృష్ణుల వేషధారణ పోటీలు జరుగుతాయని శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చేగు వేంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనే వివిధ పాఠశాలల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎవరికి వారు వేషాధారణలతో కార్యక్రమానికి తీసుకు రావాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్‌తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఉంటుందన్నారు.

శ్రీకృష్ణుడు, బలరాముడు, రుక్మిణి, రాధా, సత్యభామ, గొల్లభామ, గోపిక, కుచేలుడు, మీన, లక్ష్మీదేవి, గోపాలుడు వేషధారణలతో రావాలని, గ్రూపు డ్యాన్స్ పోటీకి ప్రత్యేక బహుమతులు ఉన్నాయన్నారు.

బాధ్యతతో పని చేసే వారికి సమాజంలో గౌరవం: ఎంఈవో

నకరికల్లు: బాధ్యతతో పనిచేస్తే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ఎంఈవో మన్నెం రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని చీమలమర్రి గ్రామంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న మేడికొండ పరమేశ్వరరెడ్డిని ఘనంగా సత్కరించారు. పరమేశ్వరరెడ్డి విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే రమేష్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ బీ మల్లిఖార్జునరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు

నరసరావుపేట రూరల్: తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఏకేసీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేఆర్‌జే కెన్నడీ బాబు మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు పాటించవలసిన మెళకువలు, భావ వ్యక్తీకరణ నైపుణ్యాల గురించి వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యం చేరుకోవటానికి కష్టించి పని చేయాలని, మారుతున్న సమాజంలో మనుషుల మానసిక పరిస్థితి కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

చీమలమర్రిలో పాల రైతులకు బోనస్‌పంపిణీ

చీమలమర్రి (నకరికల్లు): పాలఉత్పత్తిదారులకు సంగం డైరీ పాల కేంద్రంలో మండలంలోని చీమలమర్రి గ్రామంలో రూ.8.84 లక్షల బోనస్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. పాల ఉత్పత్తిదారులకు రూ.90 వేల ప్రమాదబీమా, రూ.40 వేల సాధారణ బీమా సౌకర్యం కల్పించడంతో పాటు వారి పిల్లలకు 9,10 తరగతుల్లో, ఇంటర్‌లో సంవత్సరానికి రూ.1200 చొప్పున ఉపకార వేతనాలు చెల్లిస్తున్నట్లు సంగం డైరీ డైరక్టర్ పోపూరి కృష్ణారావు తెలిపారు. బోనస్ పంపిణీలో పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుతూ పశువులకు ప్రతి నెలా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. బోనస్‌ను సంగం డైరీ నుంచి రూ.6.92 లక్షలు, పాల కేంద్రం నుంచి రూ.1.92 లక్షలు చెల్లిస్తున్నట్లు పాలకేంద్రం కార్యదర్శి పచ్చల ఏడుకొండలరావు తెలిపారు. పాల ఉత్పత్తిలో పెమ్మసాని గురుబ్రహ్మం, గంగవరపు జగన్మోహన్‌రావు, యెండ్లూరి వెంకటేశ్వర్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు.

ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎస్ అంజిరెడ్డి, ఎస్ శ్రీకాంత్, చీమలమర్రి పాల కేంద్రం అధ్యక్షుడు ముప్పాళ్ల ఆంజనేయులు, టెస్టర్ పెమ్మసాని కోటయ్య, సహాయకుడు శాఖమూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

నకరికల్లు: రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం రాత్రి శ్రీ వేంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాల వద్ద చోటు చేసుకుంది. రాజుపాలెం మండలం ఇనిమెట్లకు చెందిన నూర్‌భాషాసైదులును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన సైదులును చికిత్స నిమిత్తం నకరికల్లు వైద్యశాలకు తరలించారు.

సాగర్ కాలువ ప్రాజెక్టులో ఈశ్వర్ విద్యార్థులకు శిక్షణ



నాగార్జున సాగర్‌ను సందర్శించిన ఈశ్వర్ ఇంజనీరింగ్ విద్యార్థులు

నరసరావుపేట రూరల్: ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నాగార్జున సాగర్, జవహర్ కాలువ ప్రాజెక్టు విభాగంలో వారం రోజుల శిక్షణ, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని పూర్తి చేశారని ప్రిన్సిపల్ డాక్టర్ వీ మూర్తిరావు ఖోకలే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట కాలువల రూపకల్పన, పర్యవేక్షణ గురించి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్‌వీఎల్‌పీ రమణారావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి టీ సాంబశివరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ ఖాశిం, కళాశాల చైర్మన్ షేక్ మీరావలి, కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్, ఎండీ మస్తాన్ షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయ భూములను దళితులు, ముస్లింలకే ఇవ్వాలని ఆందోళన

నకరికల్లు: దేవాలయ భూములను ముస్లింలకు, దళితులకే కేటాయించాలని కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సంజీవ కుమారిని వినతి పత్రం అందజేశారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్వర స్వామి, మరో శివాలయ భూములన్నింటినీ పేదలు సాగు చేసుకుంటున్నారని పీడీఎం మస్తాన్‌వలి తహసీల్దార్‌కు వివరించారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములను పేదలకు కౌలుకు ఇచ్చే విధంగా రెవెన్యూ, దేవాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, పలువురు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

'దళితుల భూములను ఆక్రమించుకుంటున్నారు'

రొంపిచర్ల: మండలంలోని ఆరేపల్లి గ్రామంలో పలువురు దళితుల భూములను ఆక్రమించుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు బూదాల బాబూరావు శుక్రవారం తెలిపారు. ఆరుగురికి చెందిన భూముల్లో ప్రొక్లైనర్ ద్వారా కాలువలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పొలం హక్కుదారులు వెళ్ళి ప్రశ్నించటంతో స్వల్ప ఘర్షణ జరిగిందన్నారు. సమాచారాన్ని తహసీల్దార్ కే నాసరయ్యకు తెలియజేసినట్లు బాబూరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

ఈపూరు: మండలంలోని కొండ్రముట్ల గ్రామసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. అగ్నిగుండాల గ్రామానికి చెందిన బోతుల ఏసోబు, పొలిచర్ల ప్రసాద్, కె.రాంబాబులు పెళ్లి పనుల నిమిత్తం వినుకొండ వెళ్లి ద్విచక్రవాహనంపై వస్తుండగా కొండ్రముట్ల సమీపంలో ఎదురుగా మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రులను 108 సాయంతో వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

'సదస్సును విజయవంతం చేయాలి'

వినుకొండ: 70 సంవత్సరాల స్వాతంత్ర్యం-మహిళలు అనే అంశంపై గుంటూరులో ఈ నెల 14న జరగనున్న సెమీనార్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.శివకుమారి పిలుపునిచ్చారు. స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. శ్రామిక మహిళలు ఈ సెమినార్‌లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

నిరుపయోగంగా ఉన్న

ప్రభుత్వ భవనాలను పరిశీలించిన విజిలెన్స్ డీఎస్పీ



రొంపిచర్లలోని పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించి వస్తున్న విజిలెన్స్ డీఎస్పీ, అసిస్టెంట్ ఇంజనీరు తదితరులు

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలో నూతనంగా నిర్మించిన, గతంలో నిర్మించిన పీహెచ్‌సీ, పోలీసు క్వార్టర్స్‌ను విజిలెన్స్ డీఎస్పీ వీవీ రమణ కుమార్ శుక్రవారం పరిశీలించారు. పీహెచ్‌సీ పరిసరాలను, పగిలిన కిటికీ అద్దాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎప్పుడు కట్టింది?, ప్రస్తుతం ఎక్కడ ఆరోగ్య కేంద్రం నడుస్తున్నది అనే వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పీ పాఠశాల వెనుక ఉన్న పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ డీఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ధనంతో నిర్మించి ఉపయోగించని భవనాల వివరాలు సేకరించటానికి వచ్చినట్లు తెలిపారు. వీటిని ప్రజలు వినియోగించుకొనేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అసిస్టెంట్ ఇంజనీరు ఏ శ్రీనివాసరావు, ఎస్‌ఐ ఎన్ శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

రొంపిచర్లలో మూడు ఎకరాల గడ్డి వామి దగ్ధం

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలో షేక్ చిన ఖాశిం సైదాకు చెందిన మూడు ఎకరాల వరి గడ్డి వామి శుక్రవారం దగ్ధమైంది. ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు. మంటలను గుర్తించిన స్థానికులు వెంటనే నీటితో ఆర్పేందుకు ప్రయత్నించారు. రూ.45 వేలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

ఫ్రీడమ్ ఫెస్ట్‌లో నవ భారత్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి తదితరులు

నరసరావుపేట టౌన్: పట్టణంలోని ఎల్‌జీ షోరూం నిర్వహించిన ఫ్రీడమ్ ఫెస్ట్ నిర్వహించిన నవ భారత్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారని హెచ్‌ఎం గడ్డం భూపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలరింగ్ విభాగంలో జీ కళ్యాణ్, జీ సాయి వంశీధర్‌రెడ్డిలకు మొదటి, రెండవ బహుమతులు వచ్చాయన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయుడు చల్లా జానకిరామిరెడ్డి, సిబ్బంది అభినందించారు.

చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు



నరసరావుపేట టౌన్: స్థానిక ప్రకాష్ నగర్‌లోని రవీంద్ర భారతీ స్కూల్‌లో శుక్రవారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు ఘనంగా నిర్వహించారు. పోలీసు, లాయర్, డాక్టర్ తదితర వస్త్రాధరణలో చిన్నారులు అలరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పీ రామాంజనేయులు, ఏజీఎం భాస్కరరావు, డీన్ శిఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల ద్వారా ఉపాధి హామీ పనులు

ఏపీఎం వాసుబాబు

నకరికల్లు: స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యులను చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వెలుగుకు అనుసంధానం చేశారని ఏపీఎం జీ వాసుబాబు తెలిపారు. వెలుగులో ఉపాధి హామీ ద్వారా ప్రస్తుతం మూడు రకాలైన పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఉద్యాన వన పంటలు 18 మంది రైతులకు 42 హెక్టార్లలో బత్తాయి, మామిడి, నిమ్మ, గంగిరేగి వంట పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఏపీఎంవీ అధికారుల ప్రాథమిక పరిశీలన పూర్తయిందని ఆయన చెప్పారు. పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటులో భాగంగా మండలంలో 58 మంది రైతులు 63 ఎకరాల్లో పశుగ్రాసాలను పెంచే కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

మొక్కల పెంపకంలో భాగంగా మండలానికి 5200 పెంచాలని లక్ష్యం నిర్దేశించగా ఇప్పటివరకు 1200 మొక్కలు నాటినట్లు వాసుబాబు తెలిపారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్)తోడ్పాటుతో ఈ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో ఈ పథకాలపై మరింత అవగాహన కల్పించేందుకు గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

14న రాధా కృష్ణుల వేషధారణ పోటీలు

నరసరావుపేట టౌన్: పట్టణంలోని ఏఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రాధాకృష్ణుల వేషధారణ పోటీలు జరుగుతాయని శ్రీవాసవి మిత్రమండలి అధ్యక్షుడు చేగు వేంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనే వివిధ పాఠశాలల విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎవరికి వారు వేషాధారణలతో కార్యక్రమానికి తీసుకు రావాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్‌తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ఉంటుందన్నారు. శ్రీకృష్ణుడు, బలరాముడు, రుక్మిణి, రాధా, సత్యభామ, గొల్లభామ, గోపిక, కుచేలుడు, మీన, లక్ష్మీదేవి, గోపాలుడు వేషధారణలతో రావాలని, గ్రూపు డ్యాన్స్ పోటీకి ప్రత్యేక బహుమతులు ఉన్నాయన్నారు.

బాధ్యతతో పని చేసే వారికి సమాజంలో గౌరవం: ఎంఈవో

నకరికల్లు: బాధ్యతతో పనిచేస్తే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని ఎంఈవో మన్నెం రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని చీమలమర్రి గ్రామంలో పనిచేసి బదిలీపై వెళ్తున్న మేడికొండ పరమేశ్వరరెడ్డిని ఘనంగా సత్కరించారు. పరమేశ్వరరెడ్డి విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే రమేష్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ బీ మల్లిఖార్జునరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు

నరసరావుపేట రూరల్: తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఏకేసీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేఆర్‌జే కెన్నడీ బాబు మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులు పాటించవలసిన మెళకువలు, భావ వ్యక్తీకరణ నైపుణ్యాల గురించి వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యం చేరుకోవటానికి కష్టించి పని చేయాలని, మారుతున్న సమాజంలో మనుషుల మానసిక పరిస్థితి కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

చీమలమర్రిలో పాల రైతులకు బోనస్‌పంపిణీ

చీమలమర్రి (నకరికల్లు): పాలఉత్పత్తిదారులకు సంగం డైరీ పాల కేంద్రంలో మండలంలోని చీమలమర్రి గ్రామంలో రూ.8.84 లక్షల బోనస్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. పాల ఉత్పత్తిదారులకు రూ.90 వేల ప్రమాదబీమా, రూ.40 వేల సాధారణ బీమా సౌకర్యం కల్పించడంతో పాటు వారి పిల్లలకు 9,10 తరగతుల్లో, ఇంటర్‌లో సంవత్సరానికి రూ.1200 చొప్పున ఉపకార వేతనాలు చెల్లిస్తున్నట్లు సంగం డైరీ డైరక్టర్ పోపూరి కృష్ణారావు తెలిపారు. బోనస్ పంపిణీలో పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుతూ పశువులకు ప్రతి నెలా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. బోనస్‌ను సంగం డైరీ నుంచి రూ.6.92 లక్షలు, పాల కేంద్రం నుంచి రూ.1.92 లక్షలు చెల్లిస్తున్నట్లు పాలకేంద్రం కార్యదర్శి పచ్చల ఏడుకొండలరావు తెలిపారు. పాల ఉత్పత్తిలో పెమ్మసాని గురుబ్రహ్మం, గంగవరపు జగన్మోహన్‌రావు, యెండ్లూరి వెంకటేశ్వర్లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు.

ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎస్ అంజిరెడ్డి, ఎస్ శ్రీకాంత్, చీమలమర్రి పాల కేంద్రం అధ్యక్షుడు ముప్పాళ్ల ఆంజనేయులు, టెస్టర్ పెమ్మసాని కోటయ్య, సహాయకుడు శాఖమూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

నకరికల్లు: రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన గురువారం రాత్రి శ్రీ వేంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాల వద్ద చోటు చేసుకుంది. రాజుపాలెం మండలం ఇనిమెట్లకు చెందిన నూర్‌భాషాసైదులును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన సైదులును చికిత్స నిమిత్తం నకరికల్లు వైద్యశాలకు తరలించారు.

సాగర్ కాలువ ప్రాజెక్టులో ఈశ్వర్ విద్యార్థులకు శిక్షణ



నాగార్జున సాగర్‌ను సందర్శించిన ఈశ్వర్ ఇంజనీరింగ్ విద్యార్థులు

నరసరావుపేట రూరల్: ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నాగార్జున సాగర్, జవహర్ కాలువ ప్రాజెక్టు విభాగంలో వారం రోజుల శిక్షణ, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని పూర్తి చేశారని ప్రిన్సిపల్ డాక్టర్ వీ మూర్తిరావు ఖోకలే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట కాలువల రూపకల్పన, పర్యవేక్షణ గురించి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్‌వీఎల్‌పీ రమణారావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి టీ సాంబశివరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ ఖాశిం, కళాశాల ఛైర్మన్ షేక్ మీరావలి, కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్, ఎండీ మస్తాన్ షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయ భూములను దళితులు, ముస్లింలకే ఇవ్వాలని ఆందోళన

నకరికల్లు: దేవాలయ భూములను ముస్లింలకు, దళితులకే కేటాయించాలని కోరుతూ శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సంజీవ కుమారిని వినతి పత్రం అందజేశారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్వర స్వామి, మరో శివాలయ భూములన్నింటినీ పేదలు సాగు చేసుకుంటున్నారని పీడీఎం మస్తాన్‌వలి తహసీల్దార్‌కు వివరించారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములను పేదలకు కౌలుకు ఇచ్చే విధంగా రెవెన్యూ, దేవాలయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, పలువురు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

'దళితుల భూములను ఆక్రమించుకుంటున్నారు'

రొంపిచర్ల: మండలంలోని ఆరేపల్లి గ్రామంలో పలువురు దళితుల భూములను ఆక్రమించుకొనేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు బూదాల బాబూరావు శుక్రవారం తెలిపారు. ఆరుగురికి చెందిన భూముల్లో ప్రొక్లైనర్ ద్వారా కాలువలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పొలం హక్కుదారులు వెళ్ళి ప్రశ్నించటంతో స్వల్ప ఘర్షణ జరిగిందన్నారు. సమాచారాన్ని తహసీల్దార్ కే నాసరయ్యకు తెలియజేసినట్లు బాబూరావు తెలిపారు.

ప్రత్తిపాడు వార్తలు

సీఎంపై విమర్శలు తగవు

పొన్నూరుటౌన్: సీఎం చంద్రబాబుపై విమర్శలు తగవని ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ మాజీ డైరెక్టర్ కొసరాజు వెంకటరాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ప్రతి పక్ష నేతలు వాడుతున్న భాషను మేధావులు, ప్రజలు అసహించుకుంటున్నారన్నారు. వ్యాపార వర్గాలతో పాటు మైనార్టీలూ ఈ ప్రచారంపై భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికలకు ఎన్నికల కమిషన్ పూర్తి బందోబస్తు కల్పించి స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా చూడాలని కోరారు. గుజరాత్ రాజ్య సభ ఎన్నికల్లో ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు హర్షణీయమన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీపై దాడి అమానుష చర్యగా అభివర్ణించారు. ఈ దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడిని డిమాండ్ చేశారు.

నైపుణ్యాన్ని పెంచుకోండి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ శాస్త్రవేత్త ఇలాంగో

పెదనందిపాడు: కళాశాల వారు అందించే వసతులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మాజీ శాస్త్రవేత్త ఇలాంగో అన్నారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు నైపుణ్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు యువత నడుం బిగించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థుల కంటే గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే వారికే నైపుణ్యం, మనోధైర్యం ఎక్కువగా ఉంటోందన్నారు. విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. డిగ్రీచదివిన విద్యార్థులకే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ శ్రీధర్, రామలింగారెడ్డి, పోలినేని అంకమ్మ చౌదరి, బండి నాగేశ్వరరావు, దంత వైద్యులు బి.అప్పయ్యచౌదరి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే..

కాకుమాను(పెదనందిపాడు): టీడీపీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మండల పరిధిలోని గరికపాడులో శుక్రవారం సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఎస్‌టీఎఫ్ రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ. 7.5 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సీహెచ్.బ్రహ్మమ్మ, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఈవోపీఆర్డీ వరప్రసాద్, సంగ డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి, టీడీపీ మండల అధ్యక్షుడు నువ్వుల సునీల్‌చౌదరి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ నక్కల అగస్టీన్, కార్యదర్శి నాగయ్య పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నక్కల శైలజ

ఎన్టీఆర్, ఈఎంఏపై గృహాల మంజూరు

చుండూరు : ఎన్టీఆర్, ఈఎంఏపై పథకం కింద 932 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్టు తహసీల్దార్ ఎడ్వర్డ్ శు క్రవారం తెలిపారు. చుండూరు 37, మోదుకూరు 89, మున్నంగివారిపాలెం 25, అంబేద్కర్‌నగర్ 21, మండూరు 59, ఆలపాడు 50, పెదగాదెలవర్రు 68, చినగాదెలవర్రు 17, తొట్టెంపూడి 54, చినపరిమి 115, వలివేరు 75, పెనుగుదురుపాడు 29, దుండిపాలెం 44, వేటపాలెం 103, కార్మూరువారిపాలెం 17, యడ్లపల్లి 81, కెఎన్‌పల్లి 21 చొప్పున కేటాయింపులు జరిగాయన్నారు.

పొన్నూరులోనే పాలిటెక్నిక్ కళాశాల

- ఏర్పాటు చేయాలంటూ కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యుల డిమాండ్
- సూపరింటెండెంట్‌కు వినతి



డిప్యూటీ తహసీల్దార్ ఎస్ఎం.సుబానీకి వినతిపత్రం అందిస్తున్న పాలిటెక్నిక్ కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులు

పొన్నూరు: పట్టణంలోని శ్రీరామా మున్సిపల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణానికి స్థలం లేదని నెపంతో వేరే చోటుకు మార్చటం తగదని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సూపరింటెండెంట్ షేక్ మహబూబ్ సుబానీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడారు. మండలంలోని కసుకర్రు గ్రామ పంచాయతీ పరిధిలో అసైన్‌మెంట్ ల్యాండ్ సర్వే నెంబర్ 16లో ఐదెకరాల భూమి ఉందని తెలిపారు. గతంలో ప్రభుత్వం ఈ భూమిని కళాశాల భవన నిర్మాణానికి పరిశీలించిందని అన్నారు. కలెక్టర్ కూడా తమ అంగీకారం తెలియచేశారని చెప్పారు. పెదకాకాని మండలం వెనిగండ్లలో ఈ కళాశాల ఏర్పాటు చేయటం వల్ల విద్యార్థులకు ప్రయోజనం లేదని, పక్కనే ఉన్న గుంటూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇప్పటికే నిర్వహిస్తున్నారన్నారు. కసుకర్రు గ్రామ పరిధిలోని అసైన్‌మెంట్ ల్యాండ్‌ను రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం తగిన న్యాయం చేసి, ఆ భూమిలోని పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు డాక్టర్ టి.రాజారావు, ఎం.డీ.నాజర్, బొద్దులూరి రంగారావు, కీర్తి వెంకటేశ్వర్లు, పి.చైతన్య, షేక్ షఫాయితుల్లా, కసుకర్రు గ్రామ సర్పంచ్ జక్కా వరప్రసాద్, జె.లక్ష్మీకాంత్, గేరా సంజీవ్ పాల్గొన్నారు.

వాణిజ్యరంగంలో యువకులదే ప్రధాన పాత్ర

వట్టిచెరుకూరు: వాణిజ్య రంగంలో యువకులదే ప్రధాన పాత్ర అని ఆస్ట్రేలియాకు చెందిన డాక్టర్ రమీజ్ ఈద్ అన్నారు. మండలంలోని పుల్లడిగుంట మలినేని పెరుమాళ్ళు ఇంజనీరింగ్ కళాశాలకు శుక్రవారం ఆయన విచ్చేశారు. "వ్యాపార రంగంలో విజయం సాధించడానికి మనస్తత్వ ప్రణాళిక" అనే అంశంపై ప్రారంభోపన్యాసం చేశారు. డాక్టర్ రమీజ్ ఈద్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వాణిజ్యరంగంలో భిన్న కోణాలను విశ్లేషించారు. ఈ రంగంలో అనేక సమస్యలు ఉన్నా, ప్రణాళికా బద్ధంగా పోటీని తట్టుకుని ముందుకు సాగడానికి పది సూత్రాలను విశదీకరించారు. విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు చక్కటి పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల పాలక మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ మలినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్యరంగంలో యువకులు పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పరిశ్రమలు ప్రగతి పథంలో నడవాలని అన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కల్యాణ్ బాబు ఆస్ట్రేలియా ప్రొఫెసర్‌ని సభకు పరిచయం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ జంపని కిషోర్‌బాబు, డాక్టర్ ఆలూరు సుబ్రమణ్యం, ఎం. బాల సుబ్రమణ్యం, ఉపాధి కల్పనాధికారి హేమాచౌదరి, బెనర్జీ, నవీన్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న పాటిబండ్ల నాగేశ్వరరావు, వేదికపై పెరుమాళ్ళు

పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ

ప్రత్తిపాడు: నియోజకవర్గ పరిధిలోని కోయవారిపాలెం, కొండేపాడు, గారపాడు గ్రామాలలో పాల ఉత్పత్తి దారులకు శుక్రవారం డెయిరీ పాలకవర్గ సభ్యులు మాకినేని బాపూజీ, దేవిరెడ్డి వెంకటసుబ్బయ్య బోనసు పంపిణీ చేశారు.

● వట్టిచెరుకూరు మండలం గారపాడులో 35 మంది సభ్యులకు రూ. 1.30 లక్షలు, ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెంలో 54 మందికి రూ. 1,05,827లు, కొండేపాడులో 28 మందికి రూ. 46లు, అలాగే మరో కేంద్ర ంలో 21 మందికి రూ. 44,670లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. పాలుత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సంఘం సిద్ధంగా ఉందన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 1 రూపాయి అదనంగా బోనసు పంపిణీ చే శామన్నారు. కార్యక్రమంలో సంగం డెయిరీ అప్పికట్ల మేనేజర్ వీవీ నాయుడు, సూపర్‌వైజర్లు టీ ఆనందరావు, ఆయా సంఘాల అధ్యక్షుడు పాల్గొన్నారు.



పాల ఉత్పత్తి దారులకు బోనసు పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ పాలవకర్గ సభ్యులు మాకినేని బాపూజీ, దేవిరెడ్డి వెంకటసుబ్బయ్య

మహనీయుల విగ్రహాల శుభ్రం



మహనీయుల విగ్రహాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

వట్టిచెరుకూరు : సెయింట్ జేవీఆర్స్ స్కూల్ విద్యార్థులు మండల పరిధిలోని ముట్లూరు గ్రామంలోని నేతల విగ్రహాలను శుభ్రం చేసి రంగులు వేసినట్లు స్కూల్ ఫాదర్ జోజిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జోజిరెడ్డి మాట్లాడుతూ నేషనల్ యూత్ వాలంటీర్ నెహ్రూ యువ కేంద్రం, ప్రత్తిపాడు బ్లాక్, గుంటూరు వారి ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలు శుభ్రపరిచినట్లు తెలిపారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో సోమిశెట్టి నాగరాజు, హెడ్‌మాస్టర్ సుదర్శన్, పిటి నాగరాజు పాల్గొన్నారు.

రైతు సేవలో రెవెన్యూ శాఖ

నిజాంపట్నం: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీ నుంచి 30 వరకు రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుని అర్జీలు స్వీకరించనున్నట్లు తహసీల్దార్ అబ్దుల్ వహిద్ తెలిపారు. 16న కూచినపూడి, 17న గరువుపాలెం, కూచినపూడి, 18న ప్రజ్ఞం, 21న పల్లపట్ల, 22న ముత్తుపల్లి, 23 అడవులదీవి, 24 గుర్నాధనగర్, అడవులదీవి, 26న దిండి, 28 ఆముదాలపల్లి, 29న బావాజీపాలెం, నిజాంపట్నం, 30న నిజాంపట్నం గ్రామాల్లో రైతు సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



గోకర్ణమఠంలో రహదారిపై నిలిచిన వర్షపు నీరు

అధ్వానంగా ఆర్అండ్బీ రహదారులు

- వాహన చోదకులకు ఇక్కట్లు
- గోతులతో ప్రాణాంతకంగా ప్రయాణాలు

నిజాంపట్నం: రహదారుల అభివృద్ధికి ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసినప్పటికీ అవి సకాలంలో సద్వినియోగం అవ్వక ఆర్అండ్బీ రహదారులపై ప్రయాణం ఇబ్బందికరంగా తయారైంది. మండలంలోని నిజాంపట్నం శివారు గ్రామం గోకర్ణమఠంలో ఆర్అండ్బీ రోడ్డు గుంతలు ఏర్పడి మోకాలి లోతు నీరు నిలబడ్డా పట్టించుకున్న వారే కరువయ్యారని గ్రామస్థులు వాపోతున్నారు. నిత్యం హార్బర్ నుంచి కోట్ల రూపాయల విలువ చేసే మత్స్యసంపద ఈ రహదారి ద్వారా తరలించబడుతున్నప్పటికీ రహదారి అభివృద్ధి ఎందుకు జరగటం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఒకప్పుడు నియోజకవర్గంగా కొనసాగిన కూచినపూడి పరిసర గ్రామాల ఆర్అండ్బీ రహదారులు గుంతలమయంగా ఏర్పడి ప్రయాణం నరకప్రాయంగా పరిణమించింది. వర్షాకాలం కావడంతో రోడ్లపై నీరు నిలబడి బాటసారులు, వాహనాల రాకపోకలకు ఆటంకంగా తయారైంది. ఖరీఫ్ సీజన్ తరుణం కావడంతో పెద్ద సంఖ్యలో కూలీలు సైకిళ్ళు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులపై ప్రయాణం చేస్తూ గుంతల రోడ్లతో పలు ఇక్కట్లు పడుతున్నారు. అదేవిధంగా విద్యార్థులు కూడా సైకిళ్ళపై పాఠశాలలకు వెళ్ళే తరుణంలో గుంతల్లో జారిపడిన సందర్భాలు ఉన్నాయి. వర్షాలు పడినప్పుడు రోడ్లపై నిలిచిన వర్షపునీటిని తొలగించటంలో కూడా ఆర్అండ్బీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవటం లేదు.

ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి రహదారుల అభివృద్ధి చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.



కూచినపూడిలో అధ్వానంగా తయారైన రహదారి



పాఠశాలలో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వీరయ్య, ఎంఈవో హరిబాబు

పాఠశాలలో శుద్ధ జల ఏర్పాటు ప్రశంసనీయం: ఎంపీపీ

పూడివాడ (నగరం): పిల్లలకు శుద్ధ జలాలను అందించేందుకు ఆర్వో సిస్టం ఏర్పాటు ప్రశంసనీయమని ఎంపీపీ విచారపు వీరయ్య అన్నారు. పూడివాడ ఎస్ఏయూపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో సిస్టంను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్వో సిస్టంకు నిధులు సమకూర్చిన పూర్వవిద్యార్థులు పోలిశెట్టి సుబ్బారావు, పోలిశెట్టి వెంకటేశ్వరరావులను ఆయన అభినందించారు.

ఎంఈవో కె.హరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలు బలోపేతం అయ్యేందుకు గ్రామస్థుల సహకారం తప్పనిసరి అన్నారు. ప్రస్తుతం సంక్రమిస్తున్న అనారోగ్యాలు చాలావరకు నీటి ద్వారానే వస్తున్నాయన్నారు. తాగునీటిని వృథా చేయకుండా చివరి చుక్క వరకు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యల్లాప్రగడ శ్యామసుందరం, సిబ్బంది పద్మావతి, గాయత్రి, జ్యోత్స్న, వీర్లంకమ్మ, జ్యోతిర్మయి, రామగోపాల్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

భట్టిప్రోలు: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వృద్ధుడు గురువారం రాత్రి మృతి చెందాడు. ఎస్ఐ బాలనాగిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరు మండలం కిష్కిందపాలెంకు చెందిన నర్రా పానకాలరావు, సుంకర సుధాకర్లు 9వ తేదీ రాత్రి చెరుకుపల్లిలో పెళ్ళికి వెళ్ళివస్తూ ద్విచక్రవాహనం అదుపుతప్పి పడి ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. నర్రా పానకాలరావు (72)ను మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ఎన్ఎంయూ కృషి

రేపల్లె: ఏపీఎస్ ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సంక్షేమం, సమస్యలపై ఎన్ఎంయూ నిరంతరం కృషి చేస్తుందని రీజనల్ సెక్రటరీ రవీంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎన్ఎంయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఉద్యోగుల సమస్యలు, ఇతర ప్రయోజనాల కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తూ ఆర్టీసీ అభివృద్ధిలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల తల్లిదండ్రులకు మోపిదేవి పరామర్శ



రేపల్లె: గత నెల 30వ తేదీన మండలంలోని విశ్వేశ్వరం గ్రామంలో కాల్వలో పడి మృతి చెందిన చిన్నారులు సుప్రియ, వంశీకృష్ణ తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, చంద్రహాస్ కుటుంబసభ్యులను మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణరావు శుక్రవారం పరామర్శించారు. చిన్నారుల మృతి పట్ల సంతాపం తెలియచేసి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. బాధితులకు అందాల్సిన పరిహారాన్ని అందేవిధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థికసాయాన్ని అందించారు. కార్యక్రమంలో గాదె వెంకయ్యబాబు, గరికపాటి బానుకోటి పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలపై ముగిసిన సెమినార్

నగరం: ఉన్నత విద్యలో ప్రమాణాల పెంపుదలకు చేపడుతున్న సంస్కరణ-సవాళ్ళు అనే అంశంపై నగరంలో సెమినార్ జరిగింది. స్థానిక శ్రీవెలగపూడి రామకృష్ణా స్మారక కళాశాలలోని ఐక్యుఏసీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సెమినార్లో మొవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్‌చంద్ర ప్రసంగించారు. విద్యాప్రమాణాల నాణ్యత అధ్యాపకుల వ్యక్తిత్వం నైపుణ్యాలపై ఆధారపడి ఉంటాయని తెలిపారు. ఎంవీజీఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో నాణ్యత కొరవడిందనటంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి, ప్రిన్సిపల్ మాగంటి సుధాకరరావు, వైస్ ప్రిన్సిపల్ సాతులూరి దాస్, ఐక్యు ఏసీ కన్వీనర్ డాక్టర్ గోగినేని హనుమంతరావు, డాక్టర్ పంచుమర్తి శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

భట్టిప్రోలు: మండలంలోని ఐలవరంలో బదిలీ అయిన ఉపాధ్యాయులను గ్రామస్థులు సన్మానించారు. ఐలవరం పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళుతున్న ఎం.ఉషారాణి, టి.శ్రీలక్ష్మి, ఎం.మాధవిలతను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చల్లపల్లి మాణిక్యం, హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్రెయిన్ పైపులైన్లకు మరమ్మతులు

రేపల్లె: పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని డ్రెయిన్లోని మురుగునీరు తొలగింపు, పైపులైన్ లీకులు వంటి ఫిర్యాదులపై శుక్రవారం మరమ్మతులు నిర్వహించినట్లు కమిషనర్ మారుతీదివాకర్ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా డ్రెయిన్ల వ్యవస్థపై అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా వార్డుల్లో మురుగునీటి పైపులైన్ల లీకు, మురుగు సమస్యలపై సమాచారం అందించాలన్నారు.

అన్న అమృత హస్తంపై అవగాహన

రేపల్లె: ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్న అమృత హస్తం పథకంపై అంగన్‌వాడీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని సీడీపీవో పరిశా రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయా కేంద్రాల పరిధిలోని చిన్నారుల నమోదును బట్టి అన్న అమృతహస్తం పథకం కింద వచ్చే పౌష్టికాహారం సమృద్ధిగా అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ పాఠశాలల స్థాయికి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పలు సదుపాయాలు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎంపీడీవో

చెరుకుపల్లి: తాగునీటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో తాగునీరు కలుషితం అయితే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రతి 15 రోజులకొకసారి ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకుని నీటిని క్లోరినేషన్ చేయాలని సూచించారు. తాగునీటి సరఫరాలో పైపుల లీకేజీని ఎప్పటికప్పుడు గుర్తించి మరమ్మతులు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. తాగునీటి సరఫరాకు నూతన పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. తాగునీటి వల్ల ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



బెల్టుషాపు నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేస్తున్న తహసీల్దార్ కేవీఎల్ ప్రసాద్

'బెల్టుల్లో' మద్యం అమ్మకాలు నిర్వహిస్తే చర్యలు

భట్టిప్రోలు: బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కేవీఎల్ ప్రసాద్ హెచ్చరించారు. గతంలో మద్యం అమ్మకాలు చేసిన 8 మందిని శుక్రవారం ఎక్సైజ్ అధికారులు తహసీల్దార్ ముందు హాజరుపర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బెల్ట్‌షాపుల నిర్వహణ, గుట్కా అమ్మకాలు నిషేధించడమైందన్నారు. చట్టాన్ని ధిక్కరించి మరోసారి పట్టుబడితే రూ.25 వేలు జరిమానా, 6 నెలల జైలు శిక్ష పడుతుందన్నారు.

మండలంలోని వేమవరం, వెల్లటూరు, భట్టిప్రోలు, రాచూరు, కోనేటిపురం, పల్లెకోన, జువ్వలపాలెం గ్రామాలకు చెందిన 8 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగింది. వీరిని హాజరుపర్చిన వారిలో రేపల్లె ఎక్సైజ్ ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు, సిబ్బంది రవీంద్రులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకృష్ణా	గౌతమనంద
బసవేశ్వర	ఫిదా

బియ్యం తరలింపుపై కేసు

సత్తెనపల్లి: పట్టణంలోని రెంటపాళ్ళలో రూరల్ పోలీసులు పట్టుకొన్న రేషన్ బియ్యం పిడుగురాళ్ళ మండలం తుమ్మలచెరువుకు చెందిన అంగలూరి శంకర్‌కు చెందినవి కావడంతో అతనిపై 6 ఎ కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై డీటీ బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. మొత్తం 7 క్వింటాళ్ల 3 కేజీల బియ్యాన్ని ఆటో ద్వారా తరలిస్తుండగా రూరల్ పోలీసులు పట్టుకున్నారు. బియ్యాన్ని సివిల్ సప్లై గోడౌన్‌కు తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సుద్దబాయిగుంటలో మున్సిపల్ బోర్డు తొలగింపు

సత్తెనపల్లి: పట్టణంలోని వడ్డవల్లిలో ఉన్న సుద్దబాయిగుంటలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ బోర్డును గురువారం గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. శుక్రవారం ఈ సమాచారం స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే కమిషనర్ శ్రీనివాసరావు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయటంతో తిరిగి బోర్డును ఏర్పాటు చేశారు. సుద్దబాయిగుంటను కొంత మంది వ్యక్తులు స్థలం తమదంటూ అధికారులులేని సమయంలో మట్టితోలి పూడ్చివేస్తున్నారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొత్తం 60 సెంట్ల స్థలమని, అందులో కొంత ముస్లిం శ్మశానవాటిక ఉందని, మిగిలింది ఖాళీగా ఉందని, అది పురపాలక సంఘానికి చెందిందని, అందుకే బోర్డును ఏర్పాటు చేశామని తెలిపారు. కృష్ణ అనే వ్యక్తి మాత్రం స్థలం తనదని, ఖాళీ స్థలానికి పన్ను వేయమని పురపాలక సంఘ అధికారులకు అర్జీని దాఖలు చేశాడని తెలిపారు. స్థలానికి సంబంధించి ఎవరూ ఎటువంటి వివరాలు తమకు అందించలేదని టీపీవో వెంకటేశ్వర్లు తెలిపారు. స్థలం తమదని కొందరు తమ వద్దకు వచ్చిన మాట వాస్తవమేనని వెల్లడించారు.



సుద్దబాయిగుంటలో తిరిగి ఏర్పాటు చేసిన బోర్డు

నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి

సత్తెనపల్లి: పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు పాఠశాలస్థాయిలో తరగతి లీడర్ల ఎన్నికలు దోహదపడతాయని స్థానిక కమ్యూనిటీ వైద్యశాల డాక్టర్ మంత్రూనాయక్ అన్నారు. అమరావతి పాఠశాలలో శుక్రవారం తరగతుల లీడర్లగా ఎంపికకు ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఎన్నికైన వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అమరావతి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న డాక్టర్ మంత్రూనాయక్

దాతలు చేయూత ప్రశంసనీయం



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న రూరల్ సీఐ కోటేశ్వరరావు

పాకాలపాడు(సత్తెనపల్లిరూరల్): విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న చేయూత ప్రశంసనీయమని రూరల్ సీఐ కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని పాకాలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాతలు షేక్ నన్నేసా, గాదికొయ్య సుబ్బారెడ్డి సహకారంతో విద్యార్థులకు శుక్రవారం పుస్తకాలను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సీఐ మాట్లాడారు. విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. విద్యార్థులు, దాతలు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ సోషల్ ఆర్గనైజేషన్ సభ్యులు తోట ఆంజనేయులు, ఉపాధ్యాయులు హరిబాబు, వెంకటేశ్వర్లు, పద్మావతి పాల్గొన్నారు.

కొమెరపూడిలో నేడు ఉచిత వైద్యశిబిరం

కంటెపూడి(సత్తెనపల్లిరూరల్): మండలంలోని కంటెపూడి వద్ద గల నలంద ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కొమెరపూడి ఎస్టీ కాలనీలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఫార్మా స్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ బ్రహ్మారెడ్డి శుక్రవారం తెలిపారు. శిబిరంలో పరీక్షలు ఉచితంగా చేయబడతాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా కళాశాల ఛైర్మన్ వరప్రసాదరెడ్డి, కార్యదర్శి విజయశారదారెడ్డి హాజరవుతారని తె లిపారు. కొమెరపూడితో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సుగాలీ కాలనీ

జడ్పీస్కూల్లో అన్నీ సమస్యలు !

- ●కంప్యూటర్ విద్యకు దూరమవుతున్న పరిస్థితి
- ● వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- ● ఇబ్బందుల్లో విద్యార్థులు

సత్తెనపల్లి:" కంప్యూటర్ విద్య అందడం లేదు. ఆవరణ స్థలం పల్లంగా ఉండడంతో వర్షం కురిస్తే నీరు నిల్వ ఉంటోంది. సైన్సు ప్రయోగశాలకు రూం లేదు. పాఠశాలకు కంపౌండ్ వాల్ లేదు. పలు సబ్జెక్టులను బోధించడానికి ఉపాధ్యాయులు లేరు. అదనపు గదులు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉంది" ఇన్ని సమస్యలకు సుగాలీ కాలనీ జడ్పీ పాఠశాల నిదర్శనంగా నిలుస్తోంది. ఆ వివరాలు..

పట్టణంలోని సుగాలీకాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు నెలకొన్నాయి. పాఠశాలలో 700 మంది దాకా విద్యార్థులు ఉన్నారు. 15 సెక్షన్లు ఉన్నాయి. 12 గదులు మాత్రమే ఉన్నాయి.

● కంప్యూటర్ తరగతులు జరగకపోవటంతో ఆ రూంలో తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులకు సాంకేతిక విద్య అందటం లేదు. కంప్యూటర్ బోధకులను ప్రభుత్వం తొలగింపుతో ఈ పరిస్థితి ఏర్పడింది.

● పాఠశాల ఆవరణ మొత్తం పల్లంగా ఉంటుంది. వర్షం వస్తే వర్షపు నీరు ఆవరణలో నిలిచిపోతోంది. దీంతో ఉదయం పూట పాఠశాల ఆవరణలో ప్రార్థన నిర్వహించాలన్నా, అనంతరం విద్యార్థులు ఆటలాడుకోవాలన్నా, ఈ సీజన్‌లో ఇబ్బందికరంగా ఉంటోంది.



పాఠశాల ఆవరణ

● సైన్స్ ప్రయోగశాల పరికరాలు ఉన్నప్పటికీ ప్రత్యేకం రూం అంటూ ఏదీ లేదు. స్టాఫ్ రూపంలోని బీరువాలో ప్రయోగశాల మెటీరియల్‌ను పొందుపరిచారు. దీంతో విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రయోగశాల విద్యను అందించలేకపోతున్నారు.

● పాఠశాలకు కాంపౌండ్ వాలూ లేదు. పాఠశాలలో హిందీ, ఎన్ఎస్, సోషల్‌కు ఇంకా ఉపాధ్యాయులు కావాల్సి ఉంది. మరో 5 గదులు నిర్మిస్తే పాఠశాలలో గదుల సమస్య తొలగిపోనుంది. విద్యార్థులుసైకిళ్ళు వేసుకొని పాఠశాలకు వస్తుంటారు. సైకిళ్ళు ఎండకు, ఎండుతూ, వానకు తడుస్తూ సైకిళ్ళు పాడవుతున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

సమస్యలపై డిప్యూటీ డీఈవోకు విన్నవించాం : కోడెల రామకృష్ణారావు, హెచ్ఎం



పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నమాట వాస్తవమే. కంప్యూటర్ విద్య బోధన లేకపోవటంతో ఆ గదిలో ఒక తరగతిని నిర్వహిస్తున్నాం. పాఠశాల ఆవరణలో మెరక తోలించాల్సి ఉంది. ఇక్కడున్న సమస్యలపై డిప్యూటీ డీఈవోకు విన్నవించాం.

సిద్ధా దంపతులకు శుభాకాంక్షలు

ప్రకాశం జిల్లాలో గురువారం జరిగిన మంత్రి సిద్ధా రాఘవరావు షష్టిపూర్తి వేడుకల్లో పట్టణానికి చెందిన రాష్ట్ర మహిళా ఆర్యవైశ్య నాయకురాలు కొత్త విజలయలక్ష్మీ పాల్గొని సిద్ధా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. **- సత్తెనపల్లి**



త్రిశక్తి పీఠంలో అమ్మవారి బ్రహ్మోత్సవం

సత్తెనపల్లి: స్థానిక ఫిరోజి మందిర సమీపంలో కొలువుతీరిన త్రిశక్తి దుర్గాపీఠం 11వ వార్షిక బ్రహ్మోత్సవం శుక్రవారం నుంచి ప్రారంభమైంది. పీఠాధిపతి వై హనుమంతరావు, ధర్మకర్త పి లక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని సందర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.



త్రిశక్తి పీఠంలో అమ్మవారు

కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు



వావిలాలఘాట్ అభివృద్ధిలో భాగంగా ఘాట్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. **- సత్తెనపల్లి**

పూడికతీత పనులు



వర్షాకాలంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న మురుగుకాల్వల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయి. ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రధాన మురుగుకాల్వలను శుభ్రం చేయిస్తున్నామని కమిషనర్ బి శ్రీనివాసరావు తెలిపారు. **- సత్తెనపల్లి**

ఆంధ్రజ్యోతి సత్తెనపల్లి
5
గుంటూరు ● శనివారం 12 ఆగస్టు 2017
సత్తెనపల్లి। ముప్పాళ్ల। మేడికొండూరు

పత్తి పొలాల్లో వర్షపు నీరు నిల్వ

● మొక్కలు ఉరకెత్తే అవకాశం ఉందంటున్న రైతులు

సత్తెనపల్లిరూరల్: గురువారం కురిసిన వార్షానికి మండలంలోని పలు గ్రామాల్లోని పత్తి చేలల్లో వర్షపు నీరు నిలిచింది. తరచుగా వర్షాలు కురవటం వల్ల తేమశాతం ఎక్కువై పత్తిమొక్కలు ఉరకెత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. రేపూ, ఎల్లుండి కూడా భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణశాఖ అధికారులు చెప్పటంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. గూడ, పూత వచ్చే దశలో భూమిలో తేమశాతం ఎక్కువైతే అవి రాలిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. మండలంలో సుమారు 8 వేల హెక్టార్లలో పత్తిపంట సాగైనట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. మండలంలో వరిపంట లేకపోవటంతో ఆ భూములోనూ రైతులు పత్తిసాగు చేశారు. చిన్నపాటి వర్షం కురిసిన ఈ భూముల్లో వర్షపునీరు నిలిచి ఉంటుంది. తరచుగా కురుస్తున్న వర్షాలకు ఈ భూముల్లో సాగయిన పత్తి ఉరకెత్తే అవకాశం ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు.


నందిగామలో పత్తిచేలో నిలిచిన వర్షపునీరు

విద్యార్థులకు ప్రోత్సాహం అందించాలి

ముప్పాళ్ళ: ప్రాథమికస్థాయి నుంచే విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని అందిస్తే ఉన్నతస్థాయికి చేరుకుంటారని ముప్పాళ్ళ ఎస్ఐ భుజంగరావు అన్నారు. పలుదేవర్లపాడు ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో దళిత ప్రజాఫ్రంట్ అధ్యక్షుడు చింతపల్లి లాజర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను, పెన్నులను శుక్రవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఎస్ఐ భుజంగరావు మాట్లాడారు. ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదివి నేడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను చేస్తున్నారని, వారందరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు జూపల్లి పౌల్, హెచ్ఎం పి రామారావు, ఉపాధ్యాయులు పి ప్రగతి, కె.రవికుమార్, మాజీ సర్పంచ్ నేలటూరి ఏసమ్మ, బ్రహ్మరాజు, గొరైపాటి మార్కు పాల్గొన్నారు.


పలుదేవర్లపాడులో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎస్ఐ భుజంగరావు

16 నుంచి రైతు సేవలో రెవెన్యూ శాఖ

ముప్పాళ్ళ: మండలంలో ఈ నెల 16వ తేదీ నుంచి" రైతుసేవలో రెవెన్యూశాఖ" కార్యక్రమం ప్రారంభం అవుతోందని తహసీల్దార్ జి సుజాత శుక్రవారం అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వీఆర్వోల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాలవారీగా మాదల 16, తొండపి 17, దమ్మాలపాడు 18, బొల్లవరం 19, ముప్పాళ్ళ 22, గోళ్ళపాడు 23, నార్నెపాడు 24, పలుదేవర్లపాడు 26, లంకెలకూరపాడు 29, దేచవరం పాడు 30, మాదల 31వ తేదీల్లో గ్రామసభలు జరుగుతాయని అన్నారు. సమావేశంలో డీటీ లక్ష్మీప్రసాద్, ఆర్ఐలు సత్యం, శ్రీనివాసరావు, వీఆర్వోలు నారాయణ, హుస్సేన్, వెంకయ్య, దిలీప్, సంజీవరావు, రస్కిన్ ఉన్నారు.

సినిమా గైడ్

సాయికృష్ణ:	జయ జానకీ నయక
శ్రీలక్ష్మి:	నేనే మంత్రి.. నేనే రాజు
ఈశ్వరసాయి:	లై

ఆరుగురు జూదరుల అరెస్టు

ముప్పాళ్ళ: మండలంలోని మాదల జెండాచెట్టు వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు శుక్రవారం ఎస్ఐ భుజంగరావు తెలిపారు. వారి దగ్గర నుంచి రూ.3 వేల నగదును స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. ఎస్ఐ వెంట రైటర్ షణ్ముఖం ఉన్నారు.


కాలనీలో అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారి


సైడు కాల్వలు లేమితో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

పేరులోనే 'భాగ్యనగర్' కాలనీ సౌకర్యాల కల్పనలో కాదు !

● అంతర్గత రహదారుల అధ్వానం ● వర్షం కురిస్తే చిత్తడే
● కాలనీ ఏర్పడి 22 ఏళ్ళు ● అభివృద్ధి నామమాత్రం
● ఇబ్బందుల్లో కాలనీవాసులు ● పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

అభివృద్ధి అంతంతే : గుడూరి సరళ, కాలనీవాసి



కాలనీ ఏర్పడి 22 ఏళ్ళు అవుతోంది. అప్పటి నుంచి అంతర్గత రహదారుల సమస్య నెలకొంది. పాలకులు, అధికారులు మారుతున్నారే తప్ప కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేవారే కరువయ్యారు. మురుగుకాల్వలు లేకపోవటంతో ఎక్కడినీరు అక్కడే నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. తరచుగా కురుస్తున్న వర్షాలకు పారిశుధ్యం క్షీణించి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. మెరుగునకు అధికారులు చర్యలు చేపట్టాలి.

కాలనీపై చిన్నచూపు చూస్తున్నారు : కంభంపాటి పెద ఏసయ్య, కాలనీవాసి



అధికారులు, పాలకులు తమ కాలనీపై చిన్నచూపు చూస్తున్నారనటానికి అధ్వాన్న రహదారులే నిదర్శనం. సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదు. బురదమయంగా మారిన రహదారులపై నడవలేకున్నాం. ద్విచక్రవాహనాలపై వస్తే ప్రమాదాలకు గురవుతున్నాం. ఇప్పటికైనా కనీస సౌకర్యాలు కల్పించాలి.

ఇదీ ఈ ఇద్దరి ఆవేదనే కాదు. కాలనీవాసులందరీ. వారు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ వివరాలు..

భాగ్యనగర్ కాలనీ(సత్తెనపల్లిరూరల్): మండలంలోని ధూళిపాళ్ళ పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. పేరులో భాగ్యనగర్ ఉంది కానీ సౌకర్య కల్పనలో అభాగ్యనగరం గాన్నే తలిపిస్తోంది. 1995లో ఈ కాలనీ ఏర్పడింది. కాలనీలో 450కి పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. జనాభా 2 వేల మంది ఉన్నారు. వారు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలవారు. కాలనీలో రోడ్లు 18 వరకు ఉండగా, 5 రహదారులకు మాత్రమే సీసీ రోడ్లు ఉన్నాయి. మిగిలిన రహదారులన్నీ మట్టిరోడ్లే ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. సైడు కాల్వలు లేకపోవటంతో వర్షపు నీరు, మురుగునీరు రోడ్లపైనే నిలుస్తుంది. దీంతో రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్నారని చెబుతున్నారు. గ్రామసర్పంచూ, ఎంపీపీ ధూళిపాళ్ళ వాసులే అయినా సమస్యలపై స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారులు ఇంత ఇబ్బందికరంగా ఉన్నా, పారిశుధ్యం క్షీణిస్తున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోలేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను భాగ్యనగర్ కాలనీవాసులు కోరుతున్నారు.

చిత్ర సమాచారం



గోళ్ళపాడు యూపీ పాఠశాలను ఎంఈవో ఒంగోలు రాజు శుక్రవారం పరిశీలించారు. పాఠశాల విద్యార్థుల హాజరును, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వండే విధానంపైనా వారిని అడిగి తెలుసుకున్నారు. - ముప్పాళ్ళ



చాగంటివారిపాలెం, ఇరుకుపాలెం, బొల్లవరం గ్రామాల్లోని విద్యార్థులకు శుక్రవారం డాక్టర్ శ్రీజ్యోతి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. సీహెచ్ఓ రమణారావు, హెల్త్ సూపర్‌వైజర్లు పీటర్‌డానియేన్, సరోజినిదేవి, అంగన్‌వాడీ, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు. - ముప్పాళ్ళ

అంగన్‌వాడీ నిర్మాణానికి మార్కింగ్



మండలంలోని ముప్పాళ్ళ, కుంకావారిపాలెం ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి పంచాయతీరాజ్ ఏఈ అజయ్‌కుమార్ శుక్రవారం మార్కింగ్ ఇచ్చారు. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి 7.50 లక్షలు మంజూరయ్యాయి. ఏఈ వెంట సర్పంచ్ ముసలయ్య, గుర్రం నరేంద్ర, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కోటేశ్వరరావు ఉన్నారు.

- ముప్పాళ్ళ

లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : డీఎస్పీ


సమావేశంలో యాప్ డౌన్‌లోడ్ చూపుతున్న డీఎస్పీ రమణమూర్తి

తెనాలి క్రైం : లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ జీవీ రమణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలో ఆయన దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. దొంగతనాలు అరికట్టే విధానంలో భాగంగా ఈ యాప్ గురించి వివరించారు. తాళం వేసిన ఇళ్లు పోలీసు నిఘాలో భద్రంగా ఉండటానికి డిపార్ట్‌మెంట్ ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దొంగతనాల నివారణకు ఎల్‌హెచ్‌ఎంఎస్, ఏపీ పోలీసు యాప్ దోహదపడుతుందన్నారు ఎండ్రాయిడ్ ఫోన్ ఉన్నవారు సంబంధిత ఇంటి నుంచి గూగుల్ ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఎల్‌హెచ్‌ఎంఎస్, ఎపీ పోలీసు అనే అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. డౌన్‌లోడ్ అయిన అప్లికేషన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని చెప్పారు. రిజిస్టర్ అయిన తదుపరి ఒక యూనిక్ ఐడీ వస్తుందని, దానిని గుర్తుంచుకుని ఎప్పుడైనా ఇళ్లు వదిలి వెళుతున్నప్పుడు ఆ కోడ్ ద్వారా సంబంధిత సమాచారం తెలుపవచ్చున్నారు. పటిష్ట పోలీసు పర్యవేక్షణలో మీ ఇంటిలో ఎటువంటి దొంగతనం జరగకుండా పోలీసు నిఘా కొనసాగుతుందన్నారు. దీని వాడకంపై ప్రజలకు త్వరలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రస్తుతం పట్టణ పరిధిలో ఈ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. జిల్లా పరిధిలోని తెనాలి, వినుకొండ పట్టణాల్లో ఈ యాప్ అందుబాటులోకి వచ్చినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని దొంగతనాల నివారణలో పోలీసు వర్గాలకు సహకరించాలని కోరారు. సమావేశంలో సీఐ అశోక్‌కుమార్, ఎస్‌ఐలు శివాజీ, క్రాంతికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తుపై నమ్మకం, విశ్వాసంతో ముందుకెళ్లాలి : ఎమ్మెల్సీ డొక్కా


ప్రార్థనల్లో దీవెనలు పొందుతున్న డాక్టర్ రాయపాటి, మాణిక్యవరప్రసాద్

తెనాలి క్రైం : క్రీస్తుపై నమ్మకం, ప్రేమతో సర్వజనులు ముందుకు వెళ్లాలని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ సూచించారు. మండలంలోని హాఫ్‌పేట బైబిలు మిషను స్వస్థిశాల ఎదుట ప్రాంగణంలో జరుగుతున్న తైలాభిషేక మహోత్సవ సభలకు ఆయన విచ్చేసి దైవ దీవెనలు పొందారు. ఎమ్మెల్సీ మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ, ఆధ్యాత్మికత ఉట్టి పడే ఈ ప్రాంతంలో తైలాభిషేక మహోత్సవాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దేవుని ఆరాధనలో ఈ ప్రాంతమంతా పునీతమవ్వాలని అభిలాషించారు. మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, దేవుని ఆరాధన, సేవే మార్గంగా నడుస్తున్న బైబిలు మిషను చర్యలను కొనియాడారు. శాంతి, సమానత్వం, క్రీస్తు మార్గమని అవి ఆచరణలో ప్రజలందరూ పాటించాలని కోరారు. డాక్టర్ అబ్దుల్ రజాక్ బాషా ఇరువురికి ప్రార్థనలు చేసి దైవ ఆశీర్వాదాలు అందజేశారు. దైవజనులు దేవదాసు అయ్యంగారు బయలుపరిచిన బైబిలు మిషను స్వస్థిశాల నిరంతరం దైవ సంకల్పంగా స్పష్టం చేశారు. స్వస్థిశాల ప్రారంభం నుంచి నిత్యం ఆరాధికులకు ఉచిత ఆశీర్వాద భోజన సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. సభలను డి.సత్యబాబు పర్యవేక్షించగా, కార్యక్రమంలో మున్నంగి గోపిరెడ్డి, దాసరి జాన్‌బాబు, సత్యసింగ్, జాన్‌ఏసురత్నం, శేఖర్‌బాబు, సమాయేలు, చిట్టి మోషే, సుందర్‌సింగ్, యేసేబు, కృపావరం, మరనాత, జాన్‌క్రిష్టాఫర్, ప్రభు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వైష్ణవి విద్యార్థుల ప్రెషర్స్ డే


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

తెనాలి కల్చరల్ : ర్యాగింగ్‌లు వద్దు స్నేహమే ముద్దు అంటూ జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ఆహ్వానించారు. ఒకే కుటుంబంలా కలిసి చదువుదాం, ఆశయాలు సాధిద్దామంటూ విద్యార్థులు ప్రెషర్స్ డే వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. స్థానిక బోసురోడ్డులోని నూకల రామకోటేశ్వరరావు కల్యాణ మండపంలో శుక్రవారం వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్‌డే జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కళాశాల ప్రిన్సిపల్ పాటిబండ్ల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, ఉన్నతమైన లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. స్నేహభావం, సోదరభావం పెంపొందించుకోవాలన్నారు. ఒత్తిడి లేని విద్యతోనే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఫాస్ట్ బీట్స్‌కి అదరకొట్టే స్టెప్పులు వేసి అలరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రోత్సాహ బహుమతులను అందజేశారు. అధ్యాపకులు బాబు, సాయి, పురుషోత్తమరావు, జయలక్ష్మి, ధనలక్ష్మి, మస్తాన్, ప్రియదర్శిని, జ్యోత్స్న, అనూష, భవాని, లీనా, వాత్సల్య పర్యవేక్షించారు.

దంత వైద్య పరీక్షలు

తెనాలి అర్బన్ : కొత్తపేటలోని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. పట్టణానికి చెందిన పార్థ డెంటల్ ఆసుపత్రి వైద్యులు కె.శ్రీలక్ష్మి విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శరత్‌బాబు, శ్రీనివాసరావు, వెంకటాద్రి, సుందరరావు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని ఒకరికి గాయాలు

తెనాలి క్రైం : స్థానిక బుర్రిపాలెం రోడ్డులో బ్యాంకు ఆఫ్ ఇండియా ఎదురు శుక్రవారం సాయంత్రం టూ వీలర్‌పై వెళుతున్న యువకుడిని వెనుక వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో బలమైన గాయాలయ్యాయి. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందులపేటకు చెందిన భార్గవ్ అనే ఇంటర్ విద్యార్థి బైక్‌పై వెళుతుండగా అతి వేగంతో వెనుక నుండి వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో యువకుడికి గాయాలైనట్లు చెప్పారు. క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలించి ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఓటమి భయంతో పిచ్చి ప్రేలాపనలు : టీడీపీ


నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన ప్రదర్శనలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు

తెనాలి అర్బన్ : నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకున్న జగన్ పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని టీడీపీ నాయకులు విమర్శించారు. ముఖ్యమంత్రిపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలకు నిరసనగా నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ సెంటర్ వరకు శుక్రవారం రాత్రి నిరసన ప్రదర్శన నిర్వహించారు. నోటికి నల్ల రిబ్బన్లు ధరించి ప్రదర్శనలో టీడీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నాయి. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేయడంతో పాటు గౌరవ ప్రదమైన తీరు వ్యక్తం చేసిన చంద్రబాబును ఒకసారి బహిరంగంగా కాల్చాలని, మరోసారి ఉరి శిక్ష వేయాలని చేసిన వ్యాఖ్యలు జగన్ మానసిక స్థితికి అద్దం పడుతున్నాయన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ, వైసీపీ నాయకులు తమ నేతను మానసిక వైద్యుడికి చూపించాలని హితవు పలికారు. నంద్యాల ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధిస్తుందని, దీంతో అక్కడ ఏదో చేయాలని ఆశించిన జగన్ భంగపడుతున్నారని విమర్శించారు. జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, టీడీపీ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి వీరవల్లి మురళి, కావూరి చంద్రమోహన్, మాదల కోటేశ్వరరావు, కంచర్ల ఏడుకొండలు, గడవర్తి సుబ్బయ్య, ఈదర శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'వ్యాయామంతో అందం, ఆరోగ్యం పరిరక్షించుకోవచ్చు'



సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ జ్యోతిదయానందన్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ షైనీ

తెనాలి కల్చరల్ : నిత్యం వ్యాయామం చేస్తే అందం, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని చెన్నై వైఎంసీఏ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ జ్యోతిదయానంద్ చెప్పారు. జెఎంజె మహిళా కళాశాలలో బెటర్ హెల్త్ అండ్ ఫిట్‌నెస్ త్రూ ఫిజికల్ ఎడ్యుకేషన్ అంశంపై కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో రెండో రోజు శుక్రవారం జాతీయ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జ్యోతిదయానంద్ మాట్లాడుతూ ఆయిల్, ఫాస్ట్‌ఫుడ్స్ తీసుకోవడం వల్ల పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి రోజూ వ్యాయామం, నిబద్ధత కూడిన ఆహారం తీసుకోవడం వల్ల శరీర సౌష్టవం, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. ఏఎన్‌యు వైస్ ప్రిన్సిపల్ పి.జాన్సన్, ప్రొఫెసర్ శ్రీనివాస్ వ్యాయామ విద్య ప్రాధాన్యతలను వివరించారు. పలు కళాశాలలకు చెందిన పీడీలు, స్కాలర్స్, పీజీ విద్యార్థులు సంబంధిత అంశాల్లో పేపర్లు అందజేశారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ స్టెల్లా మేరీస్, ప్రిన్సిపల్ సిస్టర్ షైనీ, వైస్ ప్రిన్సిపల్ అమూల్ మేరీ, సదస్సు కన్వీనర్ కె.అరుణ సుజాత పత్రాలు సమర్పించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అతిథులను సత్కరించారు.

తెనాలి — రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-42, వంకాయ-22, బెండ-14, మిర్చి- 26, కాకర-14, బీర-14, క్యాబేజి- 22, క్యారెట్-60, దొండ-12, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-27, గోరుచిక్కుడు-24, దోస-12, సొర-06, పొట్ల-5, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-34, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 38, కీర-28, బీన్స్-60, క్యాప్సికం-52, నిమ్మకాయలు (డజను)-10



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం ఉదయం 4.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం, 5.30 గంటలకు బాల భోగం, నివేదన, అనంతరం సర్వ దర్శనం, విశేష పూజలు చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం, 11.30 గంటలకు 250 మందికి అన్నదానం, మధ్యాహ్నం 1.30 గంటలకు మహా నివేదన, 2 గంటలకు ఆలయ తీర్మానం చేస్తారు. 3.30 గంటలకు సర్వ దర్శనం, విశేష పూజలు ప్రారంభం, సాయంత్రం 6.00గం.కు ఊంజల్ సేవ, రాత్రి 8.30 గంటలకు అవసర నివేదన నిర్వహించి 9 గంటలకు ఆలయ తీర్మానం చేస్తారు.

తెనాలి — సినిమా గైడ్

పెమ్మసాని- నేనే రాజు నేనే మంత్రి, **స్వరాజ్-** నక్షత్రం , **వీనస్-** నక్షత్రం, **గెయిటీ** - బాడీగార్డ్, **ప్రియ-** ఫిదా, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - దండుపాళ్యం, **లక్ష్మి-** లై, **శ్రీలక్ష్మి** - జయ జానకి నాయక **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** అవంతిక

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

ఘనంగా శ్రావణ పూజలు



మారీసుపేట శివాలయంలో ప్రత్యేక అలంకరణలో లక్ష్మీదేవి



వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు

తెనాలి కల్చరల్ : పట్టణంలోని పలు ఆలయాల్లో శుక్రవారం శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న లక్ష్మీదేవి అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సకల ఐశ్వర్యాలు, సౌభాగ్యాలు ప్రసాదించాలని వ్రత పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక అర్చనలు చేశారు. స్థానిక మారీసుపేట, గంగానమ్మపేట, రామలింగేశ్వరపేట శివాలయాల్లో కొత్తపేటలోని శ్రీఅష్టలక్ష్మిదేవి దేవస్థానం, శివాజీ చౌక్‌లోని కాళీమాత ఆలయం, తెనాలి, విజయవాడ రోడ్డులోని కనకదుర్గ ఆలయం, బోసురోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమవారి దేవస్థానాలతో పాటు వైకుంఠపురం, తెనాలి పరిసర గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. వ్రతాలను ఆచరించారు.



దుగ్గిరాలలో...

దుగ్గిరాల: మండలంలో ప్రసిద్ధి చెందిన కంఠంరాజుకొండూరులోని శ్రీమహంకాళీ అమ్మవారి ఆలయంలో మూడో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని శ్రీ శ్రావణలక్ష్మి వత్రాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏటా శ్రావణ మాసం మూడో శుక్రవారం అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 100మందికి పైగా దంపతులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దేవాభక్తుని రంగప్రసాద్, ఈవో జె.సూర్యప్రకాశరావు పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో వ్రతమాచరించారు. తొలుత ప్రధానార్చకుడు పావులూరి తారక్‌నాథ్‌శర్మ, అమ్మవారి కలశాన్ని ఊరేగిస్తూ ఆలయం చుట్టూ మేళతాళాలతో ప్రదక్షిణ చేశారు. పలు రకాల పుష్పాలు, కుంకుమ, అక్షతలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ పూజా కార్యక్రమాలు జరిపించారు. 10వేలకు పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికీ ఉచిత లడ్డూప్రసాదాన్ని పంపిణీచేశారు. స్థానిక ఎస్‌ఎం గార్డెన్స్‌లో మహిళలకు శ్రావణ లక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకుని, ముత్తైదువలకు ప్రసాదంతోపాటు, గాజులు, పండు, తాంబూలం అందించారు.

వైభవంగా శ్రీ గాయత్రీమహాయజ్ఞం

చిలువూరు రంగిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీగాయత్రీమహాయజ్ఞం శుక్రవారం నిర్వహించారు. శ్రీమహంకాళీ అమ్మవారి ఆలయ ఆవరణలో డాక్టర్ రంగిశెట్టి జగదీష్‌బాబు, రమేష్‌బాబు సోదరుల సౌజన్యంతో అఖిల విశ్వగాయత్రీ పరివార్, శాంతికుంజ్, హరిద్వార్, మంగళగిరిశాఖవారి ఆధ్వర్యంలో జరిగిన యజ్ఞంలో పలువురు మహిళలు, దంపతులు పాల్గొన్నారు. 25 మంది గాయత్రీ ఉపాసకులచే అత్యంత భక్తిశ్రద్ధలతో మూడుగంటలపాటు ఏకధాటిగా కొనసాగించారు. గాయత్రీ మహాయజ్ఞాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దయెత్తున తరలివచ్చారు. భక్తులకు పూజా సామగ్రి, పసుపుకుంకుమ, జాకెట్టు ముక్క, లడ్డుప్రసాదం, గాజులు ఉచితంగా అందించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చందు సాంబశివరావు, గంజి రాధ, టీడీపీ మండల అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు, యేమినేని కోటేశ్వరరావు, ఎంపీఎల్ సుజాత, బాషా, దర్శి వనరాణి, రమాదేవి, జడ్పీటిసి యేళ్ల జయలక్ష్మి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కొల్లూరు శివనాగమల్లేశ్వరరావు, నిజాముద్దీన్ పాల్గొన్నారు.



కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



కేఆర్‌కొండూరులో శ్రీగాయత్రి మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు



అన్నదానంలో పాల్గొన్న టీడీపీ నేత చందు సాంబశివరావు, గూడూరు వెంకట్రావు, ఎస్ఐ మురళి



కేఆర్‌కొండూరు శ్రీమహంకాళీ అమ్మవారు

చుండూరుకు ఎన్టీఆర్ ఈఎంపవై గృహాల మంజూరు

చుండూరు : ఎన్టీఆర్, ఈఎంఏవై పథకం కింద 932 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటిని సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్టు తహసీల్దార్ ఎడ్వర్డ్ శుక్రవారం తెలిపారు. చుండూరు 37, మోదుకూరు 89, మున్నంగివారిపాలెం 25, అంబేద్కర్‌నగర్ 21, మండూరు 59, ఆలపాడు 50, పెదగాదెలవర్రు 68, చినగాదెలవర్రు 17, తొట్టెంపూడి 54, చినపరిమి 115, వలివేరు 75, పెనుగుదురుపాడు 29, దుండిపాలెం 44, వేటపాలెం 103, కార్మూరువారిపాలెం 17, యడ్లపల్లి 81, కెఎన్‌పల్లి 21 చొప్పున కేటాయింపులు జరిగాయన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టినట్లయితే బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యంగాని, ఇబ్బందులు కాని ఉండవని సకాలంలో పూర్తి చేసుకోనవచ్చునని తహసీల్దార్ తెలిపారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

తెనాలి క్రైం : మండలంలోని పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనిఫాం పంపిణీ నిర్వహించారు. జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి పాల్గొని విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఆమె మిత్ర మండలి వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఈదర వెంకట పూర్ణచంద్, కార్యదర్శి కె.హరనాధ్, సభ్యులు కృష్ణారావు, సుబ్బారావు, ప్రధానోపాధ్యాయురాలు స్వరూపరాణి,మురళి, రమేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న జడ్పీటీసీ జయలక్ష్మి తదితరులు

రైతు సేవలో రెవెన్యూ శాఖ

కొల్లూరు : నూతనంగా రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎ.శేషగిరిరావు అన్నారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ నెల 16 తేదీ నుంచి 30 వరకు మండల రెవెన్యూ గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి రెవెన్యూ శాఖకు సంబంధించిన రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంపై ప్రతి గ్రామంలో దండోరా వేయించాలన్నారు. 16న అనంతవరం, 17 చిలుమూరు, 18 ఈపూరు, 19 గాజుల్లంక, 21 పెదలంక, 22 రావికంపాడు, 23 బొద్దులూరుపాడు, 24 దోనేపూడి, 26 చినపులివర్రు, 28 పోతార్లంక, 29 గురివిందపల్లి, 30న కొల్లూరు గ్రామాల్లో ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద సభలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతాయని తహసీల్దార్ తెలిపారు.



వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శేషగిరిరావు

ఓటమి భయంతోనే అనుచిత వ్యాఖ్యలు : టీడీపీ


కొల్లిపర : ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఓటమి భయంతోనేనని దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ప్రచార సభలో ముఖ్యమంత్రిని పట్టుకుని ఉరిశిక్ష వేసినా తప్పులేదనటం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. జగన్‌పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, టీడీపీ నాయకులు ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, బొమ్ము వెంకట్రామిరెడ్డి, భీమవరపు సాంబిరెడ్డి, ఆరిమండ మల్లిఖార్జునరెడ్డి, కంచర్ల అమృతరాజు, ఆరే శేఖర్, బడుగుడేవిడ్ ఈశ్వర్‌లాల్, వరికూటి సోమయ్య, దాసరి నరసయ్య, దండా చిన్నా, షేక్ రఫీ, పాముల విజయకుమార్, ఎన్‌ఆర్‌ఐ వెంకటేశ్వరరావు, అద్దంకి శ్రీను, జొన్నల బసివిరెడ్డి, నక్కా సంసోన్, కట్టా వెంకటేశ్వరరావు, కోమటి శ్రీను పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దుగ్గిరాల మార్కెట్‌యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి

పేదలకు సరైన వైద్యం అందక ఇబ్బందులు : వైసీపీ

మున్నంగి (కొల్లిపర) : టీడీపీ ప్రభుత్వం హయాంలో పేదప్రజలకు సరైన వైద్యం అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం మున్నంగి ముస్లీం కాలనీలో గడపగడపకు వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజాబ్యాలెట్ పత్రాన్ని అందజేశారు. శివకుమార్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ అనారోగ్యం పాలైందని విమర్శించారు. మండల ఉపాధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పచ్చవ రమేష్, బొల్లిముంత పోతురాజు, సర్పంచ్‌లు వేమూరి దీనమ్మ, కట్టా భారతి, పాలకేంద్రం అధ్యక్షుడు భీమవరపు రామిరెడ్డి, వైసీపీ నాయకులు ఆరిగ కోటిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, కల్లం వీరారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, నగేష్‌రెడ్డి, అడపాల నాగేశ్వరరావు, బొల్లిముంత పాపారావు, మంద్రు రాజు, పిల్లి గంగాధర్ పాల్గొన్నారు.



ప్రభుత్వ వైఫల్యాలపై పత్రాన్ని అందజేస్తున్న వైసీపీ సమన్వయకర్త శివకుమార్

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

అమృతలూరు : మండల పరిధిలోని కృష్ణా పశ్చిమ డెల్టా నిజాంపట్నం కాల్వలో తురుమెళ్ళ గ్రామ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతదేహం గుర్తించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు ఉండవచ్చునన్నారు. వివాహితగా గుర్తించామన్నారు. వంటిపై గ్రీన్ కలర్ పంజాబీ డ్రస్సు పై నలుపు రంగు కల్గిన దుస్తులు ఉన్నాయని తెలిపారు. తురుమెళ్ళ గ్రామ వీఆర్వో సురేష్ ఫిర్యాదు మేరకు పోస్టు మార్టుమ్ నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు.

బాలుడి అదృశ్యం



తెనాలి క్రైం : స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన ఐదేళ్ల బాలుడు కట్ట మణికంఠ శుక్రవారం మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని పిల్లాడి నాయనమ్మ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాలుడు దివ్యాంగుడు అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హజరత్తయ్య తెలిపారు.

అంగన్‌వాడీలకు వంట సామగ్రి పంపిణీ



వంట సామగ్రి అందజేస్తున్న సర్పంచ్ శివనాగేశ్వరరావు



కూచిపూడిలో వంట సామగ్రి పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీడీవో

తెనాలి క్రైం : మండలంలోని కొలవరం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలకు శుక్రవారం వంట సామగ్రి పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలింతలు, గర్భిణులు, చిన్నారులలో పోషకాహార లోపం అధిగమించేందుకు ప్రభుత్వం చేపట్టిన అన్న అమృత హస్తం పథకానికి చేయూతగా రూ.40 వేలు పంచాయతీ నిధులతో ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి కొనుగోలు చేసి అందించడం జరిగిందన్నారు. ఈ సేవలను బాలింతలు, గర్భిణులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో శైలజ, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూచిపూడిలో...

కూచిపూడి (అమృతలూరు) : మండలంలోని కూచిపూడి గ్రామ పరిధిలో ఏడు అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ నిధులతో ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5 వేలు విలువ చేసే వంట సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేకా విజయకుమారి, ఎంపీడీవో శ్రీనివాసులు, సీడీపీవో అనూరాధ, ఈవోపీఆర్డీ మరియాదేవి, సూపర్‌వైజర్ సుచిత్రపాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

కొల్లూరు : పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను పంపిణీ చేసినట్లు పాల సొసైటీ అధ్యక్షుడు వేములపల్లి సత్యశ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జువ్వలపాలెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార కేంద్రంలోని ఉత్పత్తిదారులకు ఒక్కొక్కరికి లీటరుకు రూ.3.50 చొప్పున మొత్తం రూ.289000 బోనస్‌గా అందజేశారు. 2016-17 సంవత్సరానికి రూ.80 వేల 500 లీటర్ల పాలను సేకరించి డెయిరీకి పంపినట్లు అధ్యక్షుడు తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ గుత్తికొండ లక్ష్మీజ్ఞానానంద భగవాన్, సంగం డెయిరీ మేనేజర్ పి.కృష్ణరాయలు, దోనేపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్, మేనేజర్ తదితరులు

టీటీడీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

దుగ్గిరాల: మండల కేంద్రం దుగ్గిరాలలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో ఈనెల 14వ తేదీ సోమవారం ఉదయం శ్రీకృష్ణాష్టమి వేడుకలు టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు కార్యవర్గ సభ్యుడు చుండూరు ఉమామహేశ్వరరావు తెలిపారు. హిందూ ధర్మప్రచారంలో భాగంగా 12వతేదీ నుంచి 14 తేదీ వరకు మనగుడి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు ఆలయశుద్ధి, 13వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు గ్రామ సంకీర్తన, 14వ తేదీ ఉదయం కృష్ణాష్టమి సందర్భంగా గోపూజ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు జరుగునని తెలిపారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త జంపాల వెంకట కృష్ణారావు, వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల హనుమంతాచార్యులు, కేశవచార్యుల పర్యవేక్షణలో జరుగు కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని ఉమామహేశ్వరరావు కోరారు.

పిల్లలకు రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలి

మండల వైద్యాధికారి శ్రీలతాబాయి



దావులూరులో ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్న వైద్యాధికారులు

కొల్లిపర : పిల్లల్లో వచ్చే ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను తప్పని సరిగా వేయించాలని మండల వైద్యాధికారి రమావత్ శ్రీలతాబాయి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దావులూరులో మీజిల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖాధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీలతాబాయి మాట్లాడుతూ తట్టు, పొంగు వంటి వ్యాధుల బారి నుంచి రక్షించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతీసుకుని మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. 9 నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు ఈ వ్యాక్సిన్‌ను వేయవచ్చునన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం వలన పిల్లలు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటారన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆషా, అంగన్‌వాడీ కార్యకర్తలు తొమ్మిది టీములుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా భారతి, సిహెచ్‌వో సౌభాగ్యలత, ఆరోగ్య విస్తరణాధికారులు అందె బాలచంద్రమౌళి, ఎం.రాజయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, ఆషా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు

తెనాలి అర్బన్ : మారీసుపేటలోని ఎన్‌ఏఆర్ఎన్ఎం హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబేట్ పోటీలు నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని వివిధ అంశాలపై జరిగిన పోటీల్లో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ఎం వేజళ్ల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యాన్ని సముపార్జించిన ఎందరో మహానుభావుల పోరాటాలను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు దోహద పడతాయన్నారు. ఎన్నో ఏళ్ల పాటు స్వాతంత్ర్యం కోసం పోరాడిన వీరుల గాధాలు విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సుమిత భట్టాచార్య

అబాకస్ పోటీల్లో వెస్ట్‌బెర్రీ విద్యార్థుల ప్రతిభ

తెనాలి అర్బన్ : రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో వెస్ట్‌బెర్రీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. యూసీఎంఏఎస్ సంస్థ ఇటీవల ఈ పోటీలు నిర్వహించగా అందులో పాల్గొన్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో యశ్వంతి (ద్వితీయ), శ్రియ (తృతీయ), భువన్ (నాల్గవ) స్థానాలు సాధించారు. తమజ్ఞ, ధీరజ్‌లు మెరిట్ అవార్డులు కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ సుమిత భట్టాచార్య తెలిపారు. స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను జ్ఞాపికలతో అభినందించి మాట్లాడుతూ గణితంలో సులభంగా సమస్యలు సాధించేందుకు అబాకస్ పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. మేధస్సు పెరిగేందుకు, జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందేందుకు అబాకస్ శిక్షణ ఉపయోగపడుతుందని చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు తరగతి బోధనతో పాటు వివిధ నైపుణ్యాలలో తర్ఫీదు పొందుతున్నారని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాబూరావు సేవలు అభినందనీయం



స్పోర్ట్స్ కిట్‌ను అందిస్తున్న బాబూరావు

దుగ్గిరాల: ఈమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బండి బాబూ రావు అందిస్తున్న సేవలు అభినందనీయమని పట్టభద్రుల ఎమ్మెల్సీ బి. నాగేశ్వరరావు అన్నారు. ఏటా పాఠశాల పూర్వ విద్యార్థి బాబూరావు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పాఠశాలకు స్పోర్ట్స్ కిట్‌తో పాటు ప్రతిభ గల విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు బాబూరావు అందించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడంతోపాటు పాఠ శాల అభివృద్ధికి తోడ్పాటు అందించడన్ని, పూర్వ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన 180 మందికి బహుమతులు అందించారు. 50 మందికి ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహక బహుతులను అందించారు. కొల్లిపర వెంకటసుబ్బారావు, అబ్బారావు, పీడీ కె.నాగభూషణం, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేమూరులో కుండపోత వర్షం

వేమూరు : మండల పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల పాటు కుండపోత వర్షం కురిసింది. కొంతసేపు గాలులు కూడా వీచాయి. రోడ్లు, పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వెద నాట్లుకు వర్షం ఎంతగానో దోహదపడిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మెరక భూములకు నీరు అందక నాట్లు ఆలస్యంగా పడతాయని భావించారు. ఇలాంటి భూములు వర్షం నీటితో నిండి నాట్లకు సిద్ధమయ్యాయి. సంబంధిత రైతులు లేత నారుమళ్ల పోయడంతో ఇతర ప్రాంతాల్లో ముదురు నారు కొని నాట్లు వేయాలని భావిస్తున్నారు.

విద్యార్థులకు ఉర్దూ, అరబ్బీ పుస్తకాల పంపిణీ

తెనాలి అర్బన్ : మదర్‌సాలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఉర్దూ, అరబ్బీ పుస్తకాలు పంపిణీ చేశారు. 22వ వార్డు దివంగత కౌన్సిలర్ షేక్ ఫాతిమా జ్ఞాపకార్థం శుక్రవారం 13వ వార్డులోని కాజా నగర్ మసీదులో ఈ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ షేక్ రిహానా మాట్లాడుతూ, ముస్లిం విద్యార్థులకు సులభ శైలిలో భాషను అర్థం చేసుకునేందుకు, ఇతర దేశాల యాత్రలకు ఈ పుస్తకాలు విజ్ఞానం అందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ సుభాని, కౌన్సిలర్లు షేక్ అఖిల, చెన్ను కళ్యాణి, షేక్ సాయిబాబు, ముతవల్లి ఖాసీం, బాషు, పెదమస్తాన్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఉర్దూ పుస్తకాలు అందజేస్తున్న కౌన్సిలర్ రిహానా

గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

సర్పంచ్ మోదుగుల నరసింహారావు

ముప్పాళ్ల(ఈపూరు): మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.15లక్షలు నిధులు మంజూరైనట్లు సర్పంచ్ మోదుగుల నరసింహారావు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎంపీ రాయపాటి సాంబశివరావు కృషితో నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఇప్పటివరకు అద్దె భవనంలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఆయన తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకలు

బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఈ నెల 14న కృష్ణాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం అంగన్‌వాడి కేంద్రంలో వేడుకలను నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడి కార్యకర్తలు నిర్మల, ఆదిలక్ష్మి, జయ, సీతమ్మ, రమాదేవి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, సునీత, ఆయాలు పాల్గొన్నారు.

వినుకొండ ఏడీఈగా శేషగిరి

వినుకొండ: నియోజకవర్గ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (ఏడీఈ)గా బి.వై.శేషగిరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు విద్యుత్ శాఖలో పనిచేస్తూ బదిలీపై వినుకొండ వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను విద్యుత్‌శాఖ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఎంపీడీవోగా చంద్రశేఖర్

శావల్యాపురం: ఎంపీడీవోగా ఈవోపీఆర్‌డీగా పనిచేస్తున్న సీహెచ్. చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది, వినుకొండ ఎంపీడీవో రాధాకృష్ణ, రిటైర్డ్ ఎంపీడీవో విజయ్‌కుమార్‌లు, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వాణి, సీనియర్ అసిస్టెంట్ శర్మ, సారధి తదితరులు పాల్గొన్నారు. ఈవోపీఆర్‌డీగా శావల్యాపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్‌కె. మహ్మద్‌ఫిరోజ్ బాధ్యతలు స్వీకరించారు.

ఎస్‌బీఐ రైతు సదస్సు

వేల్పూరు(శావల్యాపురం): మండలంలోని వేల్పూరు గ్రామంలో ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ ఉషారాణి మెహంతి, రికవరీ టీమ్ సభ్యులు ఎస్‌కె నబీఅబ్దుల్లా, బి.సత్యం రైతులతో మాట్లాడుతూ బ్యాంక్ రుణాలు సకాలంలో చెల్లిస్తే రైతులకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెండ్ శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ భవన నిర్మాణం త్వరగా చేపట్టండి

ఈపూరు: మోడల్ స్కూల్‌కు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారంటూ తల్లిదండ్రులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పాఠశాలలో సక్రమంగా మరుగుదొడ్లు లేక ఆడపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులను కలిసిన వారిలో ఈపూరు, బొమ్మరాజుపల్లి, కొచ్చర్ల, వనికుంట గ్రామానికి చెందిన వారు ఉన్నారు.

నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

నూజెండ్ల: గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు వసతి సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్ బంగారుమయమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, ఎంపీడీవో టి.రవికుమార్, టీడీపీ నేతలు లగడపాటి వెంకట్రావు, నంబుల గుర్నాథం, గంగినేని ఆంజనేయులు, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ, సుచిత్ర, ఎంపీడీవో టి.రవికుమార్, ఎంఈవో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



బొల్లాపల్లి: సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ

హాస్టల్ ప్రారంభం

బొల్లాపల్లి: స్థానిక ఆదర్శ పాఠశాల భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం స్కూల్ ఆవరణలో ప్రిన్సిపాల్ కె.పాపయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలి అన్నారు. విద్యార్థులకు అందించిన సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని నాగేశ్వరరావు, ఆరికట్ల వాసుదేవరెడ్డి, సక్రూనాయక్, తులసీనాయక్, విద్యాకమిటీ చైర్మన్ ఎలిశెట్టి రంగయ్య, షేక్ ఖాశీం, ఎరుగూరి గోవిందయ్య, ఎంఈవో సయ్యద్ జప్రుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగతనాలు అరికట్టేందుకు పటిష్ట చర్యలు: డీఎస్పీ

వినుకొండ: దొంగతనాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారని, అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా డీజీపీ సాంబశివరావు లాక్‌మానిటరింగ్ సిస్టమ్ అనే యాప్‌ను ప్రవేశపెట్టారన్నారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మొబైల్ నంబరుతో రిజిస్టర్ చేసుకోవాలని వివరించారు. ఊరు వెళ్లేటప్పుడు పోలీస్ వాచ్ అనే ఆప్షన్‌ను సెలక్షన్ చేసుకున్నట్లయితే సంబంధిత పోలీస్‌స్టేషన్ నుంచి ఇంట్లో సీసీ కెమెరాలు అమర్చబడతాయన్నారు. పోలీసులు ప్రవేశపెట్టిన ఈ నూతన విధానాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ టి.వి.శ్రీనివాసరావు, ఎస్‌ఐలు శివరామయ్య, శివాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



యాప్ వినియోగ విధానాన్ని వివరిస్తున్న డీఎస్పీ

బీజేపీ వేడుకలు

వినుకొండ: భారతదేశ 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పెండేల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు జొన్నలగడ్డ బాబ్జీ, చందలూరి సుబ్బారావు, నల్లం శ్రీనివాసరావు, టి.రాజశేఖర్, సుధాగణేష్, చీదెల్ల చంద్రశేఖర్, మస్తాన్‌రావు, బండి వెంకటేశ్వర్లు, మూర్తయ్య, శివాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

సర్పంచ్ ముంద్రు హనుమంతరావు

శావల్యాపురం: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సర్పంచ్ ముంద్రు హనుమంతరావు అన్నారు. మండలంలోని మతుకుమల్లి గ్రామంలో శుక్రవారం వెలుగు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ అనుసంధానంతో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు గుంతలను తీసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ రమణారెడ్డి, వీఆర్వో జాన్‌సైదా, పంచాయతీ కార్యదర్శి ప్రభాకరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

శావల్యాపురం: వర్షాకాలంలో అంటువ్యాధులు రాకుండా వైద్యసిబ్బంది చర్యలు తీసుకోవాలని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోరంట్ల హనుమంతరావు సిబ్బందిని కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యకేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైద్యకేంద్రానికి వాచ్‌మెన్, ఇంటర్నెట్ టెలికామ్ తదితర అవసరాలకు సంబంధించినవి అనుమతులు తీసుకురానున్నట్టు తీర్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, వైద్యాధికారి జయప్రకాశ్‌రెడ్డి, మెంబర్లు చెరుకూరి చౌదరి, సోమేపల్లి వీరాంజి, సీహెచ్‌వో ఆంజనేయులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నేరం

నూజెండ్ల: మండలంలోని ములకలూరు గ్రామంలో చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధుల బృందాన్ని బాలవివాహాన్ని అడ్డుకొని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేశారు. గ్రామానికి చెందిన మందా ప్రసాద్, శ్రీను, పి. యోగేశ్వరరావు కుమార్తెలకు ఈ నెల 16న వివాహం చేసేందుకు నిర్ణయించారు. వీరు మైనర్లని తెలుసుకున్న ఐసీడీఎస్, చైల్డ్ హెల్ప్‌లైన్ అధికారులు గ్రామానికి వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పెళ్లిళ్లు చేయమని హామీ పత్రాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, శివపార్వతి, పద్మజ, బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు దేవి, ఎస్‌కె. సుల్తాన్, విన్యాసమ్మ, ఐనవోలు పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల పంపిణీ

శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో శుక్రవారం సంగం డెయిరీ మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు పాల ఉత్పత్తిదారుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఇటీవల మృతి చెందిన సూరాబత్తుని నాగేశ్వరరావు కుటుంబానికి బీమా ద్వారా రూ.10వేలు అందజేశారు.

ప్రభుత్వాస్పత్రికి ఫ్యాన్ల బహూకరణ



ఫ్యాన్లు అందజేస్తున్న సంఘం సభ్యులు

వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలోని రోగుల సౌకర్యార్థం ఫ్యాన్లు శుక్రవారం ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యవిధానపరిషత్ సభ్యుడు గోగినేని సాంబశివరావు, సంఘ సభ్యులు బి. సుబ్రహ్మణ్యం, వై. వి.సుబ్బయ్య శర్మ, సుబ్బారావు, శర్మ, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి అందజేత



అంగన్‌వాడీ కార్యకర్తలకు సామగ్రి అందజేస్తున్న సర్పంచ్ వడ్లమూడి వెంకటకోటయ్య, ఎంపీడీవో తదితరులు

చినకంచర్ల(శావల్యాపురం): మండలంలోని చినకంచర్లలో ఉన్న రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు శుక్రవారం పంచాయతీ తరపున ఒక్కొక్క అంగన్‌వాడి సెంటర్‌కు రూ.5వేల చొప్పున సర్పంచ్ వడ్లమూడి వెంకటకోటయ్య, ఎంపీడీవో చంద్రశేఖర్ సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దావులూరి శ్రీనివాసనాగేంద్రం, పంచాయతీ కార్యదర్శి సురేష్, అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

ఈపూరు: మండలంలోని కొండ్రముట్ల గ్రామసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. అగ్నిగుండాల గ్రామానికి చెందిన బోతుల ఏసోబు, పొలిచర్ల ప్రసాద్, కె.రాంబాబులు పెళ్లి పనుల నిమిత్తం వినుకొండ వెళ్లి ద్విచక్రవాహనంపై వస్తుండగా కొండ్రముట్ల సమీపంలో ఎదురుగా మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రులను 108 సాయంతో వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

సదస్సును విజయవంతం చేయాలి

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి శివకుమారి**

వినుకొండ: 70 సంవత్సరాల స్వాతంత్ర్యం-మహిళలు అనే అంశంపై గుంటూరులో ఈ నెల 14న జరగనున్న సెమీనార్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.శివకుమారి పిలుపునిచ్చారు. స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని మండలాల్లో ఆశ, ఎండీఎం, అంగన్‌వాడి వర్కర్లు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళలు ఈ సెమినార్‌లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగవేణి, రంజాన్‌బీ, జెన్నమ్మ, తిరుమలలక్ష్మి, నాసర్‌బీ, జి. ఏసు, హనుమంతరెడ్డి, ఎం.చిదంబరం, పి. వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి శివకుమారి

బ్యాంక్‌లకు వరుస సెలవులు

ఈ నెల 12 నుంచి 15, 25 నుంచి 27వ తేదీలు ● ఏటీఎంలు పనిచేయకపోతే కష్టాలు



బొల్లాపల్లి: బ్యాంక్‌లకు ఈ నెలలో వరుసగా సెలవులు అధికంగా రానున్నాయి. సుమారు 20 రోజుల వ్యవధిలో రెండు విడతలుగా వారం పాటు వరుస సెలవులు వచ్చాయి. సాధారంగా బ్యాంక్‌లకు వరుసగా రెండు రోజులు మించి సెలవులు రాకుండా చూస్తుంటారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మూడో రోజు వస్తుంటుంది. దాని వల్ల ఖాతాదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటారు. ఈ నెల 20 రోజుల వ్యవధిలో ఒక విడత నాలుగురోజులు, మరో విడత మూడు రోజులు వరుసగా సెలవులు వస్తున్నాయి. ఈ నెల 12 నుంచి 15 వరకు వరుసగా నాలుగు రోజులు, అలాగే 25 నుంచి 27వ తేదీ వరకు మూడు రోజులు సెలవులు ఉన్నట్లు బ్యాంకింగ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ప్రతి నెల 2వ శనివారం, 4వ శనివారం బ్యాంక్‌లకు పూర్తి సెలవులు ఇస్తున్నారు. ఆ ప్రకారం ఈ నెల 12న 2వ శనివారం. 13న ఆదివారం, 14న కృష్ణాష్టమి పర్వదినం, 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవులు ఉన్నాయి. గతంలో కృష్ణాష్టమి రోజున బ్యాంక్‌లు పనిచేసినప్పటికీ గత ఏడాది ఉద్యోగసంఘాల పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించింది. ఈ ఏడాది కూడా సెలవు ఇస్తున్నట్లు సమాచారం. అలాగే ఈ నెల 25 నుంచి 27 వరకు వరుసగా మూడు రోజుల పాటు బ్యాంక్‌లకు సెలవులు రానున్నాయి. 25న వినాయకచవితి, 26న 4వ శనివారం, 27న ఆదివారం కావడంతో మూడరోజులు బ్యాంక్‌లకు సెలవులు వచ్చాయి. ఇలా 20రోజుల వ్యవధిలో రెండు విడతలుగా వారం రోజుల పాటు బ్యాంక్‌లకు సెలవులు రావడం వల్ల ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం కనిపిస్తుంది. ఏటీఏంలు వాడకానికి ప్రజలు బాగా అలవాటు పడినప్పటికీ పెద్ద నోట్ల రద్దు అనంతరం అవి సక్రమంగా పనిచేయడం లేదు. పనిచేసేవాటిలో కూడా పరిమితికి సరిపడా నగదు నిల్వలు ఉండటం లేదు. ఈ పరిస్థితుల్లో వరస సెలవులు వచ్చినప్పుడు ఇటు బ్యాంక్‌లు మూతపడి, అటు ఏటీఎంలు పనిచేయక ప్రజలు నగదు కోసం ఇబ్బందులు పడే అవకాశం ఉంది. పరిస్థితి గుర్తించి ఆ సమయంలో ఏటీఎంలు సక్రమంగా పనిచేసేలా, నగదు అందుబాటులో ఉండేలా బ్యాంకర్లు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రేపు జేపీస్ నెలనెలా నాటక సభ

గుంటూరు (సాంస్కృతికం): స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జేపీ థియేటర్ ఏపీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 7 గంటలకు జేపీస్ నెల నెలా నాటక సభ జరుగుతుందని సంస్థ నిర్వాహకులు, సినీనటుడు జయ ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఈ నాటక సభలో యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్ విజయవాడ వారిచే అనగనగా సాంఘిక నాటిక, లక్ష్మీదేవి లైను తప్పింది హాస్య నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.

బస్సులకు డ్రీమ్ స్టేప్ యాప్

• ఏడీ కోటేశ్వరరావు

గుంటూరు: ఆర్టీసీ బస్సులు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవడంతో పాటు ఎంత సేపటికి సమీప బస్టాండ్‌కు వస్తాయనే సమాచారం డ్రీమ్ స్టెప్ యాప్ ద్వారా ప్రయాణికులు తెలుసుకునే అవకాశం ఉందని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ కోటేశ్వరరావు అన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని తిక్కన సమావేశ మందిరంలో డిపో మేనేజర్లు, ట్రాఫిక్ ఇన్‌చార్జిలు, ఏడీ, పీడీ, సూపర్‌వైజర్లకు శుక్ర వారం చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఈ అవకాశం దూర ప్రాంత బస్సులకు మాత్రమే ఉండేదని, ప్రస్తుతం తెలుగు వెలుగు బస్సులకు కూడా విస్తరింపజేయాలనే ఉద్దేశంతో యాప్‌ను రూపొందించామని అన్నారు. ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి మాట్లాడుతూ గత సంవత్సరం జులైతో పోల్చుకుంటే ఈ ఏడాది జూలైకు 58 శాతం నష్టాలు తగ్గినట్లు వెల్లడించారు. బాధ్యతాయుతంగా ఉద్యోగం చేసినట్లైతే ప్రయాణికులకు మరింత చేరువయ్యే ఆవకాశాలు ఉంటాయన్నారు. తెల్లరేషన్ కార్డు దారులకు రూ.100తో కూడిన వనితా ఫ్యామిలీ కార్డులు అందించాలని, ఈ విషయమై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్యారేజీ ఇన్‌చార్జిలు తప్పనిసరిగా బస్సుల మరమ్మతులు, పరిశుభ్రత విషయంలో దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటియంలు వెంకటేశ్వరరావు, వాణిశ్రీ, డిప్యూటీ సియంఇలు శరత్‌బాబు, గంగాధర్లు, అన్ని డిపోల మేనేజర్లు, ఎటియం సుబ్బారావు, ఎం రమేష్‌బాబు, షెడ్యూల్ సిఐ పిచ్చయ్య, కోర్ గ్రూప్ ఇన్‌చార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీ కోటేశ్వరరావు, ఆర్ఎం శ్రీహరి

బ్యాంక్‌లకు వరుస సెలవులు

ఈ నెల 12 నుంచి 15, 25 నుంచి 27వ తేదీలు • ఏటీఎంలు పనిచేయకపోతే కష్టాలు



బొల్లాపల్లి: బ్యాంక్‌లకు ఈ నెలలో వరుసగా సెలవులు అధికంగా రానున్నాయి. సుమారు 20 రోజుల వ్యవధిలో రెండు విడతలుగా వారం పాటు వరుస సెలవులు వచ్చాయి. సాధారంగా బ్యాంక్‌లకు వరుసగా రెండు రోజులు మించి సెలవులు రాకుండా చూస్తుంటారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మూడో రోజు వస్తుంటుంది. దాని వల్ల ఖాతాదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటారు. ఈ నెల 20 రోజుల వ్యవధిలో ఒక విడత నాలుగురోజులు, మరో విడత మూడు రోజులు వరుసగా సెలవులు వస్తున్నాయి. ఈ నెల 12 నుంచి 15 వరకు వరుసగా నాలుగు రోజులు, అలాగే 25 నుంచి 27వ తేదీ వరకు మూడు రోజులు సెలవులు ఉన్నట్లు బ్యాంకింగ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ప్రతినెల 2వ శనివారం, 4వ శనివారం బ్యాంక్‌లకు పూర్తి సెలవులు ఇస్తున్నారు. ఆ ప్రకారం ఈ నెల 12న 2వ శనివారం. 13న ఆదివారం, 14న కృష్ణాష్టమి పర్వదినం, 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవులు ఉన్నాయి. గతంలో కృష్ణాష్టమి రోజున బ్యాంక్‌లు పనిచేసినప్పటికీ గత ఏడాది ఉద్యోగసంఘాల పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించింది. ఈ ఏడాది కూడా సెలవు ఇస్తున్నట్లు సమాచారం. అలాగే ఈ నెల 25 నుంచి 27 వరకు వరుసగా మూడు రోజుల పాటు బ్యాంక్‌లకు సెలవులు రానున్నాయి. 25న వినాయకచవితి, 26న 4వ శనివారం, 27న ఆదివారం కావడంతో మూడురోజులు బ్యాంక్‌లకు సెలవులు వచ్చాయి. ఇలా 20రోజుల వ్యవధిలో రెండు విడతలుగా వారం రోజుల పాటు బ్యాంక్‌లకు సెలవులు రావడం వల్ల ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం కనిపిస్తుంది. ఏటీఎంలు వాడకానికి ప్రజలు బాగా అలవాటు పడినప్పటికీ పెద్దనోట్ల రద్దు అనంతరం అవి సక్రమంగా పనిచేయడం లేదు. పనిచేసేవాటిలో కూడా పరిమితికి సరిపడా నగదు నిల్వలు ఉండటం లేదు. ఈ పరిస్థితుల్లో వరస సెలవులు వచ్చినప్పుడు ఇటు బ్యాంక్‌లు మూతపడి, అటు ఏటీఎంలు పనిచేయక ప్రజలు నగదు కోసం ఇబ్బందులు పడే అవకాశం ఉంది. పరిస్థితి గుర్తించి ఆ సమయంలో ఏటీఎంలు సక్రమంగా పనిచేసేలా, నగదు అందుబాటులో ఉండేలా బ్యాంకర్లు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సినిమా గైడ్

అరుణ	నక్షత్రం
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	లై

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

జూట్‌మిల్ పునఃప్రారంభంపై
నేడు జడ్పీలో సమావేశం

గుంటూరు: భజరంగ్ జూట్‌మిల్ పునఃప్రారంభం పురస్కరించుకొని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో శనివారం కలెక్టర్ శశిధర్, పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక సమావేశం జరుగనున్నది. సమావేశానికి నగరపాలక సంస్థ కమిషనర్ అనురాధ, కార్మికశాఖ జాయింట్ కమిషనర్ లక్ష్మీనారాయణతో పాటు పలు శాఖల అధికారులు, జూట్‌మిల్ యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులు హాజరుకానున్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి భజరంగ్ జూట్‌మిల్ పునఃప్రారంభించనున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పునఃప్రారంభం పురస్కరించుకొని పనిచేసేందుకు కార్మికులను నమోదు చేసుకునే ప్రక్రియను కూడా కార్మిక సంఘాల నాయకులు చేపట్టారు. మిల్లు పునఃప్రారంభం సందర్భంగా ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలపై చర్చించనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

ఐసీడీఎస్‌లో
ఖాళీలకు ఇంటర్వ్యూలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు : ఐసీడీఎస్ జిల్లా శాఖలో వివిధ ఖాళీల భర్తీకి జాయింట్ కలెక్టర్-2 ఎం వెంకటేశ్వరరావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో ఆయన ఐసీడీఎస్, ఉపాధికల్పన శాఖల అధికారులతో కలిసి మౌఖిక పరీక్షని నిర్వహించి మార్కులు, ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఐటీ, డీఈవో, మల్టీపర్పస్, హౌస్‌కీపింగ్, హెల్పర్, కుక్ పోస్టులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ-2 మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి పారదర్శకంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎలాంటి అవినీతి, సిఫార్సులకు తావు లేకుండా అభ్యర్థుల ప్రతిభ, గుణగణాలను ఆధారంగా చేసుకొని ఉద్యోగాలు కల్పిస్తోన్నామని వివరించారు.

పారదర్శకంగా
పదోన్నతులు నిర్వహించాలి

గుంటూరు(విద్య):జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల్లో పారదర్శకంగా పదోన్నతులు నిర్వహించేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ అధ్యక్షకార్యదర్శులు కె. నాగమల్లేశ్వరరావు, ఎం హనుమంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని మేనేజమెంట్స్ ఇష్టారాజ్యంగా పదోన్నతులు కల్పిస్తున్నట్లు ఆరోపించారు. రోస్టర్ విధానం పాటించడం లేదన్నారు. ఇష్టారాజ్యంగా కల్పించిన పదోన్నతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడే యాజమాన్యంపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడీ కేవీ శ్రీనివాసులురెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు

జగన్‌పై ఈసీ కేసు నమోదు చేయాలి

- జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ముఖ్యమంత్రి చంద్రబాబును ఉరి తీయాలని వ్యాఖ్యలు చేసిన జగన్ మోహన్ రెడ్డిపై ఈసీ సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు మన్నెం శివనాగమల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలుగుయువత నాయకులు లాడ్జి సెంటర్‌లో నిరసన ప్రదర్శన చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలుగు యువత నాయకుడు మల్లి మాట్లాడుతూ తాత, తండ్రుల ఫ్యాక్షనిజాన్ని వారసత్వంగా తీసుకొని ఉన్మాదిలా వ్యవహరిస్తున్న జగన్‌ను నంద్యాల ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. జగన్ ఇప్పటికైనా ముఖ్యమంత్రికి క్షమాపణలు చెప్పకపోతే జిల్లాలో ఎక్కడా తిరగకుండా చేస్తామని తెలుగు యువత నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నగర అధ్యక్షుడు బొంతలసాయి, గోళ్ళ ప్రభాకర్, అమృతరావు, నూతలపాటి గోపి, మన్నవ వెంకటేశ్వరరావు, కసుకుర్తి హనుమంతు రావు, కొంపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న తెలుగుయువత నాయకులు

కాట్రపాడు పీహెచ్‌సీలో ఎంఆర్ టీకాలు

వట్టిచెరుకూరు : కాట్రపాడు పీహెచ్‌సీ పరిధిలో గ్రామాల్లో 5,300 మంది పిల్లలకు గాను వారిలో 4,077 మందికి ఎంఆర్ టీకాలు వేసినట్లు వైద్య విస్తరణాధికారి శేషగిరి రాజు శుక్రవారం తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు చిన్నారులకు ఈ టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ నాగిరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగినట్లు శేషగిరి రాజు వెల్లడించారు. మిగిలిన వారికి సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ లోపు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

అందరికీ ఇళ్ల పథకంలో చిత్తశుద్ధి అవసరం


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ కౌన్సిలర్లు

పొన్నూరు: పట్టణంలో నిర్మించనున్న అందరికీ ఇళ్ళ పథకం లబ్ధిదారుల ఎంపికలో చిత్తశుద్ధిని ప్రదర్శించాలని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ షేక్ సుఫియా పేర్కొన్నారు.

శుక్రవారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నివాస గృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో షేక్ సుఫియా మాట్లాడారు. అందరికీ ఇళ్ళ పథకం లబ్ధిదారుల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సమస్యను పక్కదారి పట్టించటానికి టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు చూస్తున్నారన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల సాంబశివరావుపైనా, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణపైనా చేసిన విమర్శలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డొంక తిరుగుడు మాటలు కాకుండా తాము అడిగినదానికి సూటిగా సమాధానం ఇవ్వాలన్నారు. మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివనాగరాజు మాట్లాడుతూ హౌస్ ఫర్ ఆల్ జాబితాలో బినామీలు, అనర్హులు ఉంటే రాజీనామా చేస్తామని అన్న టీడీపీ కౌన్సిలర్లు, నేడు మాట మార్చటం సబబుకాదన్నారు. త్వరలో పక్కా గృహాల లబ్ధిదారుల జాబితా బహిర్గతం చేయకపోతే మున్సిపాలిటీని ముట్టడిస్తామని ఆయన డిమాండ్ చేశారు. 8 వార్డు కౌన్సిలర్ ఎం.అనీల్‌కుమారి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీరు అందిస్తున్న వంద ఎకరాల చెరువు పక్కనే పక్కా గృహాల నిర్మాణం చేసి తాగునీటిని కలుషితం చేయాలని టీడీపీ ప్రజాప్రతినిధులు చూస్తున్నారని ఆరోపించారు. 12 వార్డు కౌన్సిలర్ ఎం.కమలకుమారి మాట్లాడుతూ 25 ఏళ్ళుగా ఆర్అండ్‌బీ రోడ్డు మార్జిన్‌లో ఉన్న నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేయకుండా అనర్హులకు మంజూరు చేయటం వారి చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు. కౌన్సిలర్లు సీ.హెచ్.మాణిక్యారావు, షేక్ షర్మిల, ఎండీ.సలీమాబేగం, గేరా కుమారి, షేక్ గౌసియా పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ దాడులు - 55 కేసులు

పెదనందిపాడు: మండల పరిధిలోని 16 గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. 35 బృందాలుగా ఏర్పడి ఆయా గ్రామాల్లో అక్రమంగా విద్యుత్తు వినియోగించుకున్న 53 మందిపై కేసులు నమోదు చేశారు. రూ. 2.5 లక్షల అపరాధ రుసుం విధించారు. గృహ అవసరాలకు తీసుకొని వ్యాపార నిమిత్తం వాడుకుంటున్న ఒకరిపై కేసు నమోదు చేసి రూ. 12 వేలు అపరాధ రుసుం విధించారు. ఈ దాడుల్లో విజిలెన్ డీఈ జె.శ్రీనివాసరెడ్డి, బాపట్ల ఆపరేషన్ డీఈ బి.విజయ్‌కుమార్, ఏఈలు కె.వెంకయ్య, పి.చిట్టిబాబు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

15న జెండా వందనంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

పొన్నూరు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో 15న ఉదయం 8.30నిలకు జాతీయ జెండా వందనం జరుగుతోందని మున్సిపల్ కమిషనరు టీవీ రంగారావు శుక్రవారం తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత పాల్గొంటారని ఆయన తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ నిలిపివేత

పెదనందిపాడు: రెండో శనివారం సందర్భంగా విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ వెంకయ్య శుక్రవారం తెలిపారు. వినియోగదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

పొన్నూరు: విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ కారణంగా శనివారం పట్టణంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతోందని స్థానిక ఏఈ చిట్టిబాబు శుక్రవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

భాస్వరం వాడండి



సమావేశంలో మాట్లాడుతున్న లాంఫాం శాస్త్రవేత్త జి.రామారావు

పెదనందిపాడు: మొక్క వేరు వ్యవస్థ పటిష్టతకు భాస్వరం వాడాలని లాంఫాం శాస్త్రవేత్త జి.రామారావు అన్నారు. మండల పరిధిలోని వరగాని వ్యవసాయ శాఖ రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీఎంకేఎస్వై పథకం కింద రైతులకు శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పొటాషియం వలన బెట్ట పరిస్థితిని తట్టుకొని పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చన్నారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ వి.సంతోష్‌కుమార్ మాట్లాడుతూ రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా రైతులకు శాస్త్రవేత్తల యొక్క సలహాలు, సూచనలను, సాంకేతికతను ఉపయోగించుకొని రైతులకు వీడియో, టెలీ కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులు అందుబాటులోకి వస్తారని తెలిపారు. వాయిస్ మెసేజ్ ద్వారా వాతావరణం, పంటల సమాచారం పొందడానికి రిలయన్స్ ఫౌండేషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ 18004198800 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో గౌతమ్‌ప్రసన్న, సర్పంచి పోపూరి పుణ్యకుమారి, ఎంఈవో వేణుగోపాల్, ఎంపీఈవోలు, ఫౌండేషన్ ప్రతినిధి గొడుగు రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినికి సత్కారం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్ పోపూరి పుణ్యకుమారి

వరగాని(పెదనందిపాడు): మండల పరిధిలోని వరగాని ప్రాథమిక పాఠశాలలో (బీసీ) బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయినీ ఆర్.ధనలక్ష్మికి శుక్రవారం సన్మానించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ పోపూరి పుణ్యకుమారి ప్రసంగించారు. అనంతరం ఉపాధ్యాయినీ ధనలక్ష్మిని శాలువాతోనూ, పూలమాలలతోనూ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో డి.బాలసుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ నూనె శేషగిరిరావు, హెచ్ఎం జొన్నకూటి సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

పొన్నూరుటౌన్: పట్టణంలోని శ్రీసహస్ర లింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిపారు. ఆలయ ప్రాంగణంలో వేంచేసివున్న శ్రీపద్మావతి, గోదాదేవి సమేత శ్రీస్వర్ణ వెంకటేశ్వరస్వామి ప్రాంగణంలో ఈ వ్రతాలను మహిళలు ఆచరించారు. అర్చక స్వాములు వరలక్ష్మీ అమ్మవారిని ప్రాంగణంలో ప్రతిష్ఠించి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ చీమకుర్తి నాగేశ్వరరావు, ఈవో యార్లగడ్డ రాధాకృష్ణ పాల్గొన్నారు. పట్టణంలోని పలు ఆలయాల్లోనూ శ్రావణ శుక్రవారం పూజలు చేశారు. ఆలయంలో కొలువుతీరిన అమ్మవార్లకు పవిత్ర జలాలతో అభిషేకాలతోనూ, పుష్పాలతోనూ పూజలు చేశారు.

సెలవు దినాల్లోనూ డీడీలు చెల్లించొచ్చు

పొన్నూరు: అందరికీ ఇళ్ళు పథకం లబ్ధిదారులు ఈ నెల 12 నుంచి 15 తేదీ వరకు సెలవు దినాలు అయినప్పటికీ మున్సిపల్ కార్యాలయంలో తమ సిబ్బంది, లబ్ధిదారుల వాటా కింద చెల్లించే డీడీలు స్వీకరిస్తారని మున్సిపల్ కమిషనర్ టీ.వీ.రంగారావు శుక్రవారం తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపకార వేతనాల పంపిణీ

పొన్నూరుటౌన్: ఈ నెల 20న 130 మంది పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను గుంటూరులో పంపిణీ చేస్తున్నట్లు ఠాగూర్ నాయీబ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యుడు నందిపాటి శివప్రసాద్ శుక్రవారం తెలిపారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జి.వేణుగోపాల్, కొడాలి జనార్ధనరావు ఆధ్వర్యంలో 130 మంది పేద నాయీ బ్రాహ్మణ విద్యార్థులకు రూ 4.25 లక్షలు, 17 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను గుంటూరు వసతి గృహంలో 20వ తేదీ ఉదయం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

లేమల్లెపాడు ఆలయ భూముల వేలం

వట్టిచెరుకూరు : మండలంలోని లేమల్లెపాడులో దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన 12 ఎకరాలా 49 సెంట్ల చెరువు మాన్యం కౌలు హక్కు కోసం వేలం పాటలు నిర్వహించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 1,85,000 అదనపు ఆదాయా సమకూరింది. పోటాపోటీగా నడిచిన వేలం పాటలో 6 ఎకరాలా 12 సెంట్ల భూమి కౌలుకు రూ. 2,06,000లకు క్రోసూరి రమణయ్య పాటగా, మరో 6 ఎకరాలా 37 సెంట్ల భూమి కౌలుకు రూ. 2,20,000లకు నూకవరపు నాగమల్లేశ్వరరావు పాడారు. ఈ వేలంలో ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శివప్రసాద్, చెరువు మాన్యం మేనేజర్ పాశం అచ్చిరెడ్డి, వరగాని వీఈవో ఎల్‌వీ రమేష్‌బాబు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

విద్యార్థులకు దేశభక్తి గేయాలు, నీతి కథల పోటీలు

కాకుమాను(పెదనందిపాడు): మండల పరిధిలోని అప్పాపురం ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు శుక్రవారం నీతి కథలు, దేశభక్తి గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జి.మోహన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే దేశభక్తి పెంపొందించటానికి, నైతిక విలువలతో జీవించటానికి ఈ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15న బహుమతుల ప్రదానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి -**నేనే రాజు నేనే మంత్రి**
పీవీఎస్ -**లై**
శ్రీనివాస -**జయ జానకీ నాయక**
సుబ్బరాయ-**నక్షత్రం**